اهدنا الصراط المستقيم

# శాంతిబాట

సంతోషమయ జీవనానికి మార్గదర్శి

సంపుటి 1 ఆగస్టు 2009 సంచిక 1

Rs. 15/-

## ప్రారంభ సంచిక



నాస్తికుల అజ్ఞానంపై ప్రత్యేక శీర్షికలు

విద్య యొక్క ప్రాముఖ్యత

డార్విన్ సిద్ధాంతం వాస్తవం కాదు

అద్భుత సృష్టి

చరిత్ర మడతలలో దాగిన నిజాలు

అల్ ముహీత్. అల్-కదీర్. అల్ హలీమ్. అల్ గఫూర్. అల్-అఫున్. అష్-షకూర్. అల్ అజీమ్. అల్ వాసి. అల్-హకీమ్. అల్-హయ్యు. అల్ కయ్యూమ్. అస్ సమీ. అల్ బసీర్. అల్ లతీఫ్. అల్ ఖబీర్.
అల్ కుద్దూస్. అస్సలామ్. అల్ మూమిన్. అల్ ముహైమిన్. అల్ అజీజ్. అల్ జబ్బార్. అల్ ముతకబ్బిర్. అల్ ఖాలిక్. అల్‌బారి. అల్ ముసవ్విర్. అల్ గఫ్ఫార్. అల్ కహ్హార్. అల్ వాహెద్
అన్ నసీర్. అల్ కరీమ్. అల్ గనీ. అల్ హమీద్. అల్ కవీ. అష్ షదీద్. అర్ రకీబ్. అల్ కరీబ్. అల్ ముజీబ్. అల్ వకీల్. అల్ హసీబ్. అల్ జామె. అల్ కాదిర్. అల్ హఫీజ్. అల్ ముకీత్.
అల్ వదూద్. అల్ మజీద్. అష్ షహీద్. అల్ వారిస్. అల్ అవ్వల్. అల్ ఆఖిర్. అల్ జాహిర్. అల్ బాతిన్.
అల్ ఖాహిర్. అల్ కాఫీ. అష్ షాకిర్. అల్ ముస్తఆన్. అల్ బదీ. అల్ గాఫిర్. అల్ హాకిమ్. అల్ గాలిబ్.
అల్ హకమ్. అల్ ఆలిమ్. అల్ మతఆల్ అర్ రఫీ. అల్ హాఫిజ్. అల్ ముస్తఖీమ్.
అల్ కాయిమ్ బిల్ కిస్త్ అల్ ఇలాహ్. అల్ హాది. అర్ రవూఫ్. అన్ నూర్.
అల్ అక్రమ్. అల్ ఆలా. అల్ బర్. అర్ రబ్. అల్ హఫీ.
అల్ అహద్. అల్ మలీక్. అల్ ముక్తదిర్. అస్ సమద్.
అల్ ముహీ. అల్ వలీ.
అల్ ఫాతిర్. అల్ మాలిక్.

# లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్ రసూలుల్లాహ్

**అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడని**
**ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క సందేశహరుడని విశ్వసించడమే**
**శాంతిబాటలో వేసే తొలి అడుగు**

నమాజ్ | రోజా | జకాత్ | హజ్

## అల్లాహ్

'అల్లాహ్'- సృష్టికర్త యొక్క పేరు. మనమే ప్రాంతానికి వెళ్ళినా, ఏ భాష మాట్లాడే వారి దగ్గరికెళ్ళినా, మనల్ని ఒకే పేరుతో పిలుస్తారు. ఉర్దూ మాట్లాడే వారు 'అబ్దుల్ కరీం' అని పిలిస్తే, తెలుగుమాట్లాడే వారు కూడా ఆ పేరుతోనే పిలవాలి. అలా కాకుండా తెలుగులో అతనిని 'ఆ దయగలవాని ఆరాధించేవాడా' అని పిలవరు కదా! కాబట్టి 'అల్లాహ్' అనే పదాన్ని అనువదించకుండానే మాట్లాడుకుందాం. ఈ పదాన్ని అనువదించడం ఎందుకు కష్టమో తెలియాలంటే ఆయన గురించి చెప్పాలి. మశీదులో 'అల్లాహ్' అనే పేరుతో ఏ విగ్రహమూ ఉండదు. ఆయనను చూడలేకపోయినా, అల్లాహ్ తమని చూస్తున్నారనే విశ్వాసంతోనే, ప్రపంచ ముస్లిములు ఏ చోట ఉన్నా ఒకే దిక్కువైపు అంటే ప్రపంచ మధ్యభాగాన ఉన్న మక్కాలోని కాబా దిశగా ప్రార్ధన చేస్తారు.

ఈ అనంత విశ్వానికి ముందూ, అలాగే ఆఖరున ఉండేది ఆయనే. ఆయనకు తల్లిదండ్రులు లేరు. అలాగే ఆయనకు సంతానం లేదు. ఆయనకు సమానమైనదిగాని, ఆయన పోలినదేదీ ఈ విశ్వంలో లేదు. అల్లాహ్ ఒక్కడే. అరబీ వ్యాకరణం ప్రకారం అల్లాహ్ అనే పదానికి బహువచనం లేదు. అల్లాహ్‌ను 'ఆయన' అని సంబోధించడం వల్ల మగవాడు అనే ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదు. ఎలా ఉంటారో ఎవరికీ తెలియదు. మానవులు, దైవం కూడా తమలాగే ఉంటారని భావిస్తారు. ఆయనను పోలినదేదీ ఈ విశ్వంలో లేనప్పుడు, ఇలా వుంటారని చెప్పడం అసాధ్యం. దేవుడు అనే పదాన్ని అల్లాహ్‌కు బదులుగా వాడలేం. ఎందుకంటే దేవుళ్ళు అనే బహువచన పదం ఉంది. అలాగే దేవత, దేవతలు అనే పదాలు కూడా ఉన్నాయి. అల్లాహ్ సర్వజ్ఞాని, సృష్టికర్త, అమిత దయగలవాడు. అపార కృపాశీలుడు. దాసుడు పలికేది వింటాడు. సమాధానం చెప్తాడు. నీ కంఠానికి అతి దగ్గరలో వుంటానని అల్లాహ్ చెప్పడంలో ఆయన ఉద్దేశ్యం భౌతికంగా అల్లాహ్ మన సామీప్యంలో ఉంటారని కాదు. అల్లాహ్ శక్తి అటువంటిది. అల్లాహ్ అనే పేరుకు సరిగ్గా సరిపోయే తెలుగు పదాలు దొరకడం కష్టమే. 'అల్లాహ్' ప్రత్యేకంగా ఓ వర్గానికి మాత్రమే చెందిన దైవం కాదు. ప్రపంచ మానవాళికంతటికీ ఏకైక ఆరాధ్యుడు.

ఊహకందని విశ్వాన్ని సృష్టించిన అల్లాహ్‌ను ఊహించడం మానవమాత్రుడికి సాధ్యం కాదు. మన చెవులు 20 నుండి 20,000 ఫ్రీక్వెన్సీ వరకూ ఉన్న శబ్దాలను మాత్రమే వినగలవు. అంతకు ఎక్కువైనా లేదా తక్కువైనా, మనకు ఆ శబ్దాలు వినపడవు. సూర్యుని నుండి విద్యుదయాస్కాంత తరంగాల రూపంలో వచ్చే కాంతిలో కొంత భాగాన్ని మాత్రమే మన కళ్ళు గుర్తించగలవు. అలాగే మన ప్రతీ ఇంద్రియానికి కొన్ని హద్దులు ఉన్నాయి. మన కళ్ళకి కనిపించేదే నిజం, కనిపించనది అబద్ధం అనుకోవడం వివేకమనిపించుకోదు.

## ముహమ్మద్ (స)

దాదాపు 1,24,000 మంది ప్రవక్తలు/సందేశహరులు మానవునికి సన్మార్గాన్ని బోధించడానికి, సంతోషమయ జీవనాన్ని ఆచరించి చూపడానికి అల్లాహ్‌చే పంపబడ్డారు. వారిలో చివరి సందేశహరులు 'ముహమ్మద్' (స). ఆయన గురించి క్లుప్తంగా చెప్పాలంటే, ఆయనలాంటి తండ్రి, సోదరుడు, భర్త, నాయకుడు, స్నేహితుడు, మార్గదర్శి, సౌమ్యుడు, నిరాడంబరుడు, ప్రేమమూర్తి, శాంతిదూత, ....., ప్రపంచంలో మరొకరు ఉండరు. ఇదే సత్యమని మరో మత ధర్మానికి చెందిన మైఖేల్ ఎచ్. హార్ట్ తన పుస్తకమైన '100 ర్యాంకులు' లో మొదటి ర్యాంకును ప్రపంచ మానవులందరిలో ముహమ్మద్ (స) వారికి ఇవ్వడం జరిగింది. ముహమ్మద్(స) వారి గురించి ప్రపంచ ప్రఖ్యాత విమర్శకులు, చరిత్రకారులు ఏమన్నారంటే .... **నేడు ప్రపంచంలో కరువైన శాంతి సుఖాలను అందజేస్తాడు** (బెర్నార్డ్ షా), **దయా స్వరూపుడు** (దివాన్‌చంద్ శర్మ), **ఆయన మానవజాతికై ఎంతో గొప్ప ప్రభావాన్ని వేశాడు** (జాన్ విల్లియన్ డ్రేపర్), **మానవ జీవితపు ప్రతి రంగంలోనూ ఆదర్శవంతంగా మిగిలాడు** (ప్రొఫెసర్ రామకృష్ణారావు), **ఓ పోపు, ఓ సీజరు** (రెవరెండ్ బాస్వర్ట్‌స్మిత్), **ఆధ్యాత్మిక, భౌతిక నాయకుడు** (జాన్ ఆస్టిన్), **23 ఏళ్ళ కఠినాతి కఠినమైన అసలు పరీక్షకు తగిన వ్యక్తిగా అనుపమ యోధునిగా, ఆయన్ని నేను తిలకించాను** (థామస్ కార్లైల్), **ఆయనకంటే గొప్పవాడు ఎవడైనా ఉన్నాడా?** (లెమార్టైన్). ఆయన బోధనలను, ఆచరణలను (సున్నత్) తు.చ. తప్పకుండా పాటిస్తే ఇహలోకంలోనూ సంతోషమయ జీవనం కొనసాగించవచ్చు.

**అస్సలాము అలైకుమ్ = మీపై శాంతి కలుగుగాక**

మనిషికి నిజమైన శాంతి (సలామ్) అనేది తనకు తానుగా తనను సృష్టించిన సృష్టికర్తకు అర్పించు కోవడం ద్వారానే లభిస్తుంది. ఆ విధంగా పొందిన శాంతినే ఇస్లాం అంటారు. తన సృష్టికర్త ఎవరో తెలుసుకుని, ఆ సృష్టికర్త పంపిన సందేశాన్ని స్వీకరించి, ఆయన పంపిన సందేశహరుని ఆచరణను, బోధనలను అనుసరిస్తే జీవితం సంతోషమయమౌతుంది. కష్టాలను, సుఖాలను ఒకే విధంగా స్వీకరించేలా **శాంతిబాట**లో పయనం ప్రారంభమౌతుంది.

రమదాన్ హి.1430

# శాంతిబాట

మాసపత్రిక రూ. 15/-

సంపుటి 1 సంచిక 1 1 ఆగష్టు 2009

2-8-31, కోటబజార్, సామర్లకోట 533 440

Phone:9491103017 Email:velugubaata@gmail.com

ఎడిటర్:
**ఎమ్‌డి. అతహరుల్లా**

**ఎడ్వయిజరీ బోర్డ్:**
డా॥ సలీమ్ పాషా
డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు
ఎమ్‌డి. అఫ్వాన్ ఉమ్రీ

**Printed by**
Md. Athaharullah

**Published by**
Md. Athaharullah

**Owned by**
Velugubaata Educational Society
(R.No. 569/2008), Samalkot-533440
and

**Printed at**
'*Akash Industries*',G-14, Industrial Estate, Samalkot - 533440
and

**Published at**
2-8-31, Kota Bazar,
Samalkot - 533440,

**Editor:** Md. Athaharullah
Phone : 9347046090,
Email: velugubaata@gmail.com
RNI Regd. No. APTEL/2009/29650

**Production Incharge**
T. Srinivasa Rao
(Zakir)

**1** **అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం :** ఖుర్'ఆన్ గ్రంథ అధ్యయనానికి ప్రోత్సాహం

**4** **ప్రపంచ శాంతిదూత 'ముహమ్మద్(స)' వారి బోధనలు, ఆచరణలు :** సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం - ఈ నెల ప్రత్యేకం : ఇస్లామీయ జీవన విధానంలో 'విద్య' యొక్క ప్రాముఖ్యత

**7** **తిరిగి గూటికి :** ఏ సృష్టి ధర్మంతో బిడ్డ జన్మించిందో, తిరిగి ఆ ధర్మానికే చేరుకున్న సోదరుడు లేదా సోదరి గురించి (వారి మాటలలో). శీర్షిక పరిచయం వ్యాసం : సోదరి అమీనా అస్సిల్మి (అమెరికా) యొక్క సంతోషమయ జీవనం గురించి ...

**14** **ఖుర్'ఆన్ మరియు సైన్స్ :** ఆధునిక సైన్స్ యొక్క ఇస్లామీయ మూలాలు గురించి .... చరిత్ర మడతలలో దాయబడిన నిజాలు ... నిజ చరిత్ర వెలుగు

**18** **డార్విన్ సిద్ధాంతం - శాస్త్రీయ వాస్తవం కాదు :** సృష్టికర్త యొక్క అద్భుత సృష్టిపై శాస్త్రీయ వర్ణన. అవాస్తవాల ప్రచారంపై ఖండన

**22** **జ్ఞానం - అజ్ఞానం :** జ్ఞానులనుకొనే వారి అజ్ఞానాన్ని బయటపెట్టడం. నాస్తికుల అజ్ఞానాన్ని దూరం చేసే ప్రయత్నం ..

**28** **నాస్తికుని ఓ ప్రశ్న :** మనుష్యులందరికీ ఆహారం అందించాలని అల్లాహ్‌కు తెలియదా? - శాంతిబాట జవాబు

**31** **టెర్రరిజం :** టెర్రరిజానికి ఏ మతం పేరును అతికించకుండా, 'ఇస్లాం'నే అతికించి ముస్లిములనే టార్గెట్‌గా ఎందుకు పెట్టుకున్నారు? కనులు మూసుకున్న మీడియా యొక్క కనులు తెరిపించే ప్రయత్నం - పరిశోధనాత్మక వ్యాసం

**35** **బాలబాలికలకు ప్రత్యేకం :** ఇస్లాం పరిచయం. పాఠ్య పుస్తకాలలో సైన్స్ డిస్కవరీల గురించి నేర్చుకున్న అసత్యాలను ఎత్తిచూపడం మరియు వాస్తవాల వివరణ

**37** **ఖుర్'ఆన్‌ను అర్థం చేసుకుంటూ చదువుదాం :** నెలకు 24 అరబీ పదాల చొప్పున 12 నెలలలో ఖుర్'ఆన్‌లోని 80 శాతం పదాలను నేర్పించాలని..

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్ (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో)

# ఒకే కుటుంబం మనది

"మానవులారా! మీ ప్రభువుకు భయపడండి. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. అదే ప్రాణినుండి దాని జతను సృష్టించాడు. ఇంకా ఆ జంట ద్వారా ఎంతోమంది పురుషులను, స్త్రీలను అవనిలో వ్యాపింపజేశాడు" (దివ్య ఖుర్‌ఆన్ 4:1)

ముహమ్మద్ (స) వారి చివరి హజ్ ప్రసంగం - "...... ప్రజలారా! మీ ప్రభువు ఒక్కడే. తండ్రి ఒక్కడే. మీరంతా ఆదం (అలైహిస్సలాం) సంతానం. ఆదం (అలైహిస్సలాం) మట్టితో సృజించబడ్డారు. మీలో అందరికంటే ఎక్కువ భయభక్తులు కలవాడే దేవుని దృష్టిలో అందరికంటే ఉత్తముడు. ......" ముఖ్యంగా ఆయన జాతి, తెగ వర్ణ, వర్గ వివక్షలను, నిమ్నోన్నతా భేదభావాలను నిరసిస్తూ సమానత్వం, సౌభ్రాతృత్వాలను గురించి ఈ ప్రసంగంలో నొక్కి చెప్పారు.

మానవులందరూ ఒకరికొకరు బంధువులే. వీరిలో ఏదైనా హెచ్చు తగ్గుల బేధం ఉందంటే, అది వారిని సృష్టించిన దైవంపై వారికున్న భయభక్తులపైనా, మరియు వాటివలన సంక్రమించిన సభ్యతా సంస్కారాలపైనా ఆధారపడి ఉంటుందనే విషయాన్ని పై వాక్యాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. దైవ విశ్వాసులపై ఉన్న మొట్టమొదటి బాధ్యత ఏమిటంటే, మనది వసుదైక కుటుంబం అనే సత్యాన్ని మన తోటివారికి తెలియజేయడం. అలాగే మన సృష్టికర్త ఒక్కరే నన్న సత్యాన్ని కూడా. వసుదైక కుటుంబమనే సత్యాన్ని మన భారతీయులందరూ అర్థం చేసుకుంటే, మన దేశ పరిస్థితి ఎలా ఉంటుందో ఓ సారి ఊహించండి. అందరూ ఒకటే అని తెలుసుకుంటే, దైవధర్మాన్ని అనుసరిస్తే, అర్హతగలవారే భాధ్యతాయుతమైన పనులను చేపడితే మనదేశం అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుంది. పేదరికమనేది వెతికినా కనిపించదు. అందరిదీ సంతోషమయ జీవితమే అవుతుంది.

దైవగ్రంథం (ఖుర్‌ఆన్) మానవులందరిదీనూ. ప్రకృతిలాగే ఇది కూడా ప్రత్యేకంగా ఏ ఒక్కరి సొత్తో కాదు. ధర్మం లేకుండా, ఏ శాస్త్రీయ ప్రగతైనా మనిషి జీవితాన్ని సంతోషమయం చేయలేదు. ఉదాహరణకు, అమెరికాను తీసుకోండి. సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎంతో అభివృద్ధి సాధించింది. ఈ విజ్ఞానం మనిషికి సౌకర్యాలను సమకూర్చి పెడుతుందిగాని మానవత్వాన్ని బోధించలేదు. ఒకవేళ వీరికి దైవధర్మం అందితే, అలాగే వీరందరూ నిజదైవాన్ని కనుగొని దైవవిశ్వాసులైతే, అమెరికా ఎటువంటి ఫలితాలను సాధిస్తుందంటే - వీరి సమాజంలో హెూమో సెక్స్‌వల్స్ ఉండరు. ప్రతీరోజూ సగటున 2700 మంది స్త్రీలపై జరిగే మానభంగాలూ ఉండవు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ మొ॥న దేశాలపై వీరు జరిపే దారుణ మారణకాండ ఆగుతుంది. మద్యపానం నిషేదించబడుతుంది. మానవత్వం వెల్లివిరుస్తుంది. ఆదర్శ సమాజం నెలకొంటుంది. వీరు వ్యర్థంగా పారవేసే ఆహారంలోని 5 శాతం ఆహారంతో 40 లక్షలమంది ఓ రోజు కడుపు నింపుకోగలరు. మరి వీరు దైవధర్మాన్ని పాటిస్తే, ముహమ్మద్ (స) నడిచిన శాంతిబాటను వీరు కూడా అనుసరిస్తే, ఆహారాన్ని ఈ విధంగా వ్యర్థం చెయ్యరు కదా!

ఇక్కడ ప్రత్యేకంగా అమెరికా గురించే ఎందుకు చెప్పుకోవడం? అమెరికా తప్పితే ప్రపంచంలో మరో దేశం లేదా? ఇలాంటి ప్రశ్నలుదయిస్తాయి. నిజమే. కాని ఈ దేశాన్నే ఉదాహరించడానికి కూడా ఓ బలమైన కారణముంది. అమెరికాలోని 2 టవర్లు కూలిపోకముందు, అమెరికాలో ఆదర్శసమాజం ఏర్పడగలదని ఎవరైనా చెప్పి ఉంటే, ఇది జరిగేనా? అని ఆశ్చర్యం కలుగకమానదు. కాని ఈ టవర్లు కూలిన దగ్గరనుండి, సంవత్సరానికి సగటున 20,000 మంది అమెరికన్లు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడం, అంతేకాకుండా అలా స్వీకరించిన ప్రతీ 5గురిలో 4గురు స్త్రీలు కావడం అనేది ఓ గొప్ప విశేషమే! ఇదే గనుక, ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో అమెరికా ఆదర్శ సమాజం కావడంలో ఎటువంటి సందేహం లేదు. అమెరికాలో, వారంతట వారే ఇస్లాం ధర్మాన్ని అధ్యయనం చేయడం ద్వారా దైవ విశ్వాసులౌతున్నారు.

కాని, అల్లాహ్ చూపిన దైవమార్గాన్ని, ఆయన సృష్టిలో ధర్మం తెలిసిన ప్రతి ఒక్కరూ, ధర్మం తెలియని తోటి వారికి సౌమ్యంగా, శాంతియుతంగా, ప్రవక్తగారి అడుగుజాడలలో నడుస్తూ అందజేయవలసిన బాధ్యతుంది కదా! ఈ బాధ్యతను, సమాచార రంగంలో విశేషాభివృద్ధి సాధించిన ఈ కాలంలో, ఇన్షా అల్లాహ్, ఎన్నో రకాలుగా మనం నిర్వర్తించగలం. ఈ బాధ్యతా నిర్వహణలో మేము ఎన్నుకున్న మార్గాలలో ఒక మార్గమే ఈ మాసపత్రిక.

నవ ముస్లిములకు, దాయీలకు అవసరమైన విషయాలను శాంతిబాట మాసపత్రిక ద్వారా అందించాలనే మా ప్రయత్నంలో మీరందరూ అల్లాహ్ పేరుమీదుగా సహకరిస్తారని ఆశిస్తున్నాం.

ఎందరో విద్యాధికులు ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త(స) ప్రవచనాలపై చాలా పరిశోధన గావించారు. ఆసక్తికరమైన ఈ పరిశోధనాంశాలను, వాటి ఫలితాలను తెలుగు తెలిసిన వారందరికీ అందించాలనేది ఈ పత్రిక యొక్క ప్రధానోద్దేశ్యం. ఈ మాసపత్రిక అందరినీ అలరిస్తుందని ఆశిస్తూ

**- శాంతిబాట టీమ్**

# అరబీ భాషలో
# సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

మానవాళికోసం అరబీ భాషలో అల్లాహ్ ఇచ్చిన ప్రసంగమే ఖుర్'ఆన్ గ్రంథం. ఇది ప్రపంచ మానవులందరికీ అన్ని కాలాలలోను సన్మార్గాన్ని చూపగలిగే మార్గదర్శి. అల్లాహ్, తన చిట్టచివరి ప్రవక్త మరియు సందేశహరుడైన ముహమ్మద్ (స) వారికి హీరా గుహలో 610 ఎ.డి.లో, తన ప్రసంగంలోని 5 వాక్యాలను దైవదూత జిబ్రీలు (అస) ద్వారా అందజేశారు. అప్పటినుండి మొదలైన ఈ సందేశం 23 సం॥లపాటు, ముహమ్మద్ (స) మరణానికి 90 రోజుల ముందు వరకూ కొనసాగింది. తొలుత 5 వాక్యాలతో మొదలైన ఈ ప్రసంగం చివరికి 6,236 వాక్యాలతో ముగిసింది. మొదటి వాక్యం ''ఇఖ్రా! ........ (96 అధ్యాయంలో 1వ వాక్యం), చివరి వాక్యం 2వ అధ్యాయంలోని 281వ వాక్యం.

చదవడం, వ్రాయడం తెలియని ముహమ్మద్ (స) వారి ద్వారా అరబీ సాహిత్యంలోనే 'మొట్టమొదటిది' మరియు 'అత్యుత్తమ గ్రంథం', అరబ్బుల కోసమే కాక మొత్తం మానవాళి అంతటికి అందింది.

అల్లాహ్ కృపచే, ఖుర్'ఆన్ గ్రంథం చాలా భాషలలోకి అనువదించబడింది. ప్రపంచ భాషలలో 6వ స్థానంలో ఉన్న తెలుగు భాషలో, తొలి అనువాదం జరిగి ఇప్పటికి సుమారు ఓ శతాబ్దం మాత్రమే కావస్తుంది. ఖుర్'ఆన్ యొక్క ఒరిజినల్ కాపీలలో ఒకటి ఇస్తాంబుల్‌లోనూ, మరియొకటి తాష్కెంటులోనూ భద్రంగా ఉన్నాయి. అవతరించి 1400 సం॥లు దాటినా ఒక అక్షరం కూడా మార్పు చెందకుండా, అవతరించిన 'సజీవ భాష' లోనే ఖుర్'ఆన్ భద్రంగా ఉంచబడింది. అలాగే భూమి మీద ఒరిజినల్ కాపీని భద్రపరచుకున్న ఏకైక దైవ గ్రంథం కూడా ఖుర్'ఆన్ మాత్రమే. ఈ వాస్తవాన్ని ముస్లిమేతరులు ఎందరో నిరూపించి చూపారు.

ఒక భాషలోని విషయాలను మరో భాషలోకి అనువదించినప్పుడు, నూటికి నూరుపాళ్ళు ఖచ్చితంగా అనువాదం సాధ్యం కాదు. అందుకు చాలా కారణాలున్నాయి. ఉదాహరణకు ఒక అనువాదకుడు పదానువాదమే ధ్యేయంగా అనువాదం చేస్తాడు. అంటే అరబీ పదానికి సరిపడే తెలుగు పదాన్ని ఇవ్వాలనే తలంపు అతనిది. కాని ఒకో పదానికి రెండేసి, మూడేసి అర్థాలు కూడా ఉన్నప్పుడు, ఏ పదాన్ని ఎన్నుకోవాలి అనేది ఆ అనువాదకుడి యొక్క ధార్మిక జ్ఞానం పైనా, మరియు లోకజ్ఞానం పైనా ఆధారపడి ఉంటుంది. మరో అనువాదకుడు సాహిత్యానికి ఎక్కువ విలువ ఇచ్చి, వాక్యాలు అరబీ భాషలో ఎంత సౌందర్యాన్ని కలిగి ఉన్నాయో, అలాగే తెలుగు అనువాదంలో కూడా ఆ సౌందర్యాన్ని చూపాలనే తలంపుతో అనువాదం చేస్తాడు. మరొకరైతే, భావానికే ప్రాధాన్యమిస్తూ, భావాన్ని చదువరి గ్రహించాలనే తపనతో అనువాదం చేస్తాడు.

ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టం చెయ్యాలి. ముస్లిం శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం 6,236 వాక్యాలలో 1,000 వాక్యాలకు పైగా సైన్స్‌కి సంబంధించిన వాక్యాలున్నాయి. ఈ సైన్స్ విషయాలు కూడా చాలా శాస్త్రీయ విషయాలతో ముడిపడి ఉండటంతో, ఏదో ఓ విభాగంలోనే ప్రావీణ్యం వున్న శాస్త్రవేత్త, వీటన్నింటిని స్పష్టంగా వివరించలేడు. అన్ని విభాగాల వారి సహకారమూ కావాలి. అలాంటి సహకారం వల్లనే ఖుర్'ఆన్‌లోని ఈ శాస్త్ర విజ్ఞాన విషయాలు ఈనాడు వెలుగు చూడగలిగాయి. ఇవి కాకుండా న్యాయశాస్త్రం, ఆర్థిక శాస్త్రం మొ॥న ఎన్నో విభిన్న శాస్త్రాలకు సంబంధించిన విషయాలు ఎటువంటి అనుమానానికి తావు ఇవ్వకుండా గ్రంథ రచయిత అయిన 'సృష్టికర్త' ఖుర్'ఆన్‌లో చక్కగా వివరించారు. విశ్వాన్ని సృష్టించిన సృష్టికర్తకే ఇది సాధ్యమవుతుంది. ఒకే ఒక్క మనిషి ఇన్ని శాస్త్రాలలో ప్రావీణ్యం సాధించడం అనేది అసాధ్యం. అంతేకాకుండా, అత్యుత్తమ సాహిత్యం ఈ గ్రంథం సొంతమని చెప్పుకోవాలి.

మిగతా ప్రవక్తలు చూపినట్లు, మీరుకూడా ఏదైనా ఓ అద్భుతాన్ని చేసి చూపించమన్న అవిశ్వాసులకు సమాధానంగా, ముహమ్మద్(స) వారు ఖుర్'ఆన్ గ్రంథాన్ని వారి ముందు ఉంచడం జరిగింది. ఈ గ్రంథం ఎంత అద్భుతమో అరబ్బులు గ్రహించారు. పాఠకుల మనస్సులు కూడా ఆ అద్భుత హాయిని పొందాలంటే, అరబీ భాషపై వారికున్న అవగాహనతోనే అది సాధ్యమౌతుంది.

సాధారణంగా అనువాదాలలో ఏదో ఒక లోపముంటుంది. ఈ విషయంపై సమగ్ర చర్చ మరియు వివరాలు మా వెలుగుబాట పబ్లికేషన్స్ ద్వారా త్వరలో విడుదలయ్యే **'దివ్య ఖుర్'ఆన్ - అరబీ భాషలోనే ఎందుకు అవతరించింది?'** అనే పుస్తకంలో వివరిస్తున్నాం. అనువాదం అనేది లేకపోతే, ధర్మ ప్రచారం కుంటుపడుతుంది.

ఖుర్'ఆన్ అవగాహన కోసం, అరబీ భాష తెలియని వారికోసం, ఎందరో ముస్లిం సోదరులు అనువాదం చేశారు. వీరందరికీ అల్లాహ్ (సుబహానహు వ త'ఆలా) ఇహలోకం లోనూ, పరలోకం లోనూ మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాము.

ఒకొక్కసారి ఇతర ధర్మాలను ఆచరించే సోదరులు, పై విషయాలు తెలియక, అనువాద లోపాన్ని ఎంచి, అది ఖుర్'ఆన్ యొక్క లోపంగా చెప్పినపుడు, అది అనువాద లోపమే గాని, ఖుర్'ఆన్ లోపం ఎంతమాత్రం కాదని చెబుతూ వేరే అనువాదాలను చూపడం ద్వారా గాని లేదా డిక్షనరీ ద్వారాగానీ అర్థాన్ని

వివరించి చెప్పడం జరిగేది. అయితే వారిలోని కొందరు సోదరులు ఖచ్చితమైన ఓ అనువాదాన్ని చేయవచ్చు కదా! అని సలహా కూడా ఇచ్చేవారు. అనువాదం తేలికైన విషయం కాదు. ఉదాహరణకు ఇంగ్లీషులో మంచి జ్ఞానమున్న వ్యక్తి, ఆ భాషలో వ్రాసి ఉన్న మెడికల్, ఇంజినీరింగ్ పుస్తకాలను చదివేయగలిగినంత మాత్రాన అతను ఇంజినీర్గాని, డాక్టర్గాని కాలేడు. అనువాదానికి భాష ఒక్కటే సరిపోదు. అనువాదం కాబోయే విషయంపై మంచి అవగాహన ఉండాలి. ఆ అవగాహన ఎంత ఎక్కువగా వుంటే అంత చక్కగా అనువాదం సాధ్యమౌతుంది. ఉదాహరణకు ముహమ్మద్ (స) సహచరులు అబ్దుల్లా బిన్ ఉమర్గారికి సూరతుల్ బఖరా (ఖుర్'ఆన్లోని 2వ అధ్యాయం) కోసం 8 సంవత్సరాలు పట్టింది. వీరు అరబీలో అనర్గళంగా మాట్లాడగలిగే వారే. ఆయనకి అర్థం తెలియకా అంటే అదీ కాదు. ఏదైనా సందేహమొస్తే స్పష్టం చేయడానికి ముహమ్మద్ (స) వారు కూడా అప్పుడు వారితో పాటు ఉన్నారు. కాబట్టి భాషనే అనువాదానికి కావలిసిన ఏకైక అర్హతగా తీసుకోకూడదు.

ఖచ్చితమైన అనువాదం జరగాలంటే, అన్ని రంగాలలోనూ ప్రావీణ్యం వుండి, ధార్మిక విజ్ఞానంలో విశేషానుభవాన్ని గలిగిన ఎందరో సోదరులు దైవ చింతనతో ఒకటిగా కలిసి కృషి చేస్తే, ఇన్షా అల్లాహ్ కొంత మేరకు ఓ ఖచ్చితమైన తెలుగు అనువాదం జరగవచ్చు అని మా నమ్మకం. ఈ భారీ కార్యక్రమాన్ని భుజస్కంధాలపై మోయడం మాలాంటి సామాన్యులకు చాలా కష్టమైన పని కాబట్టి, ఓ ప్రత్యామ్నాయ పద్ధతిని ఎన్నుకున్నాం.

అది ఏమిటంటే, అందుబాటులో వున్న అనువాదాలను, వాటి వ్యాఖ్యానాలను (క్లుప్తంగా) ఒక చోట ఉంచి, అనువాదంలో బేధాభిప్రాయాలున్న వాక్యాలపై అనుభవజ్ఞులు ఇచ్చిన వివిధ వివరణలను పాఠకుల ముందుంచాలని. అయితే ఖుర్'ఆన్లోని మొదటి 2 అధ్యాయాలను మాత్రమే ఈ శీర్షిక ద్వారా మీకందించాలనుకుంటున్నాం.

ప్రస్తుతం మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న కొన్ని అనువాదాలు మరియు వాటి వివరాలు:

| | | |
|---|---|---|
| 1. **ఖురానె మజీద్**<br>(వ్యాఖ్యానసహిత అనువాదం) | మౌల్వీ అబ్దుల్ గఫూర్ | హుస్సామీ బుక్ డిపో<br>మచిలి కమాన్, హైదరాబాద్ |
| 2. **దివ్య ఖుర్'ఆన్**<br>(అనువాదం, సంక్షిప్త వ్యాఖ్యానం) | షేక్ హమీదుల్లా షరీఫ్ | తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్<br>ఛత్తా బజార్, హైదరాబాద్-2 |
| 3. **ఖుర్'ఆన్ అవగాహనం**<br>(అల్ ఫాతిహా - ఆలి ఇమ్రాన్) | ఎస్. ఎమ్. మలిక్ | తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్<br>హైదరాబాద్ - 500 002 |
| 4. **ఖుర్'ఆన్ భావామృతం** | అబుల్ ఇర్ఫాన్ | ఇస్లామిక్ రిసోర్స్ సెంటర్<br>ఛత్తా బజార్, హైదరాబాద్-2 |
| 5. **సులభశైలిలో ఖుర్'ఆన్ వ్యాఖ్యానం** | మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ | ఇదార ఫిక్రె ఆఖిరత్<br>మజీదె ఫారుఖీయ, హైదరాబాద్-8 |
| 6. **దివ్య ఖుర్'ఆన్ సందేశం** | డా॥ అబ్దుర్రహీమ్ బిన్ ముహమ్మద్ మౌలానా | మక్కా అల్-ముకర్రమా, సౌదీ అరేబియా |
| 7. **అంతిమ దైవగ్రంథం ఖుర్'ఆన్**<br>(అనువాదం, వ్యాఖ్యానం) | ముహమ్మద్ అజీజుర్రహ్మాన్ | శాంతిమార్గం పబ్లికేషన్ ట్రస్ట్<br>సైదాబాద్, హైదరాబాద్-59 |

ఈ శీర్షిక కోసం మేము ఎన్నుకున్న ఇంగ్లీషు అనువాదం:

| | | |
|---|---|---|
| 1. THE QU'RAN | Sahee International | Abul Qasim Publishing House, Riyadh |

ఖుర్'ఆన్ యొక్క ప్రారంభపు సూరాను 'సూరే ఫాతిహా'గా చాలామందికి, 'అల్ హమ్దులిల్లాహ్' సూరాగా ముస్లింలందరికీ సుపరిచితమే. ఈ సూరాలో 7 వాక్యాలున్నాయి.

### 1. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

**బిస్మి** = పేరుతో

**అల్లాహ్** = ఈ విశ్వాన్ని సృష్టించిన, మనందరి యొక్క సృష్టికర్త పేరు. ఈ పేరును అనువదించడం ప్రస్తుతం ఏ భాషలోనూ సాధ్యం కాదు. పూర్తి వివరాల కొరకు కవర్ పేజీ వెనుకభాగాన చూడండి. 'అల్లాహ్'ను పోలినదేదీ ఈ విశ్వంలో లేదు. కాబట్టి ఇలా ఉంటారని చెప్పలేం. 'అల్లాహ్'కు తల్లిదండ్రులు లేరు. పిల్లల్లేరు. ఆయన ఒక్కడే. సర్వశక్తి సంపన్నుడు. ఆయనకి సహాయం అవసరం లేదు. సృష్టికి ముందూ, తరువాత ఉండేది ఆయనే. 'అల్లాహ్' అనే పదానికి స్త్రీలింగం గాని, పు:లింగం గాని లేదు. 'ఆయన', 'మేము' మొ॥న పదాలను ఖుర్'ఆన్లో అల్లాహ్ కోసం వాడబడటం వలన కొంతమందికి సందేహం రావచ్చు. 'మేము' అనేది బహువచనం కాదు. దీనినే Royal Plural అని ఇంగ్లీషులో అంటారు. సర్వోన్నతుడు కదా! 'మేము' అనే పదాన్ని తనకి తానుగా సంభోదించుకోవడం

జరిగింది. అల్లాహ్ పేరు మాత్రమే కాదు. ఖుర్'ఆన్‌లో చెప్పబడిన ప్రవక్తలందరి పేర్లలోగాని, ఇతర వ్యక్తుల పేర్లలో గాని, అలాగే వాటి ఉచ్చారణలో గాని ఎటువంటి తేడా లేదు. మొదటినుండి అవే పేర్లు. ఈ విషయంపై ఓ చారిత్రక సత్యాన్ని పరిశోధనా వివరాలతో సహా ఇన్షా అల్లాహ్ రాబోయే సంచికలో ప్రచురిస్తాం.

అల్లాహ్ 'అయిపో' అని అంటే అది అయిపోతుంది. తన దాసునికి అత్యంత సమీపంలో ఉండి, దాసుని వేడుకోలుని విని, వానికి అల్లాహ్ సమాధానం చెబుతారంటే, అల్లాహ్ భౌతికంగా మన దగ్గర్లో ఉన్నారని కాదు. ఆయనకి తెలియనదేదీ లేదు.

**రహమాన్, రహీమ్** = రహమాన్, రహీమ్ అనునవి అల్లాహ్ యొక్క పేర్లు. ఇవి 'రహ్మ' అనే మూలం నుండి వచ్చినవి. 'రహ్మ' అంటే దయ. అరబీ వ్యాకరణం ప్రకారం దయగలవాని ఆధిక్యార్థకమైన రూపాలు. అంటే అమితమైన దయను సూచిస్తాయి. సహీ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ అనువాదం ప్రకారం, రహమాన్ అనే పదం అల్లాహ్‌ను వర్ణించడానికి మాత్రమే వాడవలసి ఉంది. ఓ మనిషిని వర్ణించడానికి రహీమ్ అనే పదాన్ని వాడుకోవచ్చు. ముహమ్మద్(స) వారిని ఖుర్'ఆన్‌లో రహీమ్‌గా వర్ణించడం జరిగింది. 'రహమాన్' అనేది మానవస్థాయి కంటే పై స్థాయి అంటే చాలా ఉన్నతమైనది (అమిత దయగలవాడు) గాను, రహీమ్ (నిరంతర దయగలవాడు)గాను వివరించడం జరిగింది. రహమాన్ అనే పదం చాలా విశాలమైన అర్థాన్నిస్తుంది. సృష్టి అంతటికీ అల్లాహ్‌ను దయగలవాడుగా సూచిస్తుంది. న్యాయం లేదా ధర్మం అనేది ఈ దయలో భాగమే. రహీమ్ అనే పదం ప్రత్యేకంగా విశ్వాసులపై చూపే దయకు సంబంధించినది. క్షమాభిక్ష అనేది ఈ దయలో భాగం.

ఇదే వాక్యాన్ని అబ్దుల్ గఫూర్ గారు 'అమిత దయగలవాడును, ప్రేమించువాడునగు అల్లాహ్ పేర' అని అనువదించారు. ఆయన తన అనువాదంలో రహమాన్ అనగా అమిత దయగలవాడు, సర్వమునందు ఆతని దయ ఆవరించి యున్నది. రహీమ్ ప్రేమ అనుగ్రహములు కలవాడు, భక్తవత్సలుడు. షేక్ హమీదుల్లా షరీఫ్ గారు 'అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో', యస్.యమ్.మలిక్ గారు 'అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో' అని అనువదించారు. సహీ ఇంటర్నేషనల్: '**In the name of Allah, the Entirely Merciful, the Especially Merciful**' గా ఇంగ్లీషులో అనువదించారు.

**ఈ శీర్షిక ఓ లిమిటెడ్ పీరియడ్ వరకే కొనసాగుతుంది. ఈ శీర్షిక ప్రధానోద్దేశ్యం ఏమిటంటే, కొంతమంది పాఠకులకు ఖుర్'ఆన్ అవగాహనకు అధ్యయనం చేయడం ఎంత అవసరమో తెలియజేస్తూ, ఆ అధ్యయనాన్ని అలవాటు చేయాలని మాత్రమే. సంతోషమయ జీవనానికి ఖుర్'ఆన్ అవగాహనే ప్రధానం.**

## ఈ శీర్షిక యొక్క అవసరమేమిటి? ప్రత్యేకత ఏమైనా ఉందా?

**ఉంది.** ఉదాహరణకు ఈ క్రింది రెండు వాక్యాలను గమనించండి.

1. ఆయన (అల్లాహ్) ఆకాశాలను, భూమినీ ప్రభవింపజేసినవాడు (6:101)
2. మేము మానవుణ్ణి మట్టియొక్క సారంతో సృష్టించాము (23:12)
   (మేము అనే పదం 'అల్లాహ్' నుద్దేశించి చెప్పిన Royal Plural ఏకవచన పదమే!)

పై రెండు వాక్యాలలో, మొదటి వాక్యాన్ని బట్టి భూమి ఆకాశాలనూ అల్లాహ్ సృష్టించాడని, రెండవ వాక్యాన్ని బట్టి మానవున్ని ఆయనే మట్టితో సృష్టించారని స్పష్టమౌతుంది. మనిషిని మట్టితో సృష్టిస్తే, మరి భూమి ఆకాశాలనూ దేనితో సృష్టించారు?

అర్థంలోగాని, భావంలోగాని పై అనువాదాలలో దోషం లేదు. కాని 6:101 వాక్యంలో '**బదీ**' అనే పదం మరియు 23:12 వాక్యంలో '**ఖలఖ**' అనే పదం ఉపయోగించబడ్డాయి.

"**బదీ**" అంటే సృష్టికర్త (సృష్టించేవాడు). "**ఖాలిఖ్**" అంటే కూడా సృష్టికర్తే (సృష్టించేవాడు). ఖుర్'ఆన్‌లోని సుమారు 27 వాక్యాలలో మానవసృష్టి గురించి చెబుతున్నప్పుడు 'ఖలఖ' అనే పదమే ఉపయోగించబడింది గాని, 'బదీ' అనే పదం ఎక్కడా ఉపయోగించబడలేదు.

ఏమీలేని శూన్యం నుండి దేనినైనా సృష్టించినపుడు "బదీ"అని, అప్పటికే సృష్టించబడిన దానిని ఉపయోగించి, మరో సృష్టి చేసినపుడు 'ఖాలిఖ్' అని అల్లాహ్ నుద్దేశించి చెప్పడం జరిగింది.

ఈ శీర్షికలో ఉదహరించిన అన్ని తెలుగు అనువాదాలలో: సృష్టింపజేశాడు, ప్రభవింపజేశాడు, ఆవిష్కరింపజేశాడు, ఏ నమూనా లేకుండా ఆరంభించిన వాడు అనే పదాలను గమనించవచ్చు.

ఏ నమూనా లేకుండానే భూమ్యాకాశాల సృష్టి జరిగింది, నిజమే!

ఆరంభకుడు, ఇది కూడా నిజమే!

కాని ఆ సృష్టిని ఏ పదార్థంతోనూ చేయలేదు.

"శూన్యం నుండే భూమ్యాకాశాలను సృష్టించాడు"

**"He created the heavens and the Earth from nothing"**

నేటి ఆధునిక **Big Bang Theory** కూడా ఇదే విషయాన్ని చెబుతుంది. చూశారా! అనువాదాలు సరియైనవే అయినప్పటికిని, ఓ గొప్ప విషయం చదివే వ్యక్తికి తెలియలేదు. ఈ శీర్షిక ఇలాంటి విషయాలను తెలియజేస్తుంది.

భూమ్యాకాశాలను గురించి చెప్పినప్పుడు 'బదీ' అనే పదమొక్కటే ఉపయోగించారా? 'ఖలఖ' అనే పదం వాడలేదా? 16వ సూరహ్ లోని 3వ వాక్యంలో మరియు 67:3 వాక్యంలో 'ఖలఖ' అనే పదం వాడబడింది కదా! అని ఎవరికైనా సందేహం రావచ్చు. ఆ సందేహానికి జవాబు పై వివరణలోనే ఉంది. ఆలోచించండి. అర్థం కాకపోతే అడగండి.

ఇప్పుడు ఈ శీర్షిక యొక్క అవసరమేమిటో మీకు అర్థమైందని భావిస్తున్నాము.

"ఒకసారి కాదు అనేకసార్లు నేను దివ్య ఖుర్'ఆన్‌ని చదివి ఉన్నాను. సత్యమూ, అహింసా దివ్య ఖుర్'ఆన్‌లో ప్రబోధింపబడినదన్న నిజాన్ని గ్రహించుకున్నప్పుడు నేను సంతోషంతో పరవశించిపోయాను" - **మహాత్మగాంధీ**

ప్రపంచ శాంతి దూత

# ముహమ్మద్ (స) వారి

సన్మార్గ బోధకుడు
నాయకుడు
ఆదర్శనీయుడు

**బోధనలు ఆచరణలు**

మంచిగా మానవత్వంతో బ్రతకమనే హితబోధను ప్రతి మనిషి తన ఊహతెలిసిన దగ్గరనుండి వింటూనే ఉంటాడు. అయితే ఏది మంచి? ఏది చెడు? కొంతమంది తమ దృష్టిలో ఫలానా విషయం మంచిది అని సమర్థిస్తారు. అదే విషయాన్ని మరికొందరు పూర్తి చెడుగానూ తీసుకుంటారు. అంతెందుకు, ఒకే మనిషిలో ఒకే పనిపై, తన జీవితంలోని వివిధ దశలలో వేర్వేరు అభిప్రాయాలు జనిస్తాయి. నిజంగా మంచి చెడులపై మనుషులయొక్క వ్యక్తిగత అభిప్రాయాలనే గనుక పరిగణనలోకి తీసుకుంటే, అన్ని పనులూ మంచి పనులే. అలాగే అన్నీ కూడా చెడ్డపనులే అవుతాయి.

ఏదైనా వస్తువును టేపుతో కొలిచి, దాని పొడవును మీటర్లలో లేదా అడుగులలో లేదా అంగుళాలలో చెబుతాం. మనదేశంలో ఒక అడుగు పొడవుండే వస్తువుని, జర్మనీకి తీసికెళ్ళినా, రష్యాకు తీసికెళ్ళినా మరి ప్రపంచంలోని ఏ ప్రాంతానికి తీసికెళ్లినా దాని పొడవు ఒక అడుగు గానే చెబుతారు. అలాగే వస్తువు బరువులకు, భూముల విస్తీర్ణాలకి సంబంధించి ప్రమాణాలు ప్రపంచవ్యాప్తంగా ఒకటే.

మరి మనిషి జీవనానికి లేదా ఆచరణకు ప్రపంచవ్యాప్తంగా అలాంటి ఓ ప్రమాణం లేదా?

ప్రపంచంలోని ఏ మారుమూలనుండి ఏ వ్యక్తిని తీసుకున్నా, అతని శారీరక నిర్మాణం, అతని అవయవాల పనితీరు తదితర అంశాలన్నీ మిగతా ప్రాంతాలలోని మనుషులలాగే ఒకేలా ఉంటాయి కదా!

అటువంటప్పుడు ఓ నిర్దిష్టమైన ప్రమాణం మనిషికి అవసరమే కదా! కమ్యూనిజం, ఈ ఇజం, ఆ ఇజం అంటూ ఎన్నోరకాల ఇజాలు వచ్చాయి. కాని ఏదీ కూడా విజయవంతం కాలేదు. ఈ ఇజాలన్నీ మనిషి యొక్క జ్ఞానపరిధి, అనుభవాలపైనే ఆధారపడ్డాయి. మనిషి తత్త్వంపై శాస్త్రీయ అధ్యయనాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.కాని మనిషి అనే ఈ జీవయంత్రాన్ని తయారుచేసి, దానికి అవసరమైన ప్రోగ్రామింగ్‌ను చేసిన సృష్టికర్తకే తెలుసు - ఈ మనిషికి ఏది మంచి చేస్తుందో, ఏది చెడు చేస్తుందోనన్న విషయం.

దైవం - తను చూపిన మంచి, చెడుల ప్రమాణాలని ప్రజలకందించే బాధ్యతను తన సందేశహరులు/ ప్రవక్తలపై ఉంచారు. ఇక దైవం యొక్క చిట్టచివరి సందేశహరుని ద్వారా ఈ ప్రమాణాన్ని సృష్టి అంతం అయ్యేవరకూ సరిపోయే విధంగా చేశారు. ఈ ప్రమాణాలు ఖుర్ఆన్‌లో ఉన్నాయి. అయితే ఆ ప్రమాణాల ప్రకారంగా ఎటువంటి సందేహానికి లోనవకుండా ఉండేందుకు ముహమ్మద్(స) మనందరి శిక్షణకై ఎన్నో విషయాలను ఆచరించి చూపారు. ఖుర్ఆన్ యొక్క ఆదేశాల ప్రకారంగా దైవప్రవక్త ముహమ్మద్ (స)ఆచరించిన పనులను మరియు ఆయన యొక్క ప్రవచనాలను హదీస్‌లు అంటారనే విషయం చాలామందికి తెలుసు. అన్ని 'హదీస్'లు అందరికీ గుర్తుండవు. సమకాలీన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వేల సంఖ్యలో ఉన్న హదీసులలోని కొన్ని హదీసులను ఎన్నుకొని ఈ శీర్షిక ద్వారా అందించాలనుకుంటున్నాము. **ఈ నెల అందించే వ్యాసం పరిచయ వ్యాసం మాత్రమే.**

ఈనెల వెలుగు

## విద్య

**"తండ్రి తన సంతానానికి బహూకరించే వాటన్నింటిలో శ్రేష్ఠమైన కానుక ఉత్తమమైన చదువూ, సంస్కారాలే"**

పై బోధనను బట్టి, ఇస్లాం చదువుకు ఎంత విలువిస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రవక్త ముహమ్మద్ (స) వారి కాలంలో ఓ యుద్ధంలో చిక్కిన యుద్ధ ఖైదీలకు ఆయన (స) మూడు విధాలుగా స్వేచ్ఛను ఇచ్చారు. వారి బంధువులు పరిహారంగా కొంత ధనాన్ని సమర్పించి ఖైదీలను విడిపించుకోవడం ఒక పద్ధతి అయితే, బంధువులు లేకపోవడం వలనగాని లేదా ఇతర ఆస్తిపాస్తులు లేని ఖైదీలు, **ప్రతీ ఒక్కరూ మదీనాలోని 10మంది పిల్లలకు విద్యను బోధించడం ద్వారా స్వేచ్ఛను పొందడం** రెండవ పద్ధతి. చదువురాని ఖైదీలను స్వేచ్ఛగా వదిలేశారు. మరో హదీసులో, జ్ఞానాన్ని ముస్లిం పోగొట్టుకున్న సంపదగా ముహమ్మద్ (స) అభివర్ణించి, అది ఎక్కడ దొరికితే అక్కడ తీసుకుంటాడు" అని చెప్పారు.

ఈ బోధనలే ముస్లింలపై ఎనలేని ప్రభావాన్ని చూపాయి. అప్పటి నుండి మరో 7 శతాబ్దాల వరకు ముస్లిములు చదువులో జ్ఞాన సముపార్జనలో అగ్రగామిగా ఉంటూ, నేటి ఆధునిక సైన్స్‌కి మూలకారకులయ్యారు. వీరు అత్యున్నత స్థాయిలో ఉన్నప్పుడు, యూరప్ అంధకారంలో ఉంది.

ఈ శీర్షికలో మొదటి వ్యాసంగా 'విద్య'ను ఎన్నుకోవడానికి గల ముఖ్య కారణాలు:

ఈ మధ్యన ఆంగ్ల దినపత్రికైన '**ది హిందూ**'లో ముస్లిం శాస్త్రవేత్తల గురించి ఓ వ్యాసం ప్రచురితమయింది. ప్రముఖ న్యాయవాది మరియు పార్లమెంట్ సభ్యులైన శ్రీ రామ్ జెత్మలాని, ముస్లింలు తమ కున్న ఘనచరిత్రకు

గర్వపడాలంటూ ఆ వ్యాసానికి ప్రతిస్పందించారు. అలాగే ఓ ముస్లిం సోదరి కూడా ఆ వ్యాసాన్ని చదివి అమితాశ్చర్యానికి లోనయ్యారు. ఇప్పటి ముస్లింలు చదువుకి విలువివ్వాలని, అందుకు తగిన ప్రచారం చేయలన్నట్లుగా ఆమె తన స్పందనను తెలియజేశారు. ఈ సోదరి ఇంగ్లీషు దినపత్రికలోని వ్యాసాన్ని చదివి, ఆ దినపత్రికకు లేఖ వ్రాసారంటే, ఆమె విద్యావంతురాలేనన్న విషయం స్పష్టంగానే తెలుస్తుంది. మరో విషయమేమిటంటే, ఆమెకి ఇస్లాంపై అవగాహన లేదని కూడా స్పష్టమౌతుంది. ఓ ముస్లిం కుటుంబంలో ఆమె పుట్టారు కాబట్టి, ఆమె ముస్లిం మహిళ. అంతే. తను చదువుకుంది కాబట్టి విద్యావంతురాలైంది. అందులో ఇస్లాం ధర్మం యొక్క ప్రమేయం ఏమీ లేదు.

ఇతర ముస్లిం మహిళలు విద్యలేకపోవడం వలన వెనకబడి ఉన్నారంటే, దానికి కారణం '**ఇస్లాం స్త్రీ చదువుకు వ్యతిరేకం మరియు స్త్రీ యొక్క స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తుంది**' అనేది ఈ సోదరిలాగే ఎంతో మంది విద్యావంతులైన మహిళలకున్న భ్రమ. ఈ భ్రమలనుండి వాస్తవంలోకి వీరిని కొంతైనా తీసుకురావడానికే ఈ 'శాంతిబాట' మాసపత్రిక ద్వారా అల్లాహ్ పేరుమీదుగా ప్రయత్నాన్ని మొదలుపెట్టాం.

**"స్త్రీ చదువుకుంటే, ఆ చదువు సమాజమంతా వ్యాపిస్తుంది"** అని ముహమ్మద్ (స) బోధించారు. మరో హదీసులో ..

"మూడు విధాల వ్యక్తులకు దేవుడు రెట్టింపు పుణ్యఫలం ప్రసాదిస్తాడు. (1) గ్రంథ ప్రజలకు చెందినవాడు (యూదుడు లేక క్రైస్తవుడు) అయి ఉండి తమ దైవ ప్రవక్త (హజ్రత్ మూసా లేక హజ్రత్ ఈసా)తో పాటు, ముహమ్మద్ (స)ను కూడా విశ్వసించే వ్యక్తి (2) అటు దేవుని హక్కుల్ని ఇటు తన యజమాని హక్కుల్ని కూడా నిర్వర్తించే బానిస (3) **ఒక మహిళా బానిసను కలిగి ఉండి, ఆమెకు మంచి విద్యా బుద్ధులు గరిపి, తరువాత ఆమెను బానిసత్వం నుంచి విముక్తిని కలిగించి తన భార్యగా చేసుకునే వ్యక్తి. అతనికి కూడా రెట్టింపు పుణ్యఫలం వస్తుంది.**"

పిల్లలను చదివించడం తల్లిదండ్రుల బాధ్యత. బిడ్డ ఆడపిల్ల అయినా, మగపిల్లాడు అయినా చదివించడం అనేది సాధారణమే. కాని ముందు ఇచ్చిన హదీసులో ఒక మహిళా బానిసకు చదువు చెప్పడం గురించి వివరించడం జరిగింది. ఈ రోజుల్లో బానిసత్వం లేదు. దానికి కారణం కూడా ఇస్లామే. యుగయుగాలుగా పాతుకుపోయిన బానిసత్వాన్ని కూకటి వేళ్ళతో సహా పెకలించి వేసింది ఇస్లాం ధర్మం. బిడ్డలని చదివించడమే కాదు, బానిస స్త్రీలని కూడా చదివించడాన్ని కూడా ప్రోత్సహించారు.

"**రెట్టింపు పుణ్యం లభిస్తుంది ...**" అంటే పుణ్యాన్ని ఎక్కువ చేసుకోవాలని పోటీలుపడే తన అనుచర సమాజానికి పుణ్యం ఏయే మంచి కార్యాలద్వారా వస్తుందో తెలియజేసేవారు. విద్య ఎక్కువగా నేర్చిన దైవ విశ్వాసి, దైవానికి మరింత భయపడతాడు. మంచికి చాలా దగ్గరగా, చెడుకు చాలా దూరంగా మసలుకుంటాడు. విద్య ద్వారా మంచీ చెడుల మధ్య ఉన్న బేధాన్ని సులభంగా అర్థం చేసుకోవడం సాధ్యమౌతుంది. విద్య కోసం ముహమ్మద్(స) బోధనలు చాలా ఉన్నప్పటికీ స్థలాభావం వలన క్లుప్తంగా ఇవ్వడం జరిగింది.

ఈ రోజుల్లోని మహిళలకు పిల్లల గురించి ఆలోచించే తీరికెక్కడిది? చదువుకున్న మహిళలకు సంపాదనే ధ్యేయం. పిల్లలను చదువు, సంస్కారాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను విస్మరిస్తున్నారు. ఉద్యోగం చేయకుండా ఇంట్లో ఉండే మహిళలు కూడా టీవీలకు అతుక్కుపోయి, తమ పిల్లలకు చదువు చెప్పగలిగే స్థితిలో ఉండి కూడా 'ట్యూషన్స్'కి తోలేస్తున్నారు.

'విద్య'కు ఇస్లాం ధర్మం అత్యంత ప్రాముఖ్యాన్నిచ్చింది. 'విద్య'ను ముహమ్మద్ (స) ఎంతో ప్రోత్సహించారు. 'ఖుర్ఆన్' గ్రంథ అవతరణలో అందిన తొలి సందేశం 'ఇఖ్రా' (చదువు)తోనే ప్రారంభమయింది. చదువుకై ముస్లింలు ఓ 13 వందల సంవత్సరాలకు పూర్వమే ఎంత విలువిచ్చారో చెప్పడానికి ఓ చిన్న ఉదాహరణ.

నవంబర్ 1988 'గీటురాయి' మాసపత్రికలో 'మగువ మేల్కొలుపు' శీర్షికన "ఊయల ఊపే చేతులే ఊళ్ళు ఏలతాయి" అనే వ్యాసాన్ని ప్రచురించారు. ఇమామ్ షాఫై (ర) గారి తల్లి, తన బిడ్డను చిన్నతనంలో చదువు నిమిత్తం బాగ్దాద్ పంపిస్తారు. ఓ రెండు పాత దుప్పట్లను మాత్రమే ఇవ్వగలిగిన పేదరాలు ఆమె. తన బిడ్డ హదీసు విద్యలో ప్రావీణ్యం సాధించడమే కాకుండా, చదువుతోపాటు వ్యాపారంలో కూడా పాల్గొని ధనాన్ని సంపాదించారు. హదీసు విద్యా జ్ఞానంతో పాటుగా ధనరాసులతో మరియు గుర్రాలపై వస్తు సామాగ్రితో తన ఊరు చేరిన ఇమామ్ షాఫై (ర) గారికి, తన తల్లి కళ్ళల్లో ఆనందానికి బదులు విచారాన్నే చూస్తారు. తన తల్లి ఆదేశం ప్రకారం, సంపాదించిన ఐశ్వర్యాన్ని అక్కడి కొచ్చిన పేదవారికి, బంధువులకి పంచిపెడతారు. "అల్లాహ్‌పై భరోసా లేదా?" అంటూ మిగిలిన కొద్దిపాటి చిల్లరను బానిసకి ఇచ్చేలా చేస్తుంది ఆ మాతృమూర్తి. తను ఇంటికి చేరుకునేటప్పటికి ఆయన దగ్గర చిల్లి గవ్వ కూడా ఉండదు. తల్లి ముఖంలో ఆనందం కనిపిస్తుంది. జ్ఞానజ్యోతితో వెలుగు తున్న తన బిడ్డను చూసి అమితానందంతో ఇంటిలోకి తీసుకు వెళ్తుంది.

ఓ 13 వందల సంవత్సరాల క్రితమే, ఓ మాతృమూర్తి తన కుమారుని చదువుకోసం పడిన తాపత్రయం చూశారా? చదువు యొక్క ఆశయం మానసిక వికాసం కోసమేగాని, ఉద్యోగం కోసం కాదని, ఆ కాలంలోని ఓ సాదా సీదా మాతృమూర్తి ఎలా తెలుసుకోగలిగింది? ఈనాటి ఆధునిక మహిళలు, విద్యావంతులైన మహిళలు పొందలేని జ్ఞానం ఆమె ఎలా పొందగలిగింది? ఖుర్ఆన్ ద్వారా ఆమె పొందిన కనీస జ్ఞానమే అది.

చదువు, జ్ఞానం కోసమేనని, అది తమ బిడ్డల మానసిక వికాసానికేనని తెలుసుకోకుండా, తమ బిడ్డలకు ఫస్ట్ ర్యాంకులు రావాలని, ఇంజినీరింగ్, మెడిసిన్‌లో సీట్లు వస్తే చాలని వాళ్లను యంత్రాల్లాగా తెల్లవారిన దగ్గరనుండి అర్థరాత్రి వరకూ తోమేస్తూ, ఆరాటపడే తల్లిదండ్రులు కాస్త ఆలోచించాలి.

జ్ఞానం సంపాదిస్తే, దానితో పాటు మార్కులు కూడా వస్తాయి. ఆత్మ విశ్వాసం పెంపొందుతుంది. మంచి జీవితాన్ని పొందగలుగుతారు. కాని జ్ఞానం లేని మార్కుల వలన తమ బిడ్డల భవిష్యత్తు ఎలా ఉంటుందో, మన ముందు జరుగుతున్న సంఘటనలు తెలియ జేస్తున్నాయి. **స్త్రీ చదువుకుంటే ఆ చదువు సమాజమంతా వ్యాపిస్తుంది** అంటే, తల్లే బిడ్డకు తొలి గురువు గనుక, వారికి సరియైన శిక్షణనిచ్చి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ద గలుగుతారు. కాని అది విస్మరించి, చదువుకున్న నేటి మహిళలు, భర్తలతో పాటుగా ఉద్యోగాలు చేస్తూ, పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్నారు. పిల్లలకు ఖరీదైన

ట్యూషన్‌లు, కార్పోరేట్ చదువులు, ఒకరిగురించి మరొకరు పట్టించుకోవడానికి వీలులేని పని ఒత్తిడులే వీరు సాధించే ఫలితాలు. డబ్బును ప్రేమిస్తూ, అమితంగా డబ్బు సంపాదించినా సరే ఆ డబ్బుతో పొందగలిగేవి సంతోషం లేని కృత్రిమ సుఖాలు.

మరి వీరి చదువు వీరికి మానసిక వికాసాన్నివ్వలేదా? సంతోషమయ జీవితానికి ఏది అవసరమో తాము చదివిన చదువు ద్వారా, దాని ద్వారా పొందిన వివేకం ద్వారా తెలుసుకోలేకపోయారా? ఇమామ్ షాఫై(ర) గారి తల్లిలా, జ్ఞానమే ధ్యేయంగా బిడ్డలకు ప్రోత్సాహాన్నిస్తే తమ పిల్లలకు సంతోషమయ జీవితాన్ని ఇచ్చిన వారవుతారు.

ఖుర్'ఆన్ అవతరణ తర్వాత శతాబ్దం లోపునే సగ భూభాగం 'ఇస్లాం' సామ్రాజ్య పరిధిలోకి వచ్చింది. అవతరణకు ముందు చులకన గావించబడిన అరబ్బులు, అత్యున్నత స్థానాలను పొందగలిగారు. సైన్స్ (శాస్త్రవిజ్ఞానం)లో అగ్రగాములయ్యారు. దీనికి కారణం ఏమిటి? ఖుర్'ఆన్ మరియు ముహమ్మద్ (స) వారి బోధనలే. అన్ని రంగాలలో ఇప్పటి ముస్లిములలో ఎక్కువ శాతం వెనుకబడటానికి కారణం వీరంతా ఖుర్'ఆన్ (దైవ గ్రంథానికి) దూరం కావడమే.

ఇండియాలోని ముస్లింలుగా చెలామణి అయ్యేవారిలో చాలామందికి ఖుర్'ఆన్‌లో ఏముందో కూడా తెలియదు. తమకర్థమయ్యే భాషలో అనువదించబడిన ఖుర్'ఆన్‌ను కూడా చదవడానికి ఆసక్తి చూపరు. 'ఇస్లాం' అంటే ఏమిటి? ముస్లిం అంటే ఎవరు? అనే ప్రశ్నలకు వీరిదగ్గర సమాధానాలుండవు.

దాదాపు గత 10 సంవత్సరాలలో ప్రపంచంలో అనూహ్యమైన మార్పులు సంభవించాయి. ఇస్లాంపై అవగాహన పెరుగుతుంది. అన్ని భాషలలోకి ఇస్లామీయ ధర్మం గురించి అనువాదాలు ఊపందు కున్నాయి. వేల సంఖ్యలో ప్రతీ సంవత్సరం 'ఇస్లాం' ధర్మంలోకి ఇతర ధర్మాల నుండి ప్రవేశిస్తున్నారు. ఇస్లాం ధర్మాన్ని ఆచరిస్తూ సంతోషమయ జీవితాన్ని గడుపుతున్నారు.

ఇస్లాం ధర్మం (శాంతి ధర్మం) ప్రత్యేకంగా ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో చెందినది కాదు. మానవులందరి యొక్క ధర్మం. సృష్టికర్త ఈ ధర్మం ద్వారా సమస్త సమస్యలకు సులభమైన ఆచరణీయమైన పరిష్కారాన్ని ముహమ్మద్(స) జీవితం ద్వారా స్పష్టంగా చూపారు. దైవ ధర్మం సంతోషాన్నిస్తుంది. అయితే మనిషి సృష్టించుకున్న ధర్మం వానినుండి సంతోషాన్ని దూరం చేస్తుంది.

**విద్య నభ్యసించడం కూడా 'ఇస్లాం' ధర్మం ప్రకారం ఓ ప్రార్థనే**

మీకు దాహం వేసినపుడు, అది తీర్చుకోవడానికై 'బిస్మిల్లా' అంటూ నీళ్ళు త్రాగడం కూడా ప్రార్థనే. 'హలాల్' ఐన ఏ పనినైనా అల్లాహ్ పేరుతో చేస్తే అది ప్రార్థనే అవుతుంది. విద్యావంతుడైన 'విశ్వాసి', విద్య లేని 'విశ్వాసి' కంటే దైవానికి ఎక్కువ భయపడి ధర్మంగా బ్రతుకుతాడు. కాబట్టి 'బిస్మిల్లా' (అల్లాహ్ పేరుతో) చదువుకునే విద్యార్థులు, జ్ఞానాన్ని మరియు మార్కులనే కాదు, ఇన్షాఅల్లాహ్ పుణ్యాన్ని (సవాబ్‌ని) కూడా పొందుతారని తెలుసుకోవాలి.

## రాబోవు సంచికలో .....

ప్రారంభంలో చెప్పినట్లు, ఈ వ్యాసం పరిచయ వ్యాసం మాత్రమే. రెండవ సంచిక నుండి ప్రస్తుత కాలానికి చెందిన సమస్యలను, వాటికి పరిష్కారాన్ని చూపే హదీస్‌లను మరియు వాటిని ఏ హదీస్ గ్రంథాల నుండి సేకరించామో ఆ పేర్లను, వాటి క్రమసంఖ్యను అరబీ మూలంతో సహా, ఇన్షా అల్లాహ్, అందిస్తాము. సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం మొ॥న హదీస్ గ్రంథాల్లోని చాలా హదీస్‌లను ఇప్పటికే తెలుగులో అనువదించారు. అనువాదకుల సంకల్పం మంచిదే అయినప్పటికిని, అక్కడక్కడ మానవ సహజ పొరపాట్లు చోటుచేసుకున్నాయి. వాటిలో కొన్ని అయితే, ముహమ్మద్(స) వారి శీలాన్ని మరోలా భావించేలా ఉన్నాయి.

ఈ కారణాల రీత్యా, మేము 'సహీహ్ బుఖారీ' హదీస్ గ్రంథాన్ని (9 వాల్యూమ్స్) తెలుగులో అనువదించి, మరో 2 సంవత్సరాలలో అరబీ మూలంతో సహా, ఇన్షా అల్లాహ్, అందించడానికి కృషి చేస్తున్నాము.

**- శాంతిబాట టీమ్**

ప్రవక్త(ﷺ)వారి వైద్యం

❶

హజ్రత్ అబూహురైరా(రజి) కథనం: "**నల్ల జీలకర్రలో చావుకి తప్ప ప్రతి రోగానికీ చికిత్స ఉంది**" అని అల్లాహ్ యొక్క సందేశహరులు చెప్పగా నేను విన్నాను.

Narrated Abu Hurairah(R) : I heard Allah's Messenger(ﷺ) saying, "There is healing in black cumin for all diseases except death".

(**Sahih Bukhari,** Vol.7, Book 76: Medicine, 7th Chapter - black cumin (Nigella seeds))

# తిరిగి గూటికి

ప్రారంభంలో చెప్పుకున్నట్లు, దైవధర్మం అనేది ఏ ఒక్కరి సొత్తో కాదు. ప్రకృతిలాగే ఇది అందరకూ చెందుతుంది. ఈ వాస్తవాన్ని ఆలస్యంగానైనా సరే చాలా మంది తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇస్లాం (శాంతి) ధర్మం ప్రపంచంలో అత్యంత వేగంతో విస్తరిస్తుంది. ఈ ధర్మంపై బురద చల్లడానికి పాశ్చాత్యులు చేస్తున్న కృషి వలన, ఈ ధర్మవ్యాప్తి తగ్గడానికి బదులు దీని వేగం మరింత పెరుగుతూ వస్తుంది. ప్రస్తుతం అమెరికాలో ప్రతీ సంవత్సరం సగటున 20,000 మంది ఇస్లాం ధర్మంలో ప్రవేశిస్తున్నారు. మన దేశంలో, మన రాష్ట్రంలో కూడా ఈ దైవ ధర్మాన్ని చాలామంది తెలుసుకుని, ఈ ధర్మంలో ప్రవేశిస్తున్నారు. ఈ ధర్మాన్ని ఆచరించడం అనేది 'మత మార్పిడి' ఎంత మాత్రం కాదు. దారి తప్పిన సోదరి లేదా సోదరుడు తిరిగి తన పయనించవలసిన దారిని చేరుకోవడం లాంటిది. ఇలా తిరిగి గూటికి చేరుకున్న ఓ సోదరి గురించి గాని, ఓ సోదరుని గురించి గాని ఈ శీర్షికలో పరిచయం చేయబడుతుంది.

ఇస్లాం ధర్మంలో అడుగిడిన వీరిని కొత్త ముస్లింలు లేదా నవముస్లింలు లేదా నౌ ముస్లింలుగా అభిమానంతో తోటి ముస్లిం సోదరసమాజం పిలుస్తుంది. అయితే ఇస్లాం పట్ల అవగాహన లేని కొంతమంది 'ముస్లిం' సోదరులుగాని, విద్వాంసులుగాని ఈ నవముస్లింల పట్ల ప్రవర్తించే తీరు కొంతమేర అభ్యంతరకరంగానూ, ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారి సాంప్రదాయానికి వ్యతిరేకంగానూ ఉంది. ఇస్లాం పట్ల అవగాహన ఉన్నవారు వీరిని ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటున్నారు. దారి తప్పిన తమ సోదరుడు లేదా సోదరి తిరిగి తన గూటికి చేరుకున్నారన్న ఆనందోత్సాహం వారిలో స్పష్టంగా కనిపిస్తుంది.

ఇస్లాం ధర్మాన్ని అవగాహన చేసుకుంటే, ఏ ధర్మానికి చెందినవారైనా సరే, ఇది ఖచ్చితంగా దైవధర్మమనే విషయాన్ని అంగీకరిస్తారు. కాని ఈ ధర్మాన్ని ఆచరించడానికి మనో ధైర్యం కావాలి. దైవ భీతికలవారికి ఇది సునాయాసంగా లభిస్తుంది. కుటుంబానికో, సమాజానికో భయపడటం వల్లనో లేదా ఇతరత్రా కారణాల వల్లనో దైవధర్మానికి చాలామంది దూరంగా ఉన్నారు.

అలాగే కొత్తగా దైవధర్మంలోకి వచ్చిన వారికి చాలా సందేహాలుంటాయి. ఒక్కసారిగా అన్ని పుస్తకాలనూ వారు చదువలేరు. ధర్మావగాహనకు కూడా కొంత సమయం పడుతుంది. అనుభవజ్ఞుల వివరణలు వీరికి చాలా అవసరం. ఇంతకు ముందరి జీవితంలోని కొన్ని అభ్యంతరకరమైన అలవాట్లు నుండి దూరం కావడానికి మరికొందరికి సమయం పడుతుంది. వారు ప్రారంభంలో ఓ ప్రత్యేకావస్థకు గురై ఉంటారు. వారికి ప్రవక్తగారి సాంప్రదాయ ప్రకారం సౌమ్యంగా, సహనంతో అన్ని విషయాలను ఆకళింపు చేసుకొనేలా చేయడం, వారికి తోడుగా ఉండడం మనందరి బాధ్యత.

ఈ శీర్షిక ద్వారా వీలుని బట్టి నవ ముస్లిం సోదరులకు ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని సునాయాసంగా అధిగమించడానికి ఖుర్ఆన్, హదీసుల వెలుగులో పరిష్కారాలను కూడా అందించే ప్రయత్నం జరుగుతుంది.

## ఆమినా అస్సిల్మి

**అరబ్బుల నందరినీ క్రైస్తవులుగా మార్చాలనుకున్న సదరన్ బాప్టిస్ట్ యువతి, ఓ కంప్యూటర్ మిస్టేక్ వలన సత్యధర్మంలోకి అడుగిడి, 32 సంవత్సరాలుగా అమెరికాలోని క్రైస్తవులను ఇస్లాం వైపుకు ఆహ్వానిస్తున్న ఈమె 1975లో అసమాన సామర్థ్యమున్న బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్. అవార్డులను గెలుచుకుంటూ, స్వంత వ్యాపారాన్ని చూసుకునే ఈమె జీవితం ఓ విచిత్రమైన మలుపు తిరిగింది.**

**"నేను ముస్లింనని చెప్పుకోవడానికి సంతోషపడుతున్నాను. ఇస్లాం నా జీవితం. ఇస్లాం నా గుండె చప్పుడు.**
**ఇస్లాం నా రక్తనాళాలలో ప్రవహించే రక్తం. ఇస్లాం నా బలం. ఇస్లాం నా అద్భుతమైన, అందమైన జీవితం.**
**ఇస్లాం లేకుండా నేను లేను. అల్లాహ్ తన చూపుని నా వైపునుండి త్రిప్పితే నేను బ్రతకలేను"**

అని చెప్పిన ఈ సోదరి ఇస్లాంకోసం ఎన్నో త్యాగాలను అల్లాహ్‌పై విశ్వాసంతో సునాయాసంగా చేసి, 16 సంవత్సరాలపాటు ఎన్నో కష్టాలను ఎదుర్కొని, చివరకు తను జీవితంలో కోల్పోయిన దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువైన దానిని సాధించి, తోటి ముస్లింలకు ఓ ప్రియ సోదరైన ఆమినా అస్సిల్మి యొక్క జీవిత కధను ఈనెల అందిస్తున్నాం.

## నేను ముస్లింని కాగలనా! నేను అమెరికన్‌ని మరియు నాది తెల్ల జాతి!

ఆమినా మొదటిసారిగా ముస్లిములను కలిసినప్పుడు, రిక్రియేషన్‌లో ఆమె డిగ్రీ పూర్తికావస్తుంది. డిగ్రీ మొదటి సంవత్సరంలోనే తీసుకోబోయే కోర్సు గురించి ముందుగానే రిజిష్టర్ చేసుకోవచ్చు. ఆ విధంగా రిజిష్టర్ చేసుకుని తన పనులు చూసుకోవడానికని ఓక్లహామా వెళ్ళారు. ఆ వ్యవహారాలు పూర్తికావడానికి అనుకున్నదానికంటే ఎక్కువ సమయం పట్టడం వలన, స్కూలుకి ఆలస్యంగా రావడం జరిగింది. ఇక ఇప్పుడు ఏదైనా ఓ కోర్సుని డ్రాప్ చేసుకోవడానికి అవకాశం లేదు.

మిస్సయిన వర్క్‌ని అందుకోవడంలో ఆమెకి కంగారుపడ వలసిన అవసరం లేదు. క్లాసులో, తన సబ్జక్టులో టాప్ ర్యాంక్‌లో ఉంటూ, ప్రొఫెషనల్స్‌తో కూడా పోటీపడి చాలా అవార్డులు గెలుచుకున్నారు. ఇంత ప్రతిభ ఉన్నప్పటికీ, ఈమె తీవ్రమైన సిగ్గు, బిడియాలతో ఇతరులతో చాలా తక్కువగా మాట్లాడేవారు. ఎవరితోనైనా మాట్లాడటం చాలా అరుదు. బాగా అవసరమైతేనే మాట్లాడేవారు లేదా తెలిసిన వారితోనే మాట్లాడటానికే ఇష్టపడేవారు. ఆమె తీసుకునే క్లాసులు ఎడ్మినిస్ట్రేషన్, సిటీ ప్లానింగ్, పిల్లల ప్రోగ్రామింగ్ మొ॥వి. కాని ఆమె ఎక్కువగా హాయి పొందేది పిల్లలతోనే.

సరే, కథలోకి వెనక్కి వెళితే ......

కంప్యూటర్ ప్రింటవుట్ ఆమెకో షాక్ ఇచ్చింది. ఇంతకీ తాను రిజిష్టర్ చేసుకున్నది ఓ థియేటర్ క్లాస్ (అంటే పొరపాటున, థియేటర్ క్లాసుగా రిజిష్టర్ అయింది). థియేటర్ క్లాసంటే ప్రత్యక్షంగా, వాస్తవ మనుష్యుల ఎదురుగా ప్రదర్శించవలసి ఉంటుంది. క్లాసులో ఓ ప్రశ్నను సహితం అడగలేని ఆమె, ప్రజలెదురుగా స్టేజీ మీదికెళ్లడానికి భయపడింది.

ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఆమె భర్త, ఆమె సమస్యను క్లాస్ టీచర్‌కు వివరించమని సలహా ఇచ్చారు. ఈ విషయం నుండి ఆమెను బయటపడేలా చేయడానికి టీచర్ ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చింది. కాబట్టి క్లాసుకు వెళ్లారు. అయితే ఆమెకి 2వ షాక్ ఏమిటంటే, క్లాసు పూర్తిగా అరబ్బులతో నిండి ఉండటమే. ఎప్పుడూ అరబ్బులను ప్రత్యక్షంగా చూడని ఆమెకు క్లాసులో ఓ సమూహమే కనిపించేసరికి, వారిపై తనకుండే ద్వేషం, దురభిప్రాయాల వలన, క్లాసులో కూర్చోకుండా ఇంటికి వెళ్ళిపోయింది. ఆమె చెప్పారు "ఈ సందర్భంలో మీరు ఓ విషయాన్ని తెలుసుకోవాలి. నేను లెదర్ హాట్ ప్యాంట్ వేసుకుని, పై భాగాన తాళ్ళతో కట్టుకునే టాప్‌ను ధరించి, చేతులలో 'మందు' గ్లాసుతో ఉన్న నాలాంటి మహిళకు, (నా మనస్సుకు నా కంటే ఆ) అరబ్బులే చెడ్డవారిగా అనిపించారు."

ఇక క్లాసుకు, వెనక్కి వెళ్ళే ప్రసక్తి లేదని ఆమె తన భర్తతో చెప్పినప్పుడు, ఆయన తన సహజ ప్రశాంత ధోరణిలోనే స్పందించారు. ప్రతీదానికి దైవం ఏదో ఓ కారణాన్ని ఉంచుతారనే విషయాన్ని భర్తకు ఎప్పుడూ ఈమె చెబుతూ ఉండేది. ఆ విషయాన్నే ఆమెకు గుర్తు చేసి, చివరి నిర్ణయం తీసుకునే ముందు, కొంత సమయం తీసుకుని, బాగా ఆలోచించుకోమని చెప్పారు. అంతేకాకుండా, ఆమెకున్న స్కాలర్ అవార్డ్ వలన ట్యూషన్ ఫీజు కట్టవలసిన అవసరం లేదు. అది నిలబెట్టు కోవాలంటే క్లాసుకెళ్ళడం తప్పదు మరి.

ఆ తర్వాత రెండు రోజులు ఏదైనా మార్గం చూపించమని దైవాన్ని ప్రార్థించింది. నరకాగ్ని నుండి ఈ బుద్ధిహీనుల్ని (అప్పటి ఆమె ఉద్దేశంలో అరబ్బులని) రక్షించడానికే దైవం ఆమెను ఈ క్లాసులో ఉంచడం జరిగిందని, తనకు తానే సర్ది చెప్పుకుని తిరిగి రెండు రోజులకు క్లాసుకు వెళ్ళింది.

క్లాసులో, జీసెస్‌ను వారి వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించక పోతే, వారు తమ పరలోక జీవితమంతా నరకాగ్నిలోనే కాలుతుంటారని ఆమె వివరించి చెప్పినా సరే, వారు మాత్రం చాలా మర్యాద చూపారే గాని, క్రైస్తవాన్ని స్వీకరించలేదు. తరువాత జీసెస్ వారిని ఎలా ప్రేమించాడో, వారి పాపాలనుండి కాపాడటానికి శిలువపై ఎలా మరణించాడో వివరిస్తూ, వారు మనస్ఫూర్తిగా అంగీకరించాలని చెప్పినా, తిరిగి వారు మర్యాద చూపారేకాని ఇంకనూ క్రైస్తవాన్ని స్వీకరించలేదు. కాబట్టి వారి స్వంత గ్రంథాన్ని చదివి, దాని ద్వారానే 'ఇస్లాం వాస్తవ ధర్మం' కాదని మరియు ముహమ్మద్ (స) 'వాస్తవ దైవం' కాదని వారికి నిరూపించాలనే నిర్ణయానికొచ్చింది. (క్రైస్తవులు, వారి ప్రవక్త 'ఈసా'(అ)ను దైవంగా పూజిస్తారు కాబట్టి ముస్లిములు కూడా ముహమ్మద్ (స) వారిని దైవంగా పూజిస్తారని అప్పట్లో ఆమె భావించేవారు).

విద్యార్థులలో ఒకతను ఆమెకు ఒక ఖుర్'ఆన్ ప్రతిని, ఇస్లాం గురించి తెలియజేసే మరో పుస్తకాన్ని ఇచ్చాడు. ఆమె పరిశోధనను మొదలు పెట్టారు. తనకవసరమైన ఆధారం చాలా తొందరగా దొరుకుతుందనే నమ్మకంతోనే, ఆమె ఖుర్'ఆన్‌ను, రెండవ పుస్తకంతో పాటుగా, 15 ఇతర పుస్తకాలను మరియు సహీ ముస్లిం హదీసులను చదివాక, మరలా ఖుర్'ఆన్ గ్రంథాన్ని చదవడం ప్రారంభించారు. అయితే అరబ్బుల నందరినీ క్రైస్తవులుగా మార్చాలనే పట్టుదల మాత్రం ఆమెలో అలాగే ఉంది. ఆమె చదువు మరో సంవత్సరమున్నర కొనసాగింది.

ఈ సమయంలో, ఆమెకు భర్తతో సమస్యలు మొదలయ్యాయి. ఇస్లాం అధ్యయనం వలన ఆమెకు తెలియకుండానే ఆమెలో వస్తున్న చిన్న మార్పే ఆయనని బాధించగలిగింది. వీరిద్దరూ ప్రతీ శుక్రవారం మరియు శనివారం బార్‌కి లేదా పార్టీలకి వెళ్ళేవారు. ఇంతకు ముందరిలాగ బార్‌కి వెళ్ళే కోరిక అప్పుడు ఆమెలో లేదు. ఆమె చాలా నిరాడంబరంగా మారింది. ఆమెకు తెలియకుండానే, ఆయన మనస్సుకు దూరం అవుతూవుంది. తన భార్యలో వస్తున్న మార్పుని అతను మరోలా అర్థం చేసుకుని, ఆమె ఎవరితోనో సంబంధం పెట్టుకుందేమోనన్న ధృడమైన అనుమానంతో, ఆమెను బయటికి వెళ్ళగొట్టాడు. పిల్లలతో పాటు ఓ అపార్ట్‌మెంట్‌లోకి మారింది. కాని ముస్లింలను క్రైస్తవులుగా మార్చాలనే కృషి, పట్టుదల ఆమెలో అలాగే ఉన్నాయి.

ఆమె చెప్పిన వర్ణన ప్రకారం, ఒక రోజు తెల్లటి పొడవైన నైట్‌గౌన్ లాంటిది ధరించి, తలపై ఎరుపు, తెలుపు గడులున్న టేబుల్ క్లాత్ లాంటిది ధరించిన ఓ వ్యక్తి ఆమె తలుపు తట్టాడు. ఆయనతో పాటు మరో ముగ్గురు పైజమాలు ధరించిన వారున్నారు (వారి సాంప్రదాయ దుస్తుల్ని చూడటం ఆమెకి అదే మొదటిసారి). రాత్రి వేసుకునే దుస్తులు లాంటి బట్టలతో కనిపిస్తున్న మగవాళ్లని చూశాక, తనకి చాలా కోపం వచ్చింది. 'నన్ను ఎలాంటి ఆడదాన్ననుకుంటున్నారు వీళ్లు? వారికి పౌరుషం, హుందాతనం లేవా? అని లోపల అనుకుంటుండగా, ఆమె షాక్‌ను అర్థం చేసుకున్న, టేబుల్ క్లాత్‌ను

ధరించిన వ్యక్తే ముందుగా మాట్లాడాడు. ఆమె ముస్లిం కావాలని కోరుకుంటుందనే విషయం తనకు తెలిసిందని చెప్పాడు. తను ముస్లిం కావాలని కోరుకోవడం లేదని, తనొక క్రిస్టియన్‌నని చెప్పారామె. అయినప్పటికిని, వారికి సమయముంటే, ఇస్లాంపై తను కొన్ని ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నట్లు కూడా తెలియ జేశారామె.

ఆతని పేరు అబ్దుల్ అల్-షేఖ్. ఆమెతో చర్చించడానికి వీలు చేసుకున్నాడు. అతనిలోని సహనాన్ని ఆమె గుర్తించింది. ప్రతీ ప్రశ్నను ఆమెతో చర్చించాడు. ఆమె ఎప్పుడూ మూర్ఖంగా ఫీలయ్యేలా గాని, ఆమె అడిగిన ప్రశ్న బుద్ధిహీనమైనదని గాని ఎప్పుడూ చెప్పలేదు. 'ఆరాధ్యుడు ఒక్కడే' అని నమ్ముతున్నావా?' అని అడిగాడు. ఆమె 'ఔను' అని సమాధానమిచ్చారు. తరువాత 'ముహమ్మద్(స) దైవ సందేశహరుడు అని నమ్ముతున్నావా?' అని అడిగాడు. మరలా తను 'ఔను' అని సమాధానమిచ్చారు. ఆమె అప్పటికే ముస్లిం అయిపోయినట్లు ఆయన తేల్చి చెప్పేసారు.

తను ఇస్లాం అర్థం చేసుకోవడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నానని, తను క్రిస్టియన్ నని వాదించారు. (అయితే ఆమెలో ఆలోచన మొదలైంది - 'నేను ముస్లింని కాగలనా? నేను ఓ అమెరికన్‌ని మరియు నాది తెల్లజాతి! నా భర్త ఏమంటాడు? నేను ముస్లింనైతే, నా భర్తకు విడాకులివ్వవలసి వస్తుందే, అయ్యో! నా కుటుంబం నాశనమౌతుంది')

వారు మాట్లాడుకుంటూనే ఉన్నారు. తరువాత 'జ్ఞానాన్ని సంపాదించడం మరియు ఆధ్యాత్మికతను అర్థం చేసుకోవడ మనేది నిచ్చెన ఎక్కుతున్నంత స్వల్పమైనదని, నిచ్చెన ఎక్కేటప్పుడు, నిచ్చెన అడ్డుకర్రలు కొన్నింటిని దాటాలని ప్రయత్నించినప్పుడు, పడిపోయే ప్రమాదముంది.

'షహదా' (అంటే దేవుడు ఒక్కడే అని, ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క సందేశహరుడు అని ప్రకటించడం) కేవలం నిచ్చెన పైన వేసే మొదటి అడుగు మాత్రమేనని' ఆయన వివరించారు.

తరువాత ఆ మధ్యాహ్నమే (తేది మే 21, 1977) అసర్ నమాజ్ సమయంలో, ఆమె 'షహదా' పలికారు. అయినప్పటికిని ఆ సమయానికి కొన్ని విషయాలను ఆమె ఇంకనూ అంగీకరించే స్థితిలో లేరు. మనస్సులో ఒకటి పెట్టుకుని, బయటికి మరొటి చెప్పే తత్వం ఆమెది కాకపోవడం వలన, ఆమె బహిరంగంగానే ఆ 'షహదా'తో పాటుగా (హక్కుల) పరిత్యాగాన్ని కూడా కలపడం జరిగింది. "నేను, ఆరాధ్యుడు ఒక్కడే అని, ముహమ్మద్ (స) దైవం యొక్క సందేశహరుడని సాక్ష్యమిస్తున్నాను. కాని, నేను నా జుట్టును ఎప్పుడూ కప్పుకోను (అంటే హిజాబ్ లేదా బురఖా ధరించడం ఆమెకి అప్పటికి ఇష్టం లేదు). అలాగే నా భర్త మరో భార్యను పెళ్లి చేసుకుంటే, నేను అతనిని సంసారానికి పనికిరాకుండా చేసేస్తాను''.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మిగిలిన సోదరులతో, ఆమెకిష్టం లేని ఆ రెండు విషయాల ప్రసక్తిని ఆమె ముందెన్నడూ తేవద్దని చెప్పారన్న విషయం ఆమెకి తరువాత తెలిసింది. ఆమె సరిగ్గానే అర్థం చేసుకుంటున్నట్లు అతను చెప్పేవాడు.

ఆధ్యాత్మిక జ్ఞానానికి మరియు దైవసాన్నిహిత్యానికి 'షహదా' పలకడం వాస్తవానికి నిచ్చెనపై ధృడంగా కాలు మోపడం లాంటిది. కాని అది చాలా నెమ్మదిగా జరిగే ఆరోహణ మాత్రమేనని వివరించాడు. అబ్దుల్ అజీజ్ రావడం మరియు ఆమె ప్రశ్నలకు సమాధానాలివ్వడం కొనసాగుతూనే ఉంది.

''అబ్దుల్ అజీజ్ యొక్క సహనానికి, ఓర్పుకి అల్లాహ్ మంచి ప్రతిఫలాన్నిచ్చుగాక! అతను నన్నెప్పుడూ ఆదేశించలేదు. నా ప్రశ్న బుద్ధిహీనంగా లేదా మూర్ఖంగా ఉందని ఎప్పుడూ చెప్పలేదు. అతను నా యొక్క ప్రతీ ప్రశ్నను హుందాగా చర్చించాడు. ఎప్పుడూ అడుగక పోవడమే మూర్ఖమైన ప్రశ్న అని వివరించాడు. మ్‌మ్...... నా బామ్మ కూడా అదే చెబుతుండేది. అల్లాహ్ జ్ఞానాన్ని అన్వేషించ మన్నారని, ప్రశ్నలనేవి అన్వేషణలోని ఓ సాధన మార్గమేనని వివరించాడాయన. అతను ఏదైనా వివరించినప్పుడు, అది ఎలా ఉండేదంటే గులాబీ పువ్వు యొక్క రేకులు ఒకదాని తర్వాత మరొకటిగా తన పూర్తి ఘనతను చేరేవరకూ విచ్చుకోవడం చూస్తున్నట్లుగా ఉండేది. ఏదైనా విషయాన్ని నేను అంగీకరించడం లేదని చెప్పినప్పుడు, నేను ఓ పాయింట్ వరకూ కరెక్టేనని ఎప్పుడూ చెప్తుండేవారు. పూర్తిగా అర్థం కావడానికి వేర్వేరు దిశల నుండి ఆ విషయాన్ని ఎంత లోతుగా అధ్యయనం చేయాలో తెలిపేవారు''. అల్‌హమ్దులిల్లాహ్ (పొగడ్తలన్నీ అల్లాహ్ కొరకే!)

సంవత్సరాలు గడుస్తున్నాయి. చాలామంది టీచర్స్‌ని చూశారామె. ప్రతీ ఒక్కరులోనూ ఓ ప్రత్యేకత, ఓ విభిన్నత కనిపించింది. జ్ఞానాన్ని పొందడంలో వీరు చేసిన సహాయానికి వారిపై ఆమెకెంతో కృతజ్ఞతా భావం ఉంది. ఆమె ఎదిగేలా, ఇస్లాంను మరింత ప్రేమించేలా చేశారు. ఇస్లాం యొక్క జ్ఞానం ఆమెలో పెరిగేకొద్దీ, ఆమెలోని మార్పులు చాలా ప్రస్ఫుటం కాసాగాయి. మొదటి సంవత్సరంలోనే హిజాబ్‌ను ధరించింది. ఆమె ఎప్పుడు హిజాబ్ ధరించిందో ఆమెకే తెలియదని చెప్పారామె. ఆమెలో పెరుగుతున్న ఇస్లామీయ జ్ఞానం మరియు అవగాహనం సహజంగానే ఆమెను హిజాబ్ ధరించేలా చేసాయి. ఇంతకు ముందు 'షహదా' సమయంలో వ్యతిరేకించిన 'బహుభార్యాత్వాన్ని' సయితం ఆమె ఇప్పుడు సమర్ధించడం ప్రారంభించింది. అల్లాహ్ బహు భార్యాత్వానికి అవకాశమిచ్చారు అంటే, అందులో ఏదో మంచి ఉంటుందని ఆమె గ్రహించగలిగింది.

> **"(ఓ ప్రవక్తా!) మహోన్నతుడైన నీ ప్రభువు నామాన్ని కొనియాడు, ఆయన (విశ్వాన్ని) సృష్టించాడు, సమమైన తూకాన్ని నెలకొల్పాడు, జాతకం నిర్ణయించాడు, ఆపై, మార్గం చూపించాడు, వృక్ష జాతులను పుట్టించాడు, తిరిగి వాటిని నల్లని చెత్తాచెదారంగా మార్చాడు. మేము నిన్ను చదివిస్తాము, ఆ తరువాత నీవు మరచిపోవు అల్లాహ్ కోరినదాన్ని తప్ప, ఆయనకు బహిరంగ మయినవీ తెలుసు, గోప్యమయినవీ తెలుసు. మేము నీకు సులభమైన మార్గంలో ఉండే సౌకర్యాన్ని కలుగుజేస్తున్నాము, కనుక నీవు హితబోధ చేస్తూ ఉండు, హితబోధ గనక లాభదాయకమయితే." (దివ్య ఖుర్'ఆన్ 87:1-8)**

"నేను ప్రారంభంలో ఇస్లాంని అధ్యయనం చేయడం ప్రారంభించినపుడు, వ్యక్తిగత జీవితంలో నాకు అవసరమైన వాటిని కనుగొంటానని అప్పటికి అనుకోలేదు. ఇస్లాం నా జీవితాన్ని మారుస్తుందన్న విషయం కూడా నేను అనుకోలేదు. నేను చివరికి ఇస్లాం వలన ప్రశాంతతను పొందుతానని, ప్రేమా సంతోషాల వెల్లువతో జీవిస్తాననే విషయాన్ని, ఎవరూ కూడా అప్పట్లో నన్ను నమ్మించి ఉండగలిగే వారు కాదేమో!

ఈ గ్రంథం ఒకే ఒక్క ఆరాధ్యుడు గురించి, విశ్వ సృష్టికర్త గురించి చెబుతుంది. ఆయన సుందర మార్గంలో ఈ విశ్వాన్ని ఎలా ఏర్పరిచారో వర్ణిస్తుంది. ఈ అద్భుత ఖుర్'ఆన్ (అన్ని ప్రశ్నలకూ) సమాధానాలను కలిగి ఉంది. అల్లాహ్ ప్రేమించేవాడు. అల్లాహ్‌యే శాంతికి మూలం! అల్లాహ్‌యే రక్షకుడు! అల్లాహ్‌యే క్షమించువాడు! అల్లాహ్‌యే సమకూర్చేవాడు! అల్లాహ్‌యే ఆదుకునేవాడు! అల్లాహ్‌యే దయ గలవాడు! అల్లాహ్‌యే స్పందించేవాడు (సమాధాన మిచ్చేవాడు)! అల్లాహ్‌యే రక్షించే స్నేహితుడు! అల్లాహ్‌యే విస్తరింపజేసేవాడు!''

**"(ఓ ప్రవక్తా!) మేము నీ హృదయాన్ని నీ కొరకు తెరవలేదా? నీ నడుమును విరిచేస్తూవుండిన ఒక పెద్ద భారాన్ని నీపై నుండి దించివేశాము, నీ కొరకు నీ పేరు ప్రఖ్యాతుల్ని ఇనుమడింప జేశాము. కనుక కష్టాలతో పాటు తప్పనిసరిగా సుఖాలు కూడా ఉన్నాయి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కష్టాలతో పాటు తప్పనిసరిగా సుఖాలు కూడా ఉన్నాయి."**
**(దివ్య ఖుర్'ఆన్ 94:1-6)**

**ఉనికికి సంబంధించిన అన్ని విషయాలను ఖుర్'ఆన్ వివరిస్తుంది. విజయం సాధించడానికి స్పష్టమైన మార్గాన్ని చూపుతుంది. మానవజీవనం కోసం ఓ మాన్యువల్ (నిర్దేశక గ్రంథమే) ఖుర్'ఆన్.**

ఇస్లాం తన జీవితాన్ని ఎలా మార్చిందో ఆమె మాటలలోనే తెలుసుకుందాం.

''మనం చీకట్లో గనుక ఒకసారి జీవించినట్లయితే, మనం కాంతిని ఎంత ఎక్కువగా ప్రేమిస్తామో ......

నేను మొదట ఇస్లాంని స్వీకరించినప్పుడు, వాస్తవంగా ఇది నా జీవితంపై చాలా ఎక్కువ ప్రభావాన్ని చూపుతుందని నేను అనుకోలేదు. ఇస్లాం నా జీవితంపై తగిన ప్రభావాన్ని చూపడమే కాదు, నన్ను పూర్తిగా మార్చివేసింది. నా భర్త నేను పరస్పరం గాఢంగా ప్రేమించుకున్నాం. ఆ ప్రేమ ఇప్పటికీ ఉంది. అయినప్పటికిని, నేను ఇస్లాం అధ్యయనాన్ని ప్రారంభించినపుడు మా మధ్య ఇబ్బందులు మొదలయ్యాయి. నాలోని మార్పులను నా భర్త చూస్తున్నాడు గాని, నాలో ఏం జరుగుతుందో ఆయన అర్థం చేసుకోలేదు. నేను సయితం నన్ను అర్థం చేసుకోలేకపోయాను. నేను మారుతున్నాననే విషయాన్ని సయితం నేను తెలుసుకోలేకపోయాను. నాలో ఇలాంటి మార్పును తేగలిగేది మరో పురుషుడే అయ్యుంటాడని నా భర్త ఓ నిర్ణయానికి వచ్చాడు. నాకే అర్థం కాని నాలోని మార్పుకు ఏమి కారణమై ఉంటుందో అర్థం చేసుకోవడానికి ఆయనకి మరో మార్గం లేకుండా పోయింది.''

ఓ స్త్రీ దైవ ధర్మం వలన మార్పు చెందుతుంటే, ఆ ధర్మాన్ని మరో మగవాడుగా భావించడం జరిగింది. ఆ మరో మగవాడిని కనుగొనడానికి ఆమె భర్తకు సాధ్యం కాలేదు. కాని భర్త అనుమానం ప్రకారం ఆ మరో వ్యక్తి ఉండి ఉండాలి. అంతే. ఓ నిరాశావహమైన విడాకుల ద్వారా వారి వివాహబంధం ముగిసింది. సాంప్రదాయంకాని మతం, ఆమె పిల్లల అభివృద్ధికి హానికరమని న్యాయస్థానం నిర్ణయించింది. కాబట్టి పిల్లలను ఆమె సంరక్షణ నుండి తొలగించారు.

విడాకుల సమయంలో ఆమెకు ఓ అవకాశాన్నిచ్చారు. అది ఏమిటంటే, ఆమె ఇస్లాంని వదిలేస్తే, పిల్లలు ఆమె సంరక్షణలో ఉంటారు. ఆమెకు ఇస్లాం కావాలంటే పిల్లలను వదిలెయ్యాలి. ఎంతో అమానుషమైన ఛాయిస్. ఏ మాతృమూర్తికైనా ఇది సాధ్యం కాని ఎంపిక.

''నేను అల్లాహ్ లేడని చాటలేను. అప్పుడే కాదు, ఎప్పుడూ కూడా. ఇంతకు ముందెన్నడూ ప్రార్థించని విధంగా నేను ప్రార్థించాను. 30 నిమిషాల అనంతరం, అల్లాహ్ చేతులలో తప్ప నా పిల్లలకు సురక్షిత ప్రదేశం మరోటి లేదని గ్రహించాను. ఒకవేళ నేను అల్లాహ్ లేడని చాటితే, అల్లాహ్ యొక్క అద్భుతాలను భవిష్యత్తులో నా పిల్లలకు చూపే మార్గం లేకుండా పోతుంది. నేను కోర్టుకు చెప్పాను - నా పిల్లలను అల్లాహ్ చేతులలో వదులుతున్నానని. ఇది ఎంత మాత్రం నా పిల్లలను తిరస్కరించడం కాదు.''

పిల్లలు లేకుండా జీవితం గడపడం ఎంత కష్టమో గ్రహిస్తూనే, ఆమె కోర్టును వదిలారు. ''నేను చేసిన పని సరైనదని నాకు తెలిసినప్పటికీ, నా హృదయం తీవ్రంగా గాయపడింది''. నేను ఆయతుల్ కుర్సీలో ఓదార్పును పొందాను.

**అల్లాహ్ - ఆయన తప్ప ఆరాధ్యదైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. ఆయన నిదురపోడు, ఆయనకు కునుకూ రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనదే. ఆయన సమ్ముఖంలో ఆయన అనుమతి లేకుండా సిఫారసు చెయ్యగలవాడెవ్వడు? ప్రజల ముందు ఉన్నదానినీ ఆయన ఎరుగును. వారికి గుప్తంగా ఉన్నదీ ఆయనకు తెలుసు. ఆయన స్వయంగా తెలియజెయ్యాలని అభిలషిస్తే తప్ప ఆయన జ్ఞానములోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోకి రాదు. ఆయన పీఠం ఆకాశాలనూ, భూమినీ పరివేష్టించి ఉంది. వాటి సంరక్షణ ఆయనకు ఎంతమాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికుడు, సర్వోత్తముడూను.**

**(దివ్య ఖుర్'ఆన్ 2:255)**

ఇదే ఆమెకు అల్లాహ్ యొక్క (99) విశేషణ పదాలను గ్రహించేలా మరియు ప్రతీ పదంలో ఉన్న సౌందర్యాన్ని కనుగొనేలా చేసింది.

పిల్లల సంరక్షణ బాధ్యతను ఆమె భర్తకు అప్పగించారు. ఆమినా అస్సిల్మి ఈ కేసును వదిలేయలేదు. తిరిగి పోరాడారు. ఈ కేసును మీడియా దృష్టికి తీసుకెళ్లారు. పిల్లల సంరక్షణను ఆమె మరలా పొందలేక పోయినప్పటికినీ, అమెరికాలోని 'కాలరెడో' చట్టంలో మార్పు చేశారు. దాని ప్రకారం ఎవరి పిల్లల సంరక్షణను అయినా సరే, వారి మతాన్ని బట్టి ఖండించే వీలు ఎవరికీ లేదు.

ఆమె ఎదుర్కొన్న కష్టాలు - పిల్లల సంరక్షణ మరియు విడాకుల విషయాలకి సంబంధించి మాత్రమే కాదు. కుటుంబంలోని మిగిలినవారు కూడా ఆమె ఎంపికను సమ్మతించలేదు. ఆమెనందరూ తిరస్కరించారు.

''మా అమ్మ నమ్మకమేమంటే, ఇది ఓ దశమాత్రమేనని, నేను దాని నుండి బయటపడతానని. మానసిక వైద్య నిపుణురాలైన నా సోదరి - నా మానసిక

ఆరోగ్యం దెబ్బతిందని, హాస్పత్రిలో చేర్పించాల్సిందేననే అభిప్రాయానికొచ్చింది. నా తండ్రి అయితే నన్ను నరకంలో లోతుగా పడవేయకముందే నన్ను చంపాలనుకున్నాడు.''

స్నేహితులు మొదటి సంవత్సరంలోనే ఆమె నుండి దూరమయ్యారు. బార్లకు, పార్టీలకు వెళ్లే కోరిక లేదు. ఓ బాయ్‌ఫ్రెండ్‌ని వెతుక్కునే ఇంటరెస్ట్ లేదు. ఆమె ఎప్పుడూ చేసే పని - ఖుర్'ఆన్‌ని చదవడం, ఇస్లాం గురించి మాట్లాడటమే.

ఇస్లాం ఎంత అందమైనదో వారికి అర్థమయ్యేలా చెప్పేటంత జ్ఞానం ఇంకనూ పొందవలసి ఉందని ఆ రోజుల్లో  ఆమె అభిప్రాయపడేది. బ్రాడ్‌కాస్టింగ్ ఫీల్డులో ట్రెండ్ సెట్టర్‌గా, మనీ మేకర్‌గా గుర్తించబడి, దాదాపు ప్రతీ అవార్డును గెలుచుకున్న ఆమెను, హిజాబ్ ధరించిన రోజే ఉద్యోగం నుండి తీసివేసారు. కుటుంబాన్ని, స్నేహితుల్ని, ఉద్యోగాన్ని పోగొట్టుకుని ఒంటరి మహిళగా మిగిలినా, ఆమె మనోధైర్యం కించిత్తు కూడా చెక్కు చెదరలేదు.

హిజాబ్ ధరించిన ఈమె బ్యాంక్‌లో ఓసారి చెక్ మార్చాలని ప్రయత్నిస్తుండగా, సెక్యూరిటీ గార్డు గన్‌తీసి, ఈమె ఏదైనా అనుమానాస్పదంగా కదిలితే కాల్చడానికి రెడీ అయ్యాడట.

ఇస్లాంని అంగీకరించడం ద్వారా, ఆమె మారిన వ్యక్తిగా, ఓ ఉత్తమ వ్యక్తిగా గుర్తింపబడింది. ఆమె మేనరిజాన్ని, ఆమెలో అంతగా మార్పుకు కారణమైన ఆమె విశ్వాసాన్ని గమనించిన ఆమె బంధువులు, కుటుంబ సభ్యులు, ఆమె చుట్టూ ఉన్నవారు ఆమెను ప్రశంసించడం ప్రారంభించారు. మొదట్లో ఆమె కుటుంబం తిరస్కరించినప్పటికినీ, ఆమె మాత్రం వారితో సంబంధంలోనే ఉంటూ, గౌరవంతో, అణుకువతో వారితో మాట్లాడుతుండేది. (ఖుర్'ఆన్ ముస్లిములను ఆదేశించిన విధంగా)  వివిధ ప్రత్యేక సందర్భాలలో తన తల్లిదండ్రులకు కార్డులు పంపుతూ ఉండేది. ఆ కార్డు దిగువన, ఖుర్'ఆన్ నుండి గాని హదీసుల నుండి గాని జ్ఞానానికి సంబంధించిన సుందరమైన పదాలతో కూడిన వాక్యాలను వ్రాస్తూ ఉండేది. అయితే ఆ వాక్యాలను తాను ఎక్కడి నుండి గ్రహించింది వ్రాసేది కాదు. ఇది ఆమె కుటుంబ సభ్యులపై మంచి ప్రభావాన్ని చూపింది.

ఆమె కుటుంబ సభ్యులలో మొదట ఇస్లాం స్వీకరించినవారు - ఆమె బామ్మ. ఆమె వయస్సు 100 సం॥లు దాటింది. ఆమె బామ్మ ఇస్లాం స్వీకరించిన కొన్నాళ్లకే మరణించింది.

''ఆమె 'షహదా' ప్రకటించిన రోజే, ఆమె పాపాలన్నీ తుడిచి వేయబడ్డాయి, ఆమె మంచి పనులు భద్రంగా ఉన్నాయి. ఇస్లాం స్వీకరించిన తర్వాత చాలా తొందరగానే ఆమె చనిపోవడం ద్వారా, ఆమె పుస్తకం మంచివైపు ఒరుగుతుందని గ్రహించాను. ఆ విషయమే నాలో ఆనందాన్ని నింపింది''.

ఆ తరువాత ముస్లింగా మారినది ఆమె తండ్రి. ఆమినా అస్సిల్మి ముస్లింగా మారిందని తెలియగానే ఆమెను చంపుతానన్న తండ్రే ఈయన. ఈ సంఘటన మీకు ప్రవక్తగారి ముఖ్య అనుచరులైన ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వృత్తాంతాన్ని జ్ఞాపకం తెప్పిస్తుందని అనుకుంటున్నాను. ఈయన ఇస్లాం స్వీకరించకముందు, తన సోదరి ఇస్లాం స్వీకరించిందని తెలియగానే, బహిరంగంగా కత్తి తీసుకుని వెళ్ళడం జరిగింది. కాని ఖుర్'ఆన్‌లోని కొన్ని వాక్యాలను తన సోదరి ఇంటిలో చదివాక, ఆయన ఇస్లాం ధర్మం సత్యమని తెలుసుకున్నారు. ఆయన తిన్నగా ముహమ్మద్ (స) వారి దగ్గరికెళ్లి ఇస్లాంను స్వీకరించారు.

సోదరి అస్సిల్మి ఇస్లాం తీసుకున్న 2 సంవత్సరాలకి, ఆమె తల్లి పిలిచి, ఆమె విశ్వాసాన్ని అభినందించింది. అంతే కాకుండా ఆ విశ్వాసంతోనే ఉండాలని ఆశించింది. మరో రెండు సంవత్సరాల తర్వాత, ఆమె మరలా పిలిచి, ముస్లింగా మారాలంటే ఏది అవసరమని అడిగారు. 'ఆరాధ్యుడు ఒక్కడే అని, ముహమ్మద్ (స) ఆయన సందేశహరుడు' అని నమ్మవలసి ఉంటుందని అస్సిల్మి సమాధానం చెప్పారు. ఆ సమాధానం విన్న ఆమె తల్లి : 'ఏ తెలివి తక్కువ వారికైనా అది తెలుసు. కాని నీవు చేయవలసిందేమిటి' అని మరలా అడిగారు. అప్పుడు అస్సిల్మి సమాధానమిచ్చారు - 'నీవు నేను చెప్పిన ఆ విషయాన్ని అంగీకరించినట్లయితే నీవు అప్పటికే ముస్లిం అయిపోయినట్లే!'

'సరే ... బాగానే ఉంది.  కాని మనం ఈ విషయాన్ని మీ నాన్నగార్కి అప్పుడే చెప్పవద్దు' అని అన్నారు.

కాని అప్పటికే అస్సిల్మి నాన్నగారు, ఇటువంటి సంభాషణతోనే కూతురు దగ్గర ఇస్లాంని స్వీకరించారు. ఈ విధంగా తల్లిదండ్రులిద్దరూ సంవత్సరాలుగా ముస్లిములుగా కలిసి జీవిస్తున్నప్పటికీ, ఒకరు ముస్లిం అని మరొకరికి తెలియదు. అస్సిల్మి గారిని హాస్పత్రిలో చేర్పించాలన్న ఆమె సోదరి - **'నాకు తెలిసిన వాళ్లలో నీవు మాత్రమే స్వేచ్ఛ పొందిన మహిళవు'** అంటూ ప్రశంసించింది. తన సోదరి నుండి అందుకున్న ఈ ప్రశంసే ఆమె అంతవరకూ అందుకున్న ప్రశంసల్లో చాలా గొప్పది.

అస్సిల్మి కుమారుడు పెరిగి పెద్దవాడయ్యాడు. 21 సంవత్సరాలు నిండాయి. అమ్మకు ఫోన్ చేసి తనుకూడా 'ముస్లిం' కావాలను కుంటున్నానని చెప్పాడు.

విడాకులు తీసుకున్న 16 సంవత్సరాల అనంతరం, ఆమె మాజీ భర్త ఇస్లాంను స్వీకరించారు. తన కూతురు కూడా అమ్మ ఆచరిస్తున్న ధర్మాన్నే కోరుకుంటుందని, అలాగే తన మాజీ భార్యను గత 16 సంవత్సరాలుగా గమనిస్తూనే ఉన్నానని అతను చెప్పిన విషయాన్ని అస్సిల్మికి బ్రదర్ ఖైజర్ ఇమామ్ తెలియజేశాడు. అది విన్న అస్సిల్మికి చాలా సంతోషం కలిగింది. మాజీ భర్త ఆమె దగ్గరకొచ్చి ఆమె విషయంలో తాను చేసినదానికి క్షమించమని కోరాడు. అతను నైస్ జంటిల్‌మేన్. అస్సిల్మి అతనిని ఏనాడో క్షమించింది.

అల్లాహ్ (సుబహానహూ వ త'ఆలా) కోసం అస్సిల్మి చేసిన త్యాగం ఎనలేనిది. అందుకు ప్రతిఫలంగా, అల్లాహుతాలా ఆమెపై అపారమైన కరుణను కురిపించాడు. ఒకప్పుడు ఇస్లాం వలన ఆమె స్నేహితులను కోల్పోగా, ఇప్పుడామెను ప్రేమించేవారు ఎంతో మంది ఉన్నారు. అల్లాహ్ యొక్క బ్లెస్సింగ్స్ ఎలా ఉన్నాయంటే, ఆమె ఎక్కడికి వెళ్ళినా, ఇస్లాం యొక్క సౌందర్యం ప్రజలను తాకేలా చేసి, వారు నిజధర్మాన్ని అంగీకరించేలా చేశాయి. ముస్లిములే కాకుండా ముస్లిమేతరులు కూడా సలహా సంప్రదింపుల కోసం ఆమె దగ్గరికి వస్తూనే ఉన్నారు.

'హిజాబ్'ను ధరించడం వలన ఆమె ఉద్యోగం పోగా , ఇప్పుడామె ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ముస్లిమ్ వుమెన్'కి అధ్యక్షురాలు. అమెరికాలో దేశవ్యాప్తంగా ఎన్నో ఉపన్యాసాలిచ్చారు. అలాగే ఈమె ప్రసంగం

కోసం డిమాండ్ కూడా చాలా ఎక్కువే. అమెరికా సంయుక్త రాష్ట్రాల తపాలా సంస్థ వారు 'ఈద్' స్టాంప్‌ను ముద్రించేలా ఈమె తన ఆర్గనైజేషన్ ద్వారా విజయవంతంగా చర్చల ద్వారా ఆమోదింప జేశారు. ఇది సాధించడానికి ఆమెకు చాలా సంవత్సరాలు పట్టింది. ఈద్ (పండుగ) రోజును అమెరికా యొక్క జాతీయ శలవుదినంగా చేయాలని, ప్రస్తుతం ఆమె ప్రయత్నిస్తున్నారు.

అల్లాహ్ యొక్క ప్రేమపై, ఆయన కరుణపై ఆమెకు ఎనలేని విశ్వాసం. అల్లాహ్‌పై ఉన్న ఆమె విశ్వాసం ఏనాడూ కొంచెం కూడా సడలలేదు. కొన్ని సంవత్సరాల క్రితం ఆమెకి కాన్సర్ అని డయాగ్నసిస్ ద్వారా తెలిసింది. క్యాన్సర్ బాగా ముదిరిందని, ఆమె ఒక సంవత్సరం కంటే బ్రతకరని డాక్టర్లు చెప్పారు. కాని అల్లాహ్‌పై ఉన్న ఆమె విశ్వాసం అలాగే బలంగానే ఉంది.

**"మనమందరం చనిపోవాల్సిందే. నేను అనుభవించే బాధలోనే దీవెనలు ఉన్నాయని నా నమ్మకం".**

అల్లాహ్‌ను ఎంతగా ప్రేమించగలరో చెప్పటానికో విశిష్ఠమైన ఓ ఉదాహరణ : కరీమ్ అల్-మిసావి అనే ఆమె స్నేహితుడు చిన్న వయస్సులోనే (అంటే 20-30 సం॥ల మధ్య) కేన్సర్ వలన చనిపోయాడు.

''అతడు చనిపోవడానికి కొన్ని రోజుల ముందు, అల్లాహ్ నిజంగా కరుణగలవాడని అతను నాకు చెప్పాడు. అతను నమ్మశక్యంగాని తీవ్ర బాధలో ఉన్నాడు. అల్లాహ్ యొక్క ప్రేమని అన్నివైపులా ప్రసరింప జేస్తున్నాడు. అతను చెప్పాడు: 'నేను మచ్చలేని పుస్తకంతో (అంటే దోషరహితంగా) స్వర్గానికి చేరుకోవాలని అల్లాహ్ ఉద్దేశ్యమై ఉంటుంది.' అతని మరణం యొక్క అనుభవం నన్ను ఆలోచింపజేసింది. అతనే అల్లాహ్ యొక్క ప్రేమ కరుణల గురించి నాకు నేర్పాడు''.

స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే, ఆమె కేన్సర్ రావడాన్ని తనకు గొప్ప బ్లెస్సింగ్‌గానే భావిస్తున్నారు. బోన్ కేన్సర్‌తో, ఆమె రెండుసార్లు మక్కాకు 'హజ్' చేశారు. కాన్సర్ వలన ఆమె ఎముకలు బలహీనమవడంతో చక్రాల కుర్చీ ఉపయోగిస్తున్నారు.

''నేనింకా బ్రతికుండాలని దైవం నిర్ణయించినట్లున్నారు'' అని చెబుతారామె. "నేను ఏ విషయం కోసమైనా భయపడటం మానివేశాను. ప్రతీచోట నిజ ధర్మాన్ని చెప్పాలి. అది చాలా ముఖ్యం. నేను చేసే ప్రతీదానికి అల్లాహ్‌కు సమాధానం చెప్పుకోవలసి ఉంది. ఇస్లాంను పంచుకోవడం నాకిష్టం.

ఇస్లాం యొక్క నిజధర్మాన్ని అందరితో పంచుకోవాలనేది నాకు అతి ముఖ్యమైనదని తెలుసుకోగలిగాను. ముస్లిములైనా, ముస్లిమేతరులైనా నన్ను అంగీకరించినా లేదా నన్ను ఇష్టపడినప్పటికిని, అది నాకు పెద్ద విషయమేమీ కాదు. నేను కోరుకున్న ఆమోదం అల్లాహ్‌నుండి మాత్రమే. అలాగే నేను కోరుకునే ప్రేమ కూడా అల్లాహ్ నుండి మాత్రమే. అయినప్పటికినీ ఓ ప్రత్యేకమైన కారణమున్నా, లేకపోయినా చాలా మంది నన్ను ప్రేమిస్తున్న విషయాన్ని కనుగొన్నాను. అల్లాహ్ గనుక నిన్ను ప్రేమిస్తే, ఆయన ఇతరులను కూడా నిన్ను ప్రేమించేలా చేస్తారనే విషయం గుర్తుకు వచ్చి నేను సంతోషించాను. నేను అంత ప్రేమకు అర్హురాలిని కాదు. అంటే అది అల్లాహ్‌నుండి పొందిన మరొక కానుక. అల్లాహ్ శ్రేష్ఠుడు!''

**"దేవా! నా హృదయాన్ని జ్యోతిర్మయం చెయ్యి. నా కన్నుల్లో, నా చెవులలో, నా కుడివైపున, నా ఎడమవైపున, నా వెనుక, నా ముందు అంతటా వెలుగు నింపు. నా నరాల్లో, నా కండరాల్లో, నా రక్తంలో, నా రోమరోమంలో, నా చర్మంలో, నా నోటిలో, నా ఆంతర్యం అంతటా కాంతిమయం చెయ్యి. నాకు మహత్తర కాంతిని ప్రసాదించు. నన్ను నిలువెల్లా ప్రకాశవంతం చెయ్యి. నా పైనా, నా క్రిందా కాంతి నింపు. దేవా, నాకు ప్రకాశాన్నే ప్రసాదించు!" (బుఖారి)**

ఈమె జీవితం గురించి వ్యాసం వ్రాస్తున్నప్పుడు, ముహమ్మద్ (స) వారి కాలంలో ఇస్లాం ధర్మాన్ని అనుసరించిన మహిళలు జ్ఞాపకమొచ్చారు. ఇస్లాం ధర్మాన్ని ఆచరిస్తూ, ముహమ్మద్ (స) అడుగుజాడలలో నడుస్తూ 'ధర్మం యొక్క సౌందర్యాన్ని, అందరూ తెలుసుకునేలా చేసిన ఈ సోదరికి 'మోమిన్'కిచ్చే ప్రతిఫలాన్ని ప్రసాదించమని అల్లాహ్‌ను కోరుకుంటున్నాం (ఆమీన్).

*సోదరి ఆమినా అస్సిల్మి గారి అనుమతితో,*

సేకరణ మరియు తెలుగు అనువాదం :

**డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు (అబ్దుల్ కరీమ్)**

**P.S.**: ఈ వ్యాసంలో అందించిన వివరాలు, సోదరి 1993 ప్రాంతంలో వ్రాసుకున్న వ్యాసం లోనివి.

కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే బ్రతికే అవకాశముందని డాక్టర్లు చెప్పిన విషయం చదివాక నాకు చాలా ఆవేదన కలిగింది. ఆమె త్యాగం మరియు ఆమె పడిన కష్టాలు తెలిసాక, ఆమె 'అల్లాహ్'పై పూర్తి భరోసాతో ఇహలోకంలోని ఎన్నో పరీక్షలలో అవలీలగా విజయం సాధించారని అనిపించింది.

అప్పటినుండి నాలో ఆతృత మొదలైంది. సోదరి క్షేమ సమాచారం కోసం సంబంధించిన అన్ని వెబ్‌సైట్లకు మెయిల్స్ పంపుతూనే ఉన్నాను. అలా 18 నెలలు గడిచాయి. అల్‌హమ్దులిల్లాహ్! అల్లాహ్ దయవలన సోదరి ఇప్పటికీ సజీవంగానే ఉన్నారని తెలిశాక నా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

ఆమె వీడియో ఒకటి ఇంటర్‌నెట్‌లో చూశాను. ఇస్లాం స్త్రీకి ఎంత స్వేచ్ఛనిచ్చిందో చెబుతుంటే, సోదరి ఇస్లాంని ఎంత చక్కగా అధ్యయనం చేశారో తెలిసింది.

ఆమె 'అల్లాహ్' మార్గంలో అందినదంతా ఖర్చు పెట్టారు. అనుకోకుండా ఇంటర్‌నెట్‌లో ఓ రోజు సిస్టర్ నదియా బీకున్‌గారి నోట్ ఒకటి చదవడం జరిగింది. అమెరికాలోని మాంద్యం ప్రభావం వలన ఆమినా అస్సిల్మి కొన్ని నెలలుగా ఇల్లులేకుండా గడుపుతున్నారని, ఆమె చేసిన ప్రసంగాల వీడియోలను, పుస్తకాలను అమ్ముకుని డబ్బు సంపాదించుకున్న పబ్లిషర్స్ ఎవరూ కూడా ఒక సెంట్ సహాయం చేయలేదని సోదరి నదియా వలన తెలిసింది. ఒకవైపు సోదరి 'బోన్ కాన్సర్'తో ఇంతవరకూ బ్రతికుండి, ధార్మిక సేవచేస్తున్నందుకు సంతోషం కలిగినా, మరోవైపు ఆమె పరిస్థితికి బాధ కలిగింది.

ఆమినా అస్సిల్మి ఎవరినీ సహాయం అడగరు. అల్లాహ్‌పై ఎంతో భరోసా కలిగి ఉన్నారు. ఆమె అడగకపోయినా సరే, చేయూత నివ్వవలసిన బాధ్యత విశ్వాసులపై ఉంది.

ప్రస్తుతం సోదరి ఉండటానికి ఇల్లు ఏర్పాటు చేయబడిందని, మరలా ఆమె దావా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిసింది.

ఇటీవల ఓ చోట ఆమె ప్రసంగిస్తుండగా, చాలామంది సిస్టర్స్ హఠాత్తుగా కలిసి, కొంత ఫండ్‌ను సేకరించడం జరిగింది. ఆ ఫండ్‌తో ఆమె ఉండటానికి తాత్కాలికంగా ఓ ఇల్లు ఏర్పాటయింది. కాని డొనేషన్స్‌లోని చాలా భాగాన్ని ఓ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం ఆమె జమచేస్తున్నారు. ఆ సొమ్ము ముస్లిములందరికీ ఉపయోగపడాలని, ఎందుకంటే ఆ సొమ్ము అల్లాహ్‌పై నున్న భరోసా నుండే తనకు అందిందని భావిస్తున్నారామె.

మన రాష్ట్రప్రజల నుండి కూడా ఆమెకు సహాయం అందిస్తే బావుంటుందని, ప్రయత్నించి చూస్తానని సోదరి నదియాకు ఇమెయిల్ పంపాను. దానికి జవాబుగా 'మీ ప్రాంతంలో కష్టాలలో ఉన్నవారికి ఆ సహాయాన్ని అందించమని' చెబుతూ, ప్రస్తుతం సోదరి ఆమినా ఉండటానికి ఇల్లు ఏర్పాటు చేయబడిందని, మరలా ఆమె దావా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలియజేశారు.

ఆమె జీవితగాథను మన శాంతిబాట మాసపత్రిక తొలి సంచికలో ప్రచురించకోవడానికి అనుమతి నడిగాను. సోదరి 'ఆమినా' సంతోషంతో అనుమతినిచ్చారు. సోదరి పంపిన ఇ-మెయిల్:

Assalamu alaikum:

Thank you for your kind words. If my story is of service, then I am happy..... I was between homes and did not have access to electricity, let alone internet. Sr. Nadia setup the new site for IUMW and my new email address, which I now am able to access on a regular basis, AlhamduAllah. I am once again travelling and teaching about Islam and Allah.

I have always maintained the IUMW office in my home and hope to be able to do so again before too long. The plan is for me to start writing more on the internet to help more people learn how to Live Islam. Please keep us in your prayers. Your assistance in spreading islam and the love of Allah is most appreciated.

I look forward to hearing from you.

Assalamu alaikum

Sister Aminah Assilmi

(June' 2009 Monday 9.12 a.m.)

సోదరి ఆమినా అస్సిల్మిని మీ దువాలలో జ్ఞాపకముంచుకోమని పాఠకులను మా శాంతిబాట టీమ్ తరపున హృదయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాను.

## రుబా డి. కేవర్

హైస్కూలులో చదివేటప్పుడు నమాజ్ చేసుకునే ముస్లిం బాలికలను కాలితో తన్నే ఈ సోదరి జోర్డాన్‌లో జన్మించారు. ఈమె తండ్రి నాలుగు చర్చ్‌లకు ఫాదర్. ఈమె కూడా ముస్లిములని క్రైస్తవులుగా మార్చాలనే దృఢసంకల్పంతో ఉండేవారు. ఉన్నత విద్యకోసం అమెరికాలోని టెక్సాస్ వెళ్ళిన ఈమె, అక్కడ మొరాకోకు సంబందించిన ఓ ముస్లిం సోదరునితో జరిగిన డిబేట్, ఆమె జీవితాన్ని మార్చి వేసింది. ఈమె ఇస్లాంని స్వీకరించారు. ఇస్లాం ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ, ఓ వెబ్‌సైట్‌ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఈ సోదరికి సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలు వచ్చే సంచికలో...

**పాశ్చాత్య దేశాలలో స్త్రీలు సయితం 'మందు' (మద్యం) త్రాగడం దురలవాటుగా భావించరు.**

మితిమీరిన స్వేచ్ఛా సమాజంలో పుట్టిన వీరు, ఇస్లాం (శాంతి) ధర్మాన్ని స్వీకరించి, అన్ని దురలవాట్లను వదిలేసి, ఇస్లాం లోనే నిజమైన మనశ్శాంతి ఉందని సంతోషంతో చెబుతున్నారు. 'బురఖా' ప్రగతికి ప్రతిబంధకం కాదని వీరిని చూస్తే స్పష్టంగా తెలుస్తుంది కదా! వీరు ఇస్లాం స్వీకరించక పూర్వం, అక్కడి మిగతా స్త్రీల వలె బికినీలు, మినీ స్కర్ట్స్ మొ॥న అసభ్యకరమైన దుస్తులు ధరించినవారే! కాని ఇస్లాం నేర్పిన సంస్కారం, వారిని పూర్తిగా దుస్తులు ధరించేలా చేసింది. ఇందులో బలవంతం లేదు.

మితిమీరిన స్వేచ్ఛ నాగరికం అనుకుంటూ ఇన్నాళ్లూ అనాగరికంగా బ్రతుకుతూ నిజమైన 'స్త్రీ స్వేచ్ఛ' నిచ్చే ధర్మం గురించి తెలుసు కున్నారు.

**సుసాన్ కార్లాండ్**
(ఆస్ట్రేలియా)

**కేరోలైన్**
(లండన్)

**అమీనా**
(లండన్)
బస్ డ్రైవర్
ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి 11 సం॥లు కావస్తుంది

**నికోల్ క్వీన్**
(అమెరికా)
ఇంటర్నెట్ ద్వారా ఇస్లాం గురించి తెలుసుకుని ఇస్లాం ధర్మంలోకి వచ్చారు

ఈ సిస్టర్స్ యొక్క వివరాలను ఇన్షాఅల్లాహ్ రాబోయే సంచికలలో అందించాలనుకుంటున్నాం.

**స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛను మరియు గౌరవాన్ని కలుగజేసిన దైవధర్మం - ఇస్లాం**

**భర్త తన భార్యకు వస్త్రం లాంటివాడని, అలాగే భార్య తన భర్తకు వస్త్రం లాంటిదని ఖుర్'ఆన్ వివరిస్తుంది.**

7వ శతాబ్దం - 12వ శతాబ్దం : ముస్లిములకు స్వర్ణయుగం
యూరోపియన్లకు అది అంధకార యుగం

# ఆధునిక సైన్స్ యొక్క ఇస్లామీయ మూలాలు

14 శతాబ్దాల క్రితం 'ఖుర్'ఆన్'ను మార్గదర్శిగా దైవం పంపారు. ఆ సమయంలో అరబ్ సమాజం పూర్తి గందరగోళంలో, క్షీణదశలో మరియు అజ్ఞానపు స్థితిలో ఉండేది. వారు అనాగరికంగా జీవిస్తూ, తాము తయారుచేసుకున్న విగ్రహాలను పూజిస్తుండేవారు. యుద్ధం చేయడం మరియు రక్తపాతం చిందించడం గొప్ప శీలంగా నమ్మేవారు. తమ పిల్లలను సైతం చంపుకునేవారు. వివేకానికి సంబంధించిన విషయాలలో వారికి చాలా తక్కువ ఆసక్తి ఉండేది. శాస్త్రీయ ధృక్పథం లేకుండా మూఢ విశ్వాసాలతో జీవనం సాగించేవారు. ఏమైతేనేం, ఇస్లాం ద్వారా మానవత్వాన్ని మరియు నాగరికతను నేర్చారు. అరబ్బులే కాకుండా ఇస్లాంను స్వీకరించిన మరికొన్ని జాతులు కూడా అజ్ఞానాంధకారం నుండి తప్పించుకోగలిగారు. ఖుర్'ఆన్ యొక్క దివ్యజ్ఞానంతో తేజోవంతులయ్యారు. వీరిలో శాస్త్రీయ ఆలోచనను తీసుకొచ్చిన దైవగ్రంథం - 'ఖుర్'ఆన్'.

## ఖుర్'ఆన్‌లో ఇవ్వబడిన శాస్త్రీయ సిద్ధాంత భావనల ఫ్రేమ్‌వర్క్

మనిషిలో తెలుసుకోవాలనుకునే భావనే శాస్త్రీయ ఆలోచన (సైంటిఫిక్ థాట్)కు మూలంగా చెప్పవచ్చు. విశ్వం మరియు ప్రకృతి ఎలా పనిచేస్తున్నాయి? అని మనుషులు ఆశ్చర్యపోవడం వలననే, వారు పరిశోధన చేయడం మరియు సైన్స్‌లో ఉత్సాహం చూపడం జరిగింది. కాని చాలామందికి ఈ ఆసక్తి ఉండదు. ఇలాంటి వారికి, కొన్ని ప్రాపంచిక లాభాలు మరియు ఆహ్లాదం కలిగించేవి మాత్రమే ముఖ్య విషయాలుగా ఉంటాయి. అంతేగాని, విశ్వం మరియు ప్రకృతి యొక్క రహస్యాలు వారికి ముఖ్యమైనవిగా అన్పించవు. ఈ విధంగా ఆలోచించే వారు నాయకులుగా ఉన్న సంఘాలలో, సైన్స్ అభివృద్ధి చెందదు. సోమరితనం, అజ్ఞానమే అభివృద్ధి చెందుతాయి.

సరిగ్గా అరబ్ సమాజం **ఖుర్'ఆన్** అవతరణకు ముందు అలాగే ఉండేది. కాని ఖుర్'ఆన్ వాక్యాలు వారిని ఆలోచించమని, పరిశోధించమని, వారి మెదళ్ళకు పనిచెప్పమని పిలుపునివ్వడం బహుశా వారి జీవితాలలో అదే తొలిసారి కావచ్చు.

ఖుర్'ఆన్ అవతరణ ప్రారంభదశలో అవతరించిన కొన్ని వాక్యాలలో, దైవం అరబ్బుల దృష్టిని వారి నిత్యజీవితంలో ఓ భాగమైన ఒంటెవైపు లాగడం జరిగింది.

**"అయితే వీరు ఒంటెలను చూడరా అవి ఎలా సృష్టించబడ్డాయో? ఆకాశాన్ని చూడరా అది పైకి ఎలా ఎత్తబడిందో? కొండలను చూడరా అవి ఎలా పాతిపెట్టబడ్డాయో? భూమిని చూడరా అది ఎలా పరచబడిందో?** (దివ్య ఖుర్'ఆన్ 88:17-21)"

ఖుర్'ఆన్‌లో చాలా వాక్యాలలో, ప్రకృతిని పరీక్షించమని, దాని నుండి నేర్చుకోమని దైవం ఆదేశించడం జరిగింది. ఎందుకంటే మానవులు దైవాన్ని ఆయన యొక్క సృష్టిని పరిశీలించడం ద్వారానే తెలుసుకోగలుగుతారు. దీని వలనే, ఖుర్'ఆన్‌లోని ఓ వాక్యంలో ముస్లిములను, '**ఆకాశాలనూ, భూమి గురించి ఆలోచించే వారిగా**' నిర్వచించడం జరిగింది.

**"భూమీ, ఆకాశాల సృష్టిలో రేయింబవళ్ళు ఒకదాని తరువాత ఒకటి రావడంలో, నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా అన్ని వేళలా అల్లాహ్‌ను స్మరించే వారున్నూ, భూమీ, ఆకాశాల నిర్మాణం గురించి చింతన చేసేవారున్నూ, అయిన వివేకవంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి."** (దివ్య ఖుర్'ఆన్ 3:190-191)

దీని ఫలితంగా, ముస్లిమ్‌కి సంబంధించి, ప్రార్థన యొక్క మరో ముఖ్యమైన రూపమేమిటంటే సైన్స్‌లో ఆసక్తిని చూపడం. ఖుర్'ఆన్‌లోని చాలా వాక్యాలలో, ఆకాశాలనూ, భూమిని, జీవం ఉన్న వాటినీ లేదా వారి యొక్క స్వంత ఉనికిని గురించి శోధించమని మరియు వాటి గూర్చి ఆలోచించమని దైవం ముస్లిములను ఆదేశిస్తున్నారు. మనం ఆ వాక్యాలను గనుక గమనిస్తే, ఖుర్'ఆన్‌లో గల సైన్స్ యొక్క అన్ని ముఖ్య విభాగాలకు సంబంధించిన సూచనలను కనుగొంటాము.

ఉదాహరణకు, ఖుర్'ఆన్‌లో, ఖగోళశాస్త్రం యొక్క జ్ఞానాన్ని పొందమని దైవం ప్రోత్సహిస్తున్నారు.

**"ఆయన ఒకదానిపై నొకటి ఏడు ఆకాశాలను సృజించాడు. నీవు కరుణామయుని సృష్టిలో ఎలాంటి క్రమరాహిత్యాన్నీ చూడలేవు. కావాలంటే మరొకసారి చూడు, అందులో నీకేమైనా లోపం కనిపిస్తున్నదా? మళ్లీ మళ్లీ చూడు, నీ చూపులు అలసిపోయి విఫలమై వెనుకకు తిరిగి వస్తాయి."** (దివ్య ఖుర్'ఆన్ 67:3)

ఖుర్'ఆన్‌లోని మరో వాక్యంలో, దైవం ఖగోళ శాస్త్రం మరియు జియాలజీ (భూవిజ్ఞాన శాస్త్ర) విభాగానికి సంబంధించిన భూమి యొక్క నిర్మాణాన్ని పరిశోధించమని ప్రోత్సహిస్తున్నారు.

**"సరే, అయితే వారు తమపై ఉన్న ఆకాశం వైపు ఎన్నడూ చూడలేదా? మేము దానిని ఎలా నిర్మించి, అలంకరించామో? అందులో ఎలాంటి పగుళ్లూ లేవు. మేము భూమిని పరిచాము, అందులో పర్వతాలను స్థిరపరచాము. అందులో మనోహరమైన అన్ని రకాల వృక్షజాతులను మొలకెత్తించాము. (సత్యం వైపునకు) మరలే ప్రతి దాసునికీ ఇవన్నీ కళ్లు తెరిపించేవీ, గుణపాఠం నేర్పేవీ అయిన విషయాలు."** (దివ్య ఖుర్'ఆన్ 50:6-8)

వృక్షశాస్త్రాన్ని అధ్యయనం చేయమని కూడా ఖుర్'ఆన్‌లోని మరో వాక్యంలో విశ్వాసులను దైవం ప్రోత్సహిస్తున్నారు.

**"ఆయనే ఆకాశం నుండి వర్షాన్ని కురిపించాడు. దాని ద్వారా సకల వృక్ష జాతులను ఉద్భవింపజేశాడు. ఇంకా పచ్చని పొలాలనూ పచ్చని చెట్లనూ సృష్టించాడు. ఒకదానిపై ఒకటి ఒత్తుగా పెరిగిన గింజలను పండించాడు. ఖర్జూరపు పువ్వులనుండి బరువుతో వంగిన పండ్ల గుత్తులను సృజించాడు. ఇంకా ద్రాక్ష, జైతూను, దానిమ్మ తోటలను సృష్టించాడు. వాటి పండ్లు ఒకదానికొకటి పోలివుండినప్పటికీ ప్రతిదాని ప్రత్యేకతలు**

**వేర్వేరుగా కూడా ఉంటాయి. ఈ వృక్షాలు పంటకు వచ్చినప్పుడు, వాటికి పండ్లు కాయటం, అవి పండటం - ఈ స్థితిని మీరు కొంచెం ఆలోచనాదృష్టితో గమనించండి. విశ్వసించే వారికి వీటిలో సూచనలు ఉన్నాయి."** (దివ్య ఖుర్ఆన్ 6:99)

అలాగే క్రింది వాక్యంలో దైవం మన దృష్టిని జంతుశాస్త్రం వైపు మరలిస్తున్నారు.

**"మీకు పశువులలో కూడా ఒక గుణపాఠం ఉన్నది. వాటి గర్భంలో పేడ, రక్తానికి మధ్య ఉన్న ఒక వస్తువును మేము మీకు త్రాగిస్తాము. అంటే స్వచ్ఛమైన పాలు. అది త్రాగేవారికి ఎంతో కమ్మనిది."** (దివ్య ఖుర్ఆన్ 16:66)

పురావస్తు శాఖ మరియు ఆంత్రోపోలజీ శాస్త్రీయ విభాగాలకు సంబంధించిన ఖుర్ఆన్ వాక్యమిదుగో:

**"వారు భూమిపై ఎన్నడూ ప్రయాణం చేసి ఉండలేదా? తమకు పూర్వం గతించిన ప్రజల ముగింపును వారు చూడగలందులకు?"** (దివ్య ఖుర్ఆన్ 30:9)

దేవుడున్నాడనటానికి ఆధారం, మానవునికి తన స్వంత శరీరంలో మరియు ఆత్మలోనే ఉందన్న విషయంపై దైవం మనల్ని దృష్టి సారించమన్నట్లు క్రింది ఖుర్ఆన్ వాక్యం తెలియజేస్తుంది.

**"భూమిలో ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి, స్వయంగా మీలోనూ ఉన్నాయి. మీరు ఆలోచించరా?"** (దివ్య ఖుర్ఆన్ 51:20-21)

ఖుర్ఆన్‌లో దైవం అన్ని శాస్త్ర విభాగాల గురించి మనకు సిఫారసు చేస్తున్నారు. దీనివలనే చరిత్రలో ఇస్లాం యొక్క అభివృద్ధి ఎంత జరిగిందో, సరిగ్గా అదే సమయంలో శాస్త్రీయ జ్ఞానంలో కూడా అంత అభివృద్ధి జరిగిందని చెప్పవచ్చు.

## మధ్యఆశియాలో శాస్త్రీయ పునరుద్ధరణ

మనం ముందుగా చెప్పుకున్నట్లు ముహమ్మద్ (స) ఇస్లాం గురించి బోధన ప్రారంభించినపుడు, అరబ్బులు అజ్ఞానంలో మూఢవిశ్వాసాల తెగలుగా జీవించేవారు. ఏమైనప్పటికీ, ఖుర్ఆన్ యొక్క వెలుగుకు వారు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎందుకంటే, వారిని మూఢ నమ్మకాల నుండి రక్షించి, తర్కం యొక్క మార్గాన్ని అనుసరించేలా చేసినది మరేమిటో కాదు - ఖుర్ఆన్! దీని ఫలితంగా ప్రపంచ చరిత్రలో ఆశ్చర్యకరమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి మరియు కొన్ని దశాబ్దాలలోనే మదీనా లాంటి చిన్నపట్టణం నుండి వెలువడిన ఇస్లాం, ఆఫ్రికా నుండి మధ్య ఆశియాకు వ్యాపించింది. ఇంతకు మునుపు ఎప్పుడూ ఓ చిన్న నగరాన్ని కూడా సామరస్యంగా పాలించలేని అరబ్బులు ప్రపంచ సామ్రాజ్యానికి పాలకులయ్యారు.

ఈ ఇస్లామీయ సామ్రాజ్యం యొక్క బహుముఖ రూపాలలోని ఓ అతి ముఖ్యమైన రూపం ఏమిటంటే, చరిత్రలో ఇంతకు ముందరి పరిణామాలు ఏవీ కూడా సరితూగలేని విధంగా సైన్స్ అభివృద్ధి కొరకు ఓ వేదికను ఏర్పాటు చేయడమే. యూరప్ దేశాలు అంధకార యుగంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో, చరిత్రలోని ఆ కాలానికి ఇస్లామీయ ప్రపంచం శాస్త్రీయ జ్ఞానపు ఓ గొప్ప వారసత్వాన్ని సృష్టించింది. వైద్యం, రేఖాగణితం, బీజగణితం, ఖగోళశాస్త్రం మొ॥న వాటి యొక్క సైన్స్‌లలో మరియు సోషియాలజీలో సైతం తొలిసారిగా క్రమ పద్ధతిలో అభివృద్ధి జరిగినది మరెక్కడో కాదు ఇస్లామీయ సామ్రాజ్యంలోనే!

ధార్మిక జ్ఞానాన్ని నేర్పే గొప్ప కేంద్రాలు, శాస్త్రీయ విజ్ఞానపు కేంద్రాలుగా కూడా ఉండేవి. అబ్బాసిద్ కాలంలో (750-1258 ఎ.డి.) అటువంటి కేంద్రాలు ప్రారంభమయ్యాయి. వేల సంఖ్యలో మశీదు- పాఠశాలలు స్థాపించబడ్డాయి. 10వ శతాబ్దంలో బాగ్దాద్‌లో దాదాపు 300 పాఠశాలలుండేవి. 14వ శతాబ్దంలోని అలెగ్జాండ్రియాలో 12,000 మంది విద్యార్థులుండేవారు. మదరస (స్కూల్) అనే ఫార్మల్ కాన్సెప్ట్ 10 వ శతాబ్దంలో బాగ్దాద్‌లో అభివృద్ధి చెందింది. మదరసాలో విద్యార్థుల అధ్యయనానికి సంబంధించి ఓ నిర్ణీత పాఠ్యక్రమం ఉండేది. పూర్తిగానూ, అలాగే పార్ట్ టైమ్‌లోను పనిచేసే టీచర్లుండేవారు. టీచర్లలో ఎక్కువ మంది స్త్రీలే. ధనవంతులు మరియు పేదవాళ్లకు ఉచిత విద్య ఒకేలా అందేది. అప్పటినుండే లైబ్రరీలను (మక్తబత్) అభివృద్ధి చేయడం, విదేశీ పుస్తకాలను సమీకరించడం ప్రారంభమైంది. వీటిలో బాగా ప్రసిద్ధి చెందినవి బాగ్దాద్‌లోని బైత్ అల్-హిక్మ్ (820 ఎ.డి.) మరియు కైరోలోని (998 ఎ.డి.). యూరప్ దేశాల కంటే చాలా చాలా ముందుగానే (969ఎ.డి.లో) అల్-అజర్ లాంటి యూనివర్శిటీలు స్థాపించబడ్డాయి. **ఇస్లామీయ ప్రపంచమే మొదటి యూనివర్శిటీలను స్థాపించింది. అంతేకాదు మొదటి హాస్పటల్స్‌ను ప్రపంచంలో స్థాపించింది కూడా ఇస్లామీయ సామ్రాజ్యమే.** ఈ హాస్పత్రుల గురించి, ఇస్లామీయ దృక్పథంతో వైద్యులు అన్నిరకాల వారికి, ఖైదీలతో సహా వైద్య సేవ ఎలా చేసేవారో ఇదే శీర్షికలో, ఇన్షాఅల్లాహ్ రాబోయే సంచికలలో ఇవ్వాలనుకుంటున్నాము.

ఈ నిజం చాలామంది ఆధునిక పశ్చిమదేశస్థులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వారి మనస్సులలో ఇస్లాంపై వేరే రకమైన భావం ఉంది కాబట్టి. వారి మదిలోని ఇలాంటి దృశ్యం ఏర్పడటానికి ముఖ్యకారణం ఇస్లామీయ నాగరికత యొక్క చరిత్ర మరియు మూలాల గురించి తెలియకపోవడం వలననే. నిజాలను పరిశీలించకుండానే ఏర్పరచుకున్న తప్పుడు అభిప్రాయాలను మరియు అజ్ఞానాన్ని వదిలించుకున్న చాలామంది పాశ్చాత్యులు, ఇస్లాం యొక్క వాస్తవికతని అంగీకరించారు. వీటికి సంబంధించిన ఓ ఉదాహరణ ఇటీవల పి.బి.యస్. వారిచే నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రం (**"ఇస్లాం: ద ఎంపైర్ ఆఫ్ ఫెయిత్ - ఇస్లాం: విశ్వాస సామ్రాజ్యం**). ఇందులో వ్యాఖ్యాత సరిగ్గా చెప్పారు.

"చరిత్ర మడతలను విప్పితే, వాటిలో మానవజాతి విశిష్ఠంగా సాధించిన వాటిల్లో ఇస్లామీయ నాగరికత ఒకటి. ఇస్లాంని అపార్థం చేసుకోవడం వలన మరియు భయమనే తెరవెనుక ఇస్లామీయ చరిత్ర పశ్చిమదేశస్థులకి మసకబారి అస్పష్టంగా కనిపించింది. ఇంకనూ, ఇస్లాం యొక్క దాయబడిన చరిత్ర పాశ్చాత్య నాగరికతలతో చాలా లోతుగా మరియు ఆశ్చర్యకరంగా అల్లుకుపోయి ఉంది. లియొనార్డో డావిన్సీ జననానికి 600 సం॥ల క్రితమే పునురుద్ధరణ అనే విత్తనాలను జల్లింది మరెవరో కాదు, ముస్లిములే. వ్యాధిగ్రస్తుల్ని మనం నయంచేసే పద్ధతినుండి అంకెలను లెక్కపెట్టడం వరకూ, **అలాగే భూమిపైని సంస్కృతులకు ఇస్లామీయ నాగరికతే ఓ రూపాన్నిచ్చింది**".

అమెరికన్ స్వేచ్ఛా మీడియాకి సంబంధించిన ఓ ప్రముఖ వాయిస్ ఐన salon.com లో జార్జ్ రాఫెల్ వ్రాసిన '**A** ఫర్ అరబ్స్' అనే వ్యాసం ప్రచురితమయింది.

**"బీజగణితం మరియు కాఫీనుండి గిటార్లు, ఆప్టిక్స్ మరియు యూనివర్శిటీల వరకూ నెలవంక ప్రజలకు (ముస్లిములకు) పశ్చిమదేశాలు ఋణపడి ఉన్నాయి. ఓ వెయ్యి సంవత్సరాల క్రితం పశ్చిమదేశాలు అంధకారంలో మునిగి ఉండగా, ఇస్లాంది స్వర్ణయుగం. లండన్ ఒక అనాగరిక గొయ్యిగా ఉన్న కాలంలో (ముస్లిం స్పెయిన్ యొక్క) కార్డోబా వీధులలో వెలుగులు విరజిమ్మాయి. యోర్కునుండి వియెన్నా వరకు యూదులను సామూహికంగా హతమార్చేటప్పుడు, టోలెడోలో (ముస్లింల పరిపాలనలో) మతపరమైన సహనం. మన సాంప్రదాయ వారసత్వానికి సంరక్షకులుగా మరియు అరబ్బులు మన పునరుద్ధరణకు ప్రసూతి సమయంలో సాయపడే స్త్రీలలా వ్యవహరించారు. వారి ప్రభావం, (మనకు) విదేశీయం అయినప్పటికీ, ఎల్లప్పుడూ మనతోనే ఉంది, అది ఆవిర్లు కక్కే Joe కావచ్చు లేదా కంప్యూటర్ ప్రోగ్రామ్స్‌లోని** Algorithms (అల్‌గారిదమ్స్) **కావచ్చు.**

## ఇస్లాం యొక్క కపటంలేని మనస్తత్వం

శాస్త్రీయ విజ్ఞాన కృషిలో ముస్లిములు ముందంజ వేయడంలో ఏదైతే అనుమతించబడిందో, అది ఇస్లామీయ పద్ధతిలో అర్థం చేసుకున్న బోధనా విభాగాల నుండే ఉత్పన్నమైంది. మనం చెప్పుకున్నట్లు వాటిలో ఒకటి - ఖుర్ఆన్ నియమావళి ప్రకారం విశ్వాన్ని మరియు ప్రకృతిని గురించి నేర్చుకోమనే ప్రేరణ. మరొకటి ఏమిటంటే నిష్కపటమైన మనస్తత్వం. ఖుర్ఆన్ ఒసంగిన జ్ఞానం మరియు ముహమ్మద్ (స) బోధనలు రెండూ కూడా ముస్లిములకు విశాలమైన (గ్లోబల్) మనోవైఖరినిచ్చాయి, అన్ని సాంస్కృతిక అడ్డంకులను తొలగించి, ఖుర్ఆన్‌లో ఇలా దైవం చెబుతున్నారు:

**"వారికి పూర్వం నూహ్ జాతి, అర్రస్ వాసులు మరియు సమూద్, ఆద్, ఫిరౌన్ జాతులు, లూత్ సోదరులు, అయ్‌కా వారు మరియు తుబ్బా జాతి ప్రజలు కూడా తిరస్కరించారు. చివరకు నా హెచ్చరిక వారి విషయంలో యదార్థమని నిరూపితమై పోయింది."** (దివ్య ఖుర్ఆన్ 49:12-14)

ఈ వాక్యం వివిధ జాతుల మధ్య మరియు సంఘాల మధ్య సాంస్కృతిక సంబంధాలను ప్రోత్సహిస్తుంది. ఖుర్ఆన్ యొక్క మరో వాక్యంలో ఇలా చెప్పబడింది.

**"ప్రాక్‌పశ్చిమాలన్నీ అల్లాహ్‌వే" (దివ్య ఖుర్ఆన్ 2:115)**

ఆవిధంగా ప్రపంచాన్ని ముస్లిములు తామంతా ప్రపంచ నాగరిక పౌరులనే దృష్టితోనే చూశారు మరియు ముస్లిములందరూ అలాగే చూడాలి.

ప్రవక్త (స) తన బోధనలద్వారా ఈ దృష్టితోనే చూడమని ప్రోత్సాహించారు. ఒక ప్రముఖ హదీసులో ప్రవక్త (స) ముస్లిములకు చెప్పిందేమిటంటే, **"జ్ఞానమనేది ముస్లిములు పోగొట్టుకున్న సంపద, అది ఎక్కడ దొరికితే అక్కడనుండి అతను తీసుకుంటాడు"**. దీని అర్థం ముస్లింలు చారిత్రక వాస్తవాలను, మరియు వాటినుంచి ఆచరణకు నేర్చుకోదగ్గ సత్యాల దృష్ట్యా వ్యవహరించాలని మరియు ముస్లిమేతరులు సాధించిన శాస్త్రీయ విజ్ఞానాన్ని మరియు సంస్కృతుల స్వీకరణలో విశాల హృదయులుగా వ్యవహరించాలి. ఎందుకంటే ఆ ముస్లిమేతరులు (ముస్లిములు కాకుండా ఇతర ధర్మాలకు చెందిన వారు) కూడా అల్లాహ్ సృష్టే. తాము అల్లాహ్‌కి దాసులమని వారు గుర్తించకపోయినా సరే వారు అల్లాహ్‌కు దాసులే.

ఇస్లామీయ శాస్త్రవిజ్ఞాన అభివృద్ధిలో విశాల హృదయం యొక్క పాత్ర చాలా స్పష్టంగా కనిపిస్తుంది. పాశ్చాత్య నిపుణులలో ప్రముఖుడైన జాన్ ఎస్‌పొజిటో, ఇస్లాంపై క్రింది విధంగా తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

"ఇస్లామీయ నాగరికత మూలం నిజానికి పరస్పర సహకారంతో జరిపిన కృషి, ఇతర భాషల, సంస్కృతుల యొక్క జ్ఞానాన్ని, శిక్షణను చేర్చడం ద్వారా. పర్షియా, బైజాన్‌టైన్ సామ్రాజ్యాలలో, ప్రభుత్వ వ్యవహార నిర్వహణలలో క్రిష్టియన్లు, యూదులు మేధావులుగా ఉద్యోగ వర్గ పాలనకు వెన్నెముకగా ముస్లిములతో పాటు పాల్గొన్నారు. ఇటువంటి 'విశ్వవ్యాప్త' కృషి, ఖలీఫా అల్-మామున్ (813-33 ఎ.డి.లో) యొక్క కాలంలో స్పష్టమైంది. ఆయన యొక్క జ్ఞాన గృహం మరియు అనువాద కేంద్రానికి పేరుపొందిన స్కాలర్ 'హునైన్ ఇబ్నె ఇసాఖ్' అధికారిగా ఉండేవారు. ఈయన నెస్టోరియన్ (అంటే ఏసుక్రీస్తుకు వేర్వేరుగా మానవ స్వరూపం మరియు దైవ స్వరూపం ఉంటాయనే సిద్ధాంతాన్ని నమ్మే) క్రైస్తవుడు. ఈ అనువాద మరియు అస్సిమిలేషన్ కాలం తరువాత, ముస్లిం మేధాసంబంధమైన మరియు సృజనాత్మక కళల కాలం వచ్చింది. ఇస్లామీయ నాగరికతా ఉత్పన్నంలో, అరబీ భాషా మరియు ఇస్లామీయ జీవనవిధానాలు చాలా ప్రాముఖ్యంగా ఉన్న తరుణంలో, ముస్లిములు అనుచరులుగానో లేదా యజమానులుగానో మాత్రమే ఉండడాన్ని అడ్డుకుంది (అంటే శాస్త్రీయ రంగాలకు కూడా ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చేలా ఇస్లాం ప్రోత్సహించింది. దాని ఫలితంగా) ...... సాహిత్యం, ఫిలాసఫీ, బీజగణితం, రేఖాగణితం, శాస్త్రీయ విజ్ఞానం, వైద్యం, కళ, ఆర్కిటెక్చర్ మొ॥న ఫీల్డ్స్‌లో వీరి యొక్క గొప్ప తోడ్పాటు ఉంది.

కార్డోబా, బాగ్దాద్, కైరో, నిషాపూర్ మరియు పాలెర్మోలో గొప్ప నగర సాంస్కృతిక కేంద్రాలు వెలసిల్లాయి. అదే సమయంలో క్రైస్తవ యూరప్‌కి గ్రహణం పట్టి, అంధకారకాలపు బురదలో చిక్కుకుంది". కార్డోబా నగరం ఇస్లామిక్ స్పెయిన్ యొక్క రాజధాని.

మన కాలంలోని గొప్ప స్కాలర్ అయిన 'సయ్యద్ నస్ర్' ప్రకారం, మానవజాతి చరిత్రలో సంపూర్ణంగా **అంతర్జాతీయతను కలిగియున్న తొలిసైన్స్ - ఇస్లామీయ సైన్స్!**

"ముస్లిములు ఇతర సంస్కృతులను చేర్చుకోవడమే కాకుండా, తాము స్వంతంగా అభివృద్ధి సాధించారు. కొందరు వ్యాఖ్యాతలు దీనిని విస్మరించి, ఇస్లామీయ శాస్త్రీయ విజ్ఞానపు అభివృద్ధిని పురాతన గ్రీస్ మరియు సుదూర తూర్పు ప్రాంతాల యొక్క ప్రభావంతో ముడిపెడతారు. కాని ఇస్లామీయ శాస్త్ర విజ్ఞానానికి నిజమైన మూలం ముస్లిం శాస్త్రవేత్తల యొక్క పరిశీలనలు మరియు ప్రయోగాలే. మిడిల్ ఈస్ట్ చరిత్రలో నిపుణుడైన **ప్రొఫెసర్ బెర్నార్డ్ ల్యూయిస్**, తన పుస్తకం 'ద మిడిల్ ఈస్ట్' లో ఈ విధంగా వివరించారు.

''మధ్యయుగ ఇస్లామిక్ సైన్స్ సాధించినది గ్రీకుల జ్ఞానాన్ని భద్రపరచడంతోనో, చాలా పురాతన మరియు తూర్పు దేశాలకు సంబంధించిన గ్రంథాలనుండి ప్రాథమిక అంశాలను చేర్చడంతోనో పరిమితం కాలేదు. నేటి ఆధునిక ప్రపంచానికి మధ్యయుగ ఇస్లామీయ శాస్త్రవేత్తలు అందించిన వారసత్వం వారి యొక్క స్వీయకృషి మరియు తోడ్పాటుతో అపారంగా పెంపొందించబడింది. గ్రీకుల సైన్స్ సాధారణంగా చెప్పాలంటే సిద్ధాంతపరమైనది. మధ్యయుగ కాలపు మిడిల్ ఈస్ట్ యొక్క సైన్స్ ఎక్కువగా ప్రయోగాలతో కూడినది మరియు మెడిసిన్ (వైద్యం), కెమిస్ట్రీ (రసాయన శాస్త్రం), ఖగోలశాస్త్రం మరియు అగ్రోనమీ (వ్యవసాయ శాస్త్రం) మొ॥న ఫీల్డ్స్‌లో ప్రామాణిక వారసత్వాన్ని సృష్టించేసి మరియు మధ్యయుగ మిడిల్ ఈస్ట్ యొక్క పరిశీలనలు, ప్రయోగాలు ఈ సైన్స్‌కు అదనంగా చేర్చబడ్డాయి''.

పాశ్చాత్యులు గుర్తించిన విధంగా, ఇస్లామీయ ప్రపంచపు ఈ శాస్త్రీయ సాంస్కృతిక అభివృద్ధి పాశ్చాత్య దేశాలలో పునరుద్ధరణకు మార్గాన్ని సుగమం చేసింది. దేవునిని తెలుసుకోగలగడమనేది ఖుర్ఆన్ ద్వారా దైవ సృష్టిపై జరిపే తమ పరిశోధనలనే మార్గంగా తెలుసుకుని, ఆ విధంగా కృషిచేసి జ్ఞానాన్ని ముస్లిం శాస్త్రవేత్తలు పొందగలిగారు. "ముస్లిం శాస్త్రవేత్తలు తరచుగా ఆధ్యాత్మిక జ్ఞానం పట్ల ఆసక్తికలవారుగా ఉంటూనే భౌతిక విశ్వాన్ని తమ ఇస్లామీయ ప్రపంచ దృష్టిలోపునే వీక్షిస్తూ మరియు దైవం యొక్క ఉనికిని, సృష్టికర్తను, ప్రకృతిలోని ఐక్యతకు మరియు సామరస్యానికి గల మూలాన్ని ఋజువు చేశారు'' అని ఎస్‌పాజిటో నొక్కి చెబుతున్నారు.

శాస్త్రీయ సిద్ధాంతాల భావనా చట్రం మరియు ఈ జ్ఞానవృద్ధి పాశ్చాత్య ప్రపంచానికి బదిలీ కావడంతో పాశ్చాత్యులలో అభివృద్ధి మొదలైంది.

**Source : The Islamic Origins of Modern Science.**
**www.harunyahya.com**

References :


1. Jonathan Grupper (Series writer), Islam: Empire of Faith, A documentary by Gardner Films, in association with PBS, 2001.
2. George Rafael "A for Arabs", www.salon.com, Jan 8, 2002; http://www.salon.com/books/feature/2002/01/08/alphabet/
3. John L. Esposito, Islam : The Straight Path, Oxford University Press, 1991, s. 52-53.
4. Bernard Lewis, The Middle East, 1998, p. 266
5. John L.Esposito, Islam : The straight path, s. 54.


**Brother ADNAN OKTAR**



ఈ వ్యాసానికి మూలం అద్నాన్ అక్తర్ గారి "ఇస్లామిక్ ఆరిజిన్ ఆఫ్ మోడరన్ సైన్స్". అద్నాన్ అక్తర్ గారి కలం పేరే '**హారున్ -యహ్యా**'. ఇస్లాం గురించి ప్రపంచానికి తెలియజేయడానికి 30కి పైగా వెబ్‌సైట్స్‌ను ఈయన నిర్వహిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో డాక్యుమెంటరీలు, ఫిల్మ్ లను తయారుచేయించి, తన వెబ్‌సైట్స్ ద్వారా ఇంటర్నెట్ సదుపాయ మున్న అందరికీ ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. వందల సంఖ్యలో పుస్తకాలను, వ్యాసాలను వ్రాశారు. 'హారున్-యహ్యా' గారి పరిశోధనా వ్యాసాలను చాలావరకు శాంతిబాటలో తెలుగులో అందించదలచుకున్నాము. శాస్త్ర విషయాలని తెలుగులో అర్థంచేసుకోవడంలో మీకేమైనా కష్టంగా అనిపిస్తే తెలియజేయమని మనవి చేసుకుంటున్నాం.

హారున్-యహ్యా వెబ్‌సైట్‌నుండి ఆర్టికల్స్‌ను అనుదించి శాంతిబాట మాసపత్రికలో ప్రచురించుకోవడానికి అనుమతినిచ్చారు. వారికి ఈ పత్రికాముఖంగా మా కృతజ్ఞలను తెలియజేసుకుంటున్నాం.

(హారూన్-యహ్యా వెబ్‌సైట్ నుండి ఆర్టికల్స్‌ను అనువదించి పబ్లిష్ చేసుకునే అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలతో- శాంతిబాట టీమ్)

**మనిషి కోతినుండి పరిణామం చెందాడనే**

# డార్విన్ సిద్ధాంతం - శాస్త్రీయ వాస్తవం కాదు.

పై సిద్ధాంతాన్ని తప్పు అని నిరూపించే వ్యాస క్రమంలో ఈ నెల అద్నాన్ అక్తర్ గారి (అందరికీ హారున్-యహ్యా గా ఈయన సుపరిచితమే) వీడియో **THE MIRACLE OF DESIGN IN THE CELL** (Documentary Film) ను <u>www.harunyahya.net</u> నుండి డౌన్‌లోడ్ చేసి తెలుగులో మీకందిస్తున్నాం.

## జీవకణంలో అద్భుత నిర్మాణం

పరిణామ సిద్ధాంతం 19వ శతాబ్దపు మధ్యకాలంలో అభివృద్ధి చెందింది. ప్రస్తుతం మన కాలంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంతో, అప్పటిరోజులను పోలిస్తే, ఆ కాలంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క స్థాయి చాలా చాలా తక్కువస్థాయి అని చెప్పవచ్చు. మనకున్న అధునాతన పరికరాలవంటివి ఆ శతాబ్దంలో అందుబాటులో లేవు కదా! 19వ శతాబ్దపు శాస్త్రవేత్తలు ప్రిమిటివ్ పరికరాలతో సాధారణ ప్రయోగశాలలలో పరిశోధన చేసేవారు. అప్పటికి అందుబాటులో ఉన్న పరికరాలతో బాక్టీరియాను సైతం చూడటం అసాధ్యమే.

అంతేకాకుండా, మధ్య యుగాలనుండి వస్తూ వున్న మూఢవిశ్వాసాల యొక్క ప్రభావం శాస్త్రవేత్తలపై ఉండేది. అటువంటి విశ్వాసాలలోని ఒక మూఢ విశ్వాసం ఏమిటంటే, జీవం అనేది **'ఓ క్లిష్టం కాని రూపం'**. అరిస్టాటిల్ కాలం నాటికి వెనక్కి వెళితే, ఇదే విశ్వాసం అప్పుడూ కొనసాగింది. జీవంలేని పదార్థం తేమగా ఉన్న మాధ్యమంలో యాధృచ్ఛికపు (కాకతాళీయపు) అమరికవలన, జీవమనేది స్వయంగానే ఆరంభమవుతుందని భావించేవారు.

డార్విన్ తన సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసేటప్పుడు, జీవం అనేది సాధారణ (క్లిష్టంకాని) నిర్మాణం కలిగి ఉంటుందనే విశ్వాసం పైనే ఆధారపడ్డాడు. దీనిని ఆమోదించి, డార్విన్ సిద్ధాంతాన్ని సమర్ధించిన మిగిలిన బయోలజిస్టులు (జీవ శాస్త్రజ్ఞులు) కూడా ఈ విధంగానే ఆలోచించారు. జర్మనీలో డార్వినిజాన్ని గొప్పగా సమర్ధించిన 'ఎర్నెస్ట్ హెఖెల్', ఆ రోజుల్లోని మైక్రోస్కోపు క్రింద జీవకణాన్ని ఓ డార్క్ చుక్కలా మాత్రమే చూడగలగడం వలన జీవకణం చాలా సాధారణ నిర్మాణాన్ని కలిగిఉందని అనుకున్నాడు. ఆయన వ్రాసిన వ్యాసాలలోని ఓ వ్యాసం (ఆర్టికల్)లో జీవకణమనేది కార్బన్ యొక్క అల్‌బుమినస్ సమ్మేళనానికి సంబంధించిన సాధారణమైన చిన్న ముద్ద (lump) అని వివరించడం జరిగింది.

ఇలాంటి ఊహలపైనే పరిణామ సిద్ధాంతం ఆధారపడింది. పరిణామ సిద్ధాంతపు ప్రారంభ అన్వేషకులైన హెఖెల్, డార్విన్ మరియు హుక్స్‌లే, లైఫ్ అనేది చాలా సాధారణ (క్లిష్టం కాని) రూపాన్ని కలిగి ఉంటుందని మరియు ఆ సాధారణ రూపంకూడా దానంతట అదే ఏర్పడుతుందని భావించారు.

ఏది ఏమైనా, వారు పొరపాటు పడ్డారు.

డార్విన్ కాలం నుండి, గడచిన ఒకటిన్నర శతాబ్దాల కాలంలో, సైన్స్ అండ్ టెక్నాలజీలో విశేషాభివృద్ధి జరిగింది. 'ఓ సామాన్యమైన కార్బన్ యొక్క అల్‌బుమినస్ సమ్మేళనం యొక్క చిన్న ముద్ద'గా హెఖెల్ వివరించిన జీవకణ నిర్మాణాన్ని, ఆధునిక శాస్త్రవేత్తలు కనుగొనడం జరిగింది. ఆ నిర్మాణాన్ని ఆశ్చర్యంతో చూసిన వీరు మొదట్లో భావించినట్లుగా ఇది అంత సింపుల్ కాదని గ్రహించారు. ఈ జీవకణం డార్విన్ కాలంలో ఊహించడం సాధ్యం కాని ఓ క్లిష్టమైన వ్యవస్థను కలిగి ఉందని తెలుసుకోగలిగారు.

మైఖేల్ డెంటన్ అనే ఒక పేరుపొందిన 'మాలిక్కులర్ బయోలజిస్ట్' (కణజీవ శాస్త్రవేత్త) జీవకణ నిర్మాణాన్ని క్రింది పోలికతో వర్ణించారు.

"మాలిక్యులర్ బయోలజీ (కణజీవశాస్త్రం) ద్వారా కనుగొన్న జీవం యొక్క వాస్తవికతను గ్రహించాలంటే, జీవకణాన్ని వేయి మిలియన్ (అంటే వంద కోట్ల) రెట్లు పెద్దదిగా ఎన్‌లార్జ్ చేయవలసి ఉంది. ఎంత పెద్దదిగా అంటే కంటికి కనిపించని ఈ చిన్న జీవకణాన్ని ఓ ఇరవై కిలోమీటర్ల వ్యాసం ఉన్న వస్తువు సైజులో చూడగలగాలి. అంత పెద్ద సైజులో చూడగలిగితే అప్పుడు ఈ జీవకణం న్యూయార్క్, లండన్‌లాంటి మహాపట్టణాలను కవర్ చేయగలిగే ఓ అతిపెద్ద ఎయిర్‌షిప్‌ను పోలి ఉంటుంది. అప్పుడు మాత్రమే సమంకాని క్లిష్టతను మరియు దీనికి సరిపోయేలాంటి నిర్మాణం కలిగినదాన్ని మనం చూడగలుగుతాం. ఓ పెద్ద రోదసినౌక యొక్క పోర్ట్‌హోల్స్‌ను పోలిన రంధ్రాల్లాంటి రంధ్రాలు మిలియన్ల సంఖ్యలో ఈ జీవకణం యొక్క పై భాగాన ఉంటాయి. నిరంతరంగా మూలపదార్థాలు ఈ రంధ్రాల లోపలికి వెళ్లడానికి, అలాగే లోపలినుండి రావడానికి వీలుగా ఈ రంధ్రాలు తెరుచుకోవడం, మూసుకోవడం చేస్తాయి. మనం గనుక ఇటువంటి ఓ రంధ్రం నుండి లోనికి ప్రవేశిస్తే, మనల్ని గాబరాపెట్టే క్లిష్టమైన మరియు మహత్తరమైన సాంకేతిక విజ్ఞానంతో కూడిన ఓ ప్రపంచాన్ని మనంతట మనమే కనుగొంటాము. (మైఖేల్ డెంటన్, Evolution : A theory in crisis. London: Burnett Books, 1986, p. 328).

ఇప్పుడు ప్రొఫెసర్ డెంటన్‌గారి, రోదసినౌక పోలికను చూద్దాం మరియు చాలా దగ్గరగా ఆ కణంలోని క్లిష్టమైన విషయాన్ని కూడా ...

హార్మోనులతో మన ప్రయాణం మొదలైంది. ఈ హార్మోనులు వాటికోసమే ఓ సరియైన కణం కోసం చూస్తున్నాయి. హార్మోనులు జీవకణాన్ని సమీపించగానే, అవి మొదట తమను లోపలికి వెళ్ళనిచ్చే తలుపు (డోర్) కోసం చూస్తాయి. జీవకణ ద్వారాలు (మేలు మరియు కీడు చేసే వాటిలోని బేధాన్ని) తారతమ్యాన్ని గుర్తించగలిగే సామర్ధ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ ద్వారంచేత ఆపబడ్డ ప్రతీది ముందుగా తనిఖీ చేయబడుతుంది - జీవకణానికి ఇది ఉపయోగమా? కాదా? అని. ఉపయోగకరమైన మాలిక్యూల్స్‌కు

మాత్రమే ఈ ద్వారాలు తెరుచుకుంటాయి.

వైరస్‌లాంటి హానికరమైనదేదైనా కణద్వారంలోనికి ప్రవేశించడానికి ప్రయత్నిస్తే, పరిస్థితి మారిపోతుంది. కణ ద్వారం దానిని హానికరమైనదని విశ్లేషించగానే, దానిని తిరస్కరిస్తుంది. కణ ద్వారం నుండి హార్మోనులు లోనికి ప్రవేశించగానే, వెంటనే అవి కణం యొక్క విధులను నిర్వర్తించే ప్రత్యేకమైన ప్రోటీనుల అదుపులోకి తీసుకోబడతాయి. ఈ ప్రత్యేకమైన ప్రోటీనులనే ఎంజైములంటారు. అవసరమైతే ఈ ఎంజైములు కొత్తగా వచ్చిన హార్మోనులను వెంటనే ఉపయోగంలో (వాడుకలో) పెడతాయి. ఒకవేళ ఆ సమయానికి, ఆ హార్మోనులు అవసరం లేకపోతే, అవి కణం యొక్క స్టోరేజ్ (భద్రపరచే) విభాగంలో ఉంచబడతాయి. దీనినే 'గోల్గి ఆపరేటస్' అంటారు.

కొన్ని అణువులు, అంటే సుగర్ మాలిక్యూల్స్‌ను తీసికెళ్లే ఇన్సులిన్‌లాంటివి, కణ ద్వారాల గుండా వెళ్ళలేని చాలా పెద్ద సైజులో ఉంటాయి. అలాంటి పెద్దవి మరియు ఉపయోగకరమైన మాలిక్యూల్స్ కొరకు జీవకణానికి ఓ ప్రత్యేకమైన నిర్మాణ వ్యవస్థ ఉంది. ఈ కణం యొక్క పొర (కణత్వచం) నుండి వెలుపలకు వచ్చిన ప్రత్యేక ఎపిండేజెస్ ఉంటాయి. బయటవున్న ఇన్సులిన్ ఈ ఎపండేజెస్ ద్వారా లోపలికి ప్రవేశిస్తుంది. అయితే ఇక్కడ కూడా రక్షణకు సంబంధించిన తనిఖీ చేయడం మాత్రం మరచిపోవడం జరుగదు.

కణం లోపలికి వెళ్ళిన తర్వాత ఓ ప్రత్యేకమైన 'తీసుకువెళ్లే ఎంజైములు' ఇన్సులిన్‌పైనున్న సుగర్ మాలిక్యూల్స్‌ని సేకరిస్తాయి.

ఇన్సులిన్ నుండి స్వీకరించిన సుగర్ మాలిక్యూల్స్‌ని, ఎంజైములు మైటోకాండ్రియాకు అందజేస్తాయి. ఈ మైటోకాండ్రియా కణం యొక్క **శక్తినుత్పత్తి చేసే కర్మాగారం.**

మైటోకాండ్రియా విధి ఏమిటంటే శక్తిని కలిగివున్న మాలిక్యూల్స్‌ను విడగొట్టి, కణం ఉపయోగించుకోగలిగే విధంగా ప్రోసెస్ (ప్రత్యేకమైన ప్రక్రియకు లోను) చేస్తాయి. మైటోకాండ్రియాలోని క్లిష్టమైన చర్యల ఫలితంగా ఉత్పత్తి అయిన ఎటిపి ఎనర్జీ (శక్తి) Packs సంబంధిత విభాగాలకు సెల్‌గుండా పంపబడతాయి. చూశారా! లోపరహితమైన ఓ చక్కటి మెకానిజాన్ని (నిర్మాణ విధానాన్ని).

ఎండోప్లాస్మిక్ రెటిక్యులమ్ అని పిలువబడే ప్రత్యేక వాహికలు సెల్‌లోని ఈ పంపిణీని చూసుకుంటాయి.

ఇక జీవకణం యొక్క నూక్లియస్ (కేంద్రకం) గురించి మాట్లాడుకుందాం. ఇది అసాధారణమైన ఓ పెద్ద ఇన్ఫర్మేషన్-ప్రోసెసింగ్ సెంటర్‌ను పోలివుంటుంది. ఇది జీవకణం యొక్క క్లిష్టవ్యవస్థకు 'మెదడు' లాంటిది.

జీవకణం లోపల ఉండేవి, క్రోమోజోములు. వీటిలోని ప్రతీది ఓ పెద్ద డేటా-బ్యాంక్. అంటే బ్యాంకులో డబ్బు ఎలా దాస్తామో, ఈ క్రోమోజోములలో వివరాలు అలా దాయబడి ఉంటాయన్నమాట. క్రోమోజోములు పెనవేసుకున్న DNA గొలుసులను కలిగి ఉంటాయి. ఈ DNA గొలుసులలో కణం యొక్క అన్ని వ్యవస్థలకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రణాళిక (ప్లాన్)లకు సంబంధించిన 'కోడ్' వ్రాయబడి ఉంటుంది. మనం కార్బన్ కి **'C'** అని, హైడ్రోజన్‌కి **'H'** అని ఎలా 'కోడ్' అక్షరాలు పెట్టుకుంటామో, అలాగే వీటిలో వివరాలు వాటి కర్థమయ్యే 'కోడ్'లలో వ్రాసి ఉంచుకుంటాయి.

DNA గొలుసు, భిన్నమైన నాలుగు మాలిక్యూల్స్‌తో కూడిన నిచ్చెన ఆకారాన్ని పోలి ఉంటుంది. ఈ నాలుగు మాలిక్యూల్స్ నిజానికి నాలుగు అక్షరాల అక్షరమాల. ఒకే ఒక DNA మాలిక్యూల్‌లో 'కోడ్' చేయబడిన అపరిమితమైన వివరాలను గనుక అచ్చువేస్తే (ప్రింట్ చేస్తే) ఎన్‌సైక్లోపిడియా బ్రిటానికా లాంటి వాల్యూమ్‌లు (సంపుటాలు) వందల సంఖ్యలో తయారౌతాయి.

కణం ఉపయోగించుకునే భిన్నమైన ఎంజైములను మరియు ప్రోటీనులను వేలసంఖ్యలో ఉత్పత్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికా వివరాలన్నీ (ప్లానులన్నీ) ఈ కోడింగ్ వ్యవస్థ కలిగి ఉంటుంది. జీవకణంలో సంపూర్ణ రూపాన్ని పొందబోయే అన్ని సేంద్రీయ (ఆర్గానిక్) మాలిక్యూల్స్ యొక్క ప్రాజెక్టుల గురించి, సూక్ష్మమైన వాటి వివరాలతో సహా, DNA లో వ్రాయబడి ఉంటాయి.

ప్రోటీన్‌లాంటి సేంద్రీయ (DNA) మాలిక్యూల్ ఉత్పత్తి మొదట జన్యువును గుర్తించడంతో మొదలవుతుంది. ఈ జన్యువు DNA ల మధ్య అవసరమైనటువంటి విషయాలను కలిగి ఉంటుంది.

ఈ జన్యువును గుర్తించే బాధ్యతకై నియమించబడిన ఓ ఎంజైమ్ 'DNA' ను జిప్‌ను తెరచినట్లు తెరుస్తుంది. తరువాత మరో ఎంజైముల సమూహం వచ్చి DNA తీగలను రెండుగా విడదీస్తాయి. ఆ తరువాత మరో ఎంజైమ్ చీలిన ఒక భాగపు ముక్కలపైకి వెళ్ళడం మరియు వేగంగా దానిలోని వివరాలను చదవడం, దానిలో ఉన్న 'డేటా కోడ్'ను కాపీ చేయడం జరుగుతుంది. ఇప్పుడు 'DNA'లోని ఉత్పత్తి ప్రణాళిక (production plan) కు సంబంధించిన ఖచ్చితమైన కాపీ లభించేసింది. ఇక ఉత్పత్తి మొదలెట్టుకోవచ్చన్నమాట.

కాపీ చేయడం పూర్తయ్యాక, ఎంజైములు DNA ను మూసేసి, మరలా దానిని మామూలు స్థితికి తీసుకువస్తాయి.

ఈ విధంగా DNA ను కాపీచేయడం ద్వారా ఉత్పత్తి అయిన వాటిని 'messenger RNA' అంటారు. ఈ 'messenger RNA' జీవకణానికి కావలిసిన ప్రోటీనుల యొక్క ఉత్పత్తి ప్లాన్‌ను కలిగివుంటాయి. (messenger అంటే సందేశాన్ని తీసుకొనిపోయేది).

ప్రోటీన్ యొక్క అసలు ఉత్పత్తి కణంలోని మరో భాగంలో జరుగుతుంది. ఈ structure (సంపూర్ణ నిర్మాణం)నే రిబోజోము అని అంటారు. దీనినే మనం కణం యొక్క ఫ్యాక్టరీ (కర్మాగారం) అని కూడా పిలవవచ్చు.

రైబోజోములో ఉత్పత్తికి సంబంధించిన ఖచ్చితమైన వ్యవస్థ ఉంటుంది. messenger RNA రైబోజోములోని ఒక చివరనుండి లోనికి జారి నెమ్మదిగా పురోగమిస్తుంది. ఈ లోపున ట్రాన్స్‌ఫర్ - RNA (కన్వేయర్స్) మాలిక్యూల్స్ అమినో ఆమ్లాలని రిబోజోమ్‌కు సంపూర్ణ స్థితిలో మరియు సరియైన వరుసలో తీసికెళతాయి. ఈ అమినో యాసిడ్లు ప్రోటీనుత్పత్తికి అవసరమయ్యే భాగాలు. (కన్వేయర్స్ అంటే మోసుకొని పోయేవి).

అమినో ఆమ్లాలు ఇక్కడికి తేబడి సరియైన వరుసలో కలుపబడతాయి

(messenger RNA పైనున్న కోడ్‌కు థాంక్స్). messenger RNA పురోగమిస్తుండగా, దానిలోని 'డేటా కోడ్' కనుగుణంగా అమినో ఆమ్లం గొలుసుకు కలుస్తుంది.

దీని ఫలితమే ఓ కొత్త ప్రోటీన్. అమినో ఆమ్లపు క్రమం (వరుస)లో అతి చిన్న పొరపాటు జరిగినా, తయారైన ప్రొటీన్ ఉపయోగం కాకుండా అయిపోతుంది. అయినప్పటికీ అటువంటి పొరపాట్లు ఇంచుమించు ఎప్పుడూ జరుగవు. ఇక్కడ వరుస అంటే గొలుసుకు, కోడ్ ప్రకారంగా మొదట ఏ అమినో ఆమ్లం కలవాలో, తరువాత మరేది కలవాలో, ఇలా ఓ ప్రత్యేకమైన వరుసలో వచ్చి గొలుసుకు ఒకదాని తర్వాత ఒకటి కలిస్తేనే ప్రోటీన్ మాలిక్యూల్ తయారవుతుంది.

ఉత్పత్తి పూర్తయింది. ప్రోటీన్ రైబోజోముని వదిలి బయటపడుతుంది తన విధిని నిర్వర్తించడానికి.

ఈ అసాధారణ ప్రక్రియలు ఎక్కడో దూరంగా జరగటం లేదు. మీ స్వంత శరీరంలోనే జరుగుతున్నాయి. మేము ఇక్కడ ఈ సంఘటనలు సులభతరంగా చెప్పడం జరిగింది. నిజానికి ఇవి చాలా క్లిష్టమైన ప్రక్రియలు. ఈ ప్రక్రియలు నిరంతరం మీ శరీరంలోని 100 ట్రిలియన్ (1000,000,000,000 - లక్ష కోట్ల) జీవకణాలలోని **ప్రతీ జీవకణంలో** పునరావృత్తమౌతూనే ఉన్నాయి.

పరిణామ సిద్ధాంతం యొక్క సూత్రధారులు భావించినట్లు జీవకణమనేది 'కార్బన్ యొక్క అల్బుమినస్ సమ్మేళనపు ఓ సాధారణ చిన్న ముద్ద కాదు. ఈ జీవకణం, పైన వివరించినట్లు ఓ అసాధారణమైన నిర్మాణాన్ని కలిగి ఉంది. పరిణామ సిద్ధాంతం చెప్పినట్లుగా, ఇంత చక్కటి (దివ్యమైన) వ్యవస్థ ఖచ్చితంగా ఏదో ఓ ఛాన్సు వలన (అంటే యాదృచ్ఛికంగా) ఏర్పడగలిగేది కాదు. జీవమనేది అనుకోకుండా దానికదే తయారైపోతే, ఇంత చక్కగా సిస్టమేటిక్‌గా ఇలాంటి ప్రక్రియలు సాధ్యమా?

ఇది అంతా ఒకరు డిజైన్ చేశారు. ఆ ఒకరు మరెవరో కాదు. మన సృష్టికర్త. **ఒక పాత ఇనుప సామానుల గొడౌన్‌లో, పాత ఇనుప ముక్కలు మొ॥వి అన్నీ వాటంతట అవే కలిసిపోయి, ఓ కారు తయారైపోయి బయటకు వస్తుందా?** ఆలోచించండి. ఈనాడు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పబడిన ఫ్యాక్టరీలలో జరిగే సిస్టమాటిక్ ప్రోసెస్‌ల కంటే కూడా క్లిష్టమైనవి, కంటికి కనిపించని ఓ చిన్న జీవకణంలో జరుగుతున్నాయంటే, దానికి డిజైన్ చేసినవాడు లేడా? పరిణామ సిద్ధాంతం అనేది ఓ సిద్ధాంతం మాత్రమే. నిరూపించబడిన వాస్తవం కాదు. నిరూపించబడితే అది 'సైన్స్' అయ్యేది. ఈ సిద్ధాంతం వాస్తవమని నిరూపించలేకపోయారు. కాని 'తప్పు' అని నిరూపణ అయింది. ఆ వివరాలు కూడా త్వరలో మీకు ఇన్షాఅల్లాహ్ అందించబడతాయి.

కణజీవశాస్త్రం యొక్క అన్ని వివరాలు తెలిసి పూర్తిగా అర్థమయ్యాక, పరిణామ సిద్ధాంతానికి ఓ పెద్ద దెబ్బే తగిలింది. ఈ రోజు ప్రపంచంలోని సుప్రసిద్ధమైన శాస్త్రవేత్తలు జీవకణంలో సమకూరిన జీవం యాదృచ్ఛికంగా ఉత్పత్తి కాలేదన్న సత్యాన్ని అంగీకరించారు. జీవం యొక్క అన్ని దశలలోనూ ఉత్తమ నిర్మాణముందని వారు అంగీకరించారు. వారిలోని ఒకరైన మైఖేల్ బెహె అనే ఓ పేరున్న అమెరికాలోని బయోకెమిస్ట్రీ ప్రొఫెసర్ (జీవరసాయన శాస్త్ర ఆచార్యుడు), ఆధునిక సైన్స్ ద్వారా చెప్పబడిన జీవకణ నిర్మాణం యొక్క వాస్తవాన్ని క్రింది విధంగా వివరించారు:

''ఈ కణనిర్మాణం యొక్క ముగింపు ఓ శాస్త్రీయమైనది, ఓ ప్రయోగాత్మకమైనది. ఇది పూర్తిగా విశ్వం మరియు జీవంకై ఉద్దేశింపబడిన గమనించదగ్గ వ్యవస్థపై సంపూర్ణంగా ఆధారపడింది. ఇవి ఇంటెలిజెంట్ ఏక్టివిటీ (తెలివైన క్రియాత్మకశక్తి) యొక్క ఫలితం అని నేననుకుంటున్నాను. మరియు నేను స్పష్టం చేయాలనుకున్న దేమిటంటే, ఈ ఐడియా పురోగమిస్తున్న సైన్స్ నుండి వచ్చిందని, మనకి తెలియని దేనినుండో కాదని, ముఖ్యంగా గత 50 సం॥లలో మనమేమీ నేర్చుకున్నామో దాని నుండే వచ్చిందని.''

నిజానికి సైన్స్ తెలియజేసేదేమిటంటే conscious సృష్టి ఫలితంగా అన్ని జీవరాశులూ, ఉనికిలోనికి వచ్చాయి. ఈ విశ్వం యొక్క జీవరాశులపై పూర్తిగా జ్ఞానమున్న ఓ శక్తే ఈ సృష్టిని ఉనికిలోనికి తెచ్చిందన్న మాట. కనీసం ఒకే ఒక జీవకణంలో సైతం, ఉనికిలో ఉన్న క్లిష్ట వ్యవస్థలను వివరించలేకపోయిన, పరిణామ సిద్ధాంతం, జీవుల శరీరాలలోని నిర్మాణాలను వివరించడంలో కూడా పూర్తిగా ఓటమి పాలైంది.

*ఉదాహరణకు, పక్షి రెక్కలోని ఏరోడైనమిక్స్‌ని ....*

*సాలెపురుగుయొక్క ఆశ్చర్యకరమైన వేటాడే పద్ధతులని ....*

*ఓ పురుగు ఆకును పోలినట్లు మారిపోవడం, తద్వారా ఉపాయంతో చూపరుల దృష్టికి కన్పించకుండా ఉండడాన్ని ....*

*సీతాకోకచిలుక రెక్కలపై కంటిని పోలిన డిజైన్‌లని ....*

*జంతువులలో భావ వ్యక్తీకరణని ....*

పరిణామ సిద్ధాంతం వివరించలేదు.

వీటిని సృష్టించిన సృష్టికర్తే వివరించగలడు.

**పూర్తి వివరాలతో చక్కగా (లోపరహితంగా) నిర్మితమైన ఈ జీవం, స్పష్టంగా ఉత్తమ సృష్టి యొక్క ఫలితమే గాని యాదృచ్ఛికం కాదు.**

*సృష్టికర్త తన సృష్టిగురించి చెబుతున్న కొన్ని వాక్యాలు, ఈ క్రింద ఇవ్వబడినవి.*

**"నీవు కరుణామయుని సృష్టిలో ఎలాంటి క్రమరాహిత్యాన్నీ చూడలేవు. కావాలంటే మరొకసారి చూడు, అందులో నీకేదైనా లోపం కన్పిస్తున్నదా? మళ్ళీ మళ్ళీ చూడు, నీ చూపులు అలసిపోయి విఫలమై వెనుకకు తిరిగివస్తాయి"**
(దివ్య ఖుర్'ఆన్ 67:3-4)

ఎప్పుడో 1400 సం॥ల క్రితం చెప్పిన సృష్టికర్త మాటలలోని సత్యాన్ని ఇప్పుడు తెలుసుకుంటున్నారు.

**"వారు సృష్టికర్త లేకుండా తమంతట తామే పుట్టారా? లేక వారు తమకు తామే సృష్టికర్తలా? లేక వారు భూమినీ, ఆకాశాలనూ సృష్టించారా? ....."** (దివ్య ఖుర్'ఆన్ 52:35-36)

పరిణామ సిద్ధాంతాన్ని ఇన్నాళ్ళు అడ్డుపెట్టుకొని దేవుడు (సృష్టికర్త) లేడని వాదించే నాస్తికులకు, ఈ సిద్ధాంతానికి నూకలు చెల్లిపోవడంతో, దారి లేకుండా పోయింది. నాస్తికులలో జ్ఞానమున్నవారికి ఈ క్రింది పలుకులు ఆలోచింప చేస్తాయని అనుకుంటున్నాము.

"అయితే మీరు ఒంటెలను చూడరా అవి ఎలా సృష్టించబడ్డాయో? ఆకాశాన్ని చూడరా అది పైకి ఎలా ఎత్తబడిందో? కొండలను చూడరా అవి ఎలా పాతిపెట్టబడ్డాయో? భూమిని చూడరా అది ఎలా పరచబడిందో? (దివ్య ఖుర్'ఆన్ 88:17-20)

"ఆయన ఏ వస్తువును చేసినా చక్కగానే చేశాడు ....." (దివ్య ఖుర్'ఆన్ 32:7)

ఈ ఆర్టికల్ చదివిన తరువాత **MIRACLE IN THE CELL** వీడియో చూడండి.

*మన సృష్టికర్త 'అల్లాహ్' వందల సంవత్సరాల క్రితం 'ఖుర్'ఆన్' ద్వారా తెలియజేసిన సృష్టిలోని మర్మాలనూ, వాటిని వాస్తవమని నిరూపించిన ఆధునిక శాస్త్ర పరిశోధనలను, ఇన్షాఅల్లాహ్, ఒకటొకటిగా ఈ శీర్షికలో పాఠకులకు అందించాలనుకుంటున్నాం.*

# రాతియుగం ?

అటువంటిదేమీ లేదు.
రాతియుగం అనే చారిత్రక వర్ణన
పూర్తిగా అసత్యం.

ఈ చారిత్రక అసత్యాన్ని
పూర్తి వివరాలతో, సాక్ష్యాలతో
ఖుర్'ఆన్ వెలుగులో
త్వరలో ఇన్షాఅల్లాహ్
మీ ముందుంచుతాం.

| జ్ఞానం | నాస్తికుల అజ్ఞానం పై ప్రత్యేక శీర్షిక | అజ్ఞానం |
|---|---|---|

తమను తాము జ్ఞానులుగా చెప్పుకునే వారిలో జ్ఞానమెంత? విజ్ఞాన వేదికల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నామనే వారిలో జ్ఞానమెంత? నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, అంతే జ్ఞానం వీరందరిలోనూ ఉంటుందని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు గానీ, అంతటి అజ్ఞానులు వారిలో ఉన్నారని మాత్రం చెప్పగలను. ఈ శీర్షికకు 'జ్ఞానం-అజ్ఞానం' అని పేరు పెట్టడానికి గల కారణాన్ని క్రింది మూడు ఉదాహరణల ద్వారా తెలియజేస్తున్నాను.

ఉదాహరణకు ఏయే దేశాలలో సగటున మనుష్యులు ఎంత ఎత్తు కలిగి ఉంటారనేది సర్వేచేసి ఫలితం చెప్పాలంటే, గణాంకశాస్త్రం ప్రకారం ఏవరేజ్ (సరాసరి) అనే పద్ధతి నుపయోగించి, ఓ దేశంలో కోటిమంది ఉంటే, కోటిమంది యొక్క పొడవులను కలిపి, ఆ పొడవుల మొత్తాన్ని కోటిచేత భాగిస్తే, ఆ దేశంలోని సరాసరి ఎత్తు తెలుస్తుంది లేదా కోటిమందినీ సర్వే లోకి తీసుకోవడం కష్టమైనదీ, ఖర్చుతో కూడుకున్నదనిపిస్తే, కొంతమందినే ఎన్నుకుని కూడా సర్వే చేయవచ్చు. దీనివలన మనకి తెలిసేదేమిటంటే ఏయే దేశాలలో మనిషి యొక్క సగటు ఎత్తు ఎంతో మనకి తెలుస్తుంది. ఇటలీలో మనుష్యులు బాగా పొడుగ్గా ఉంటారని, చైనాలో చాలా చిన్నగా ఉంటారని .... ఇలా ఓ అంచనా కోసమే ఇది ఉపయోగపడుతుంది. సగటు ఎత్తు 5 అడుగుల 2 అంగుళాలుగా ఉన్న దేశంలో మనకు 7 అడుగుల పొడవున్న మనిషి కనిపించవచ్చు. ఇది ఎలా సాధ్యం? అనుకోనవసరం లేదు. సరాసరి ఎత్తుకి కొంచెం అటూ ఇటూగా ఉంటారు.

**అయితే, అంచనాలను, అలాగే కొన్ని లెక్కలను నిజంగా తీసుకుని, అవి ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఉపయోగించాలి అనే విషయాన్ని ఆలోచించకుండా, నిజజీవితంలో యథేచ్ఛగా ఉపయోగిస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో తెలుసుకోవడానికి ఓ చక్కటి ఉదాహరణ :**

చాలా కాలం క్రితం ఓ స్టాటిస్టిక్స్ పుస్తకంలో ఈ ఉదాహరణ గురించి చదివాను. రచయిత పేరు గుర్తులేదు. ఆ ఉదాహరణ ఏమిటంటే, ఓ కుటుంబం వేరే ఊరికి ప్రయాణమై నడుస్తూ వెళుతున్నారు. దారిలో చిన్న నది తగిలింది. ఆ నదిలోతు ఎంతో వారికి తెలియలేదు. అటుగా వస్తున్న ఓ వ్యక్తిని, కుటుంబ యజమాని "బాబూ! ఇక్కడ నది లోతు ఎంత ఉంటుంది' అని అడిగాడు. అతను సమాధానంగా 3 అడుగులని చెప్పాడు. అంటే నది మధ్యలో లోతు : 3 అడుగులు. ఈ కుటుంబ యజమాని లెక్కల మాష్టారుగా పనిచేస్తున్నాడు. వెంటనే, ఆయన తన జేబులోంచి కాగితం తీసి ఓ లెక్క చేశాడు. అదేమిటంటే, తన కుటుంబం యొక్క సగటు ఎత్తు ఎంత అని తెలుసుకునే లెక్క. తన పొడవు 6 అడుగులు, తన భార్య పొడవు 5 అడుగులు. తన పెద్ద కొడుకు ఎత్తు 2 అడుగుల 10 అంగుళాలు, చిన్న కొడుకు ఎత్తు 2 అడుగుల 2 అంగుళాలు. మొత్తం కలిపితే 16 అడుగులు వచ్చింది. వారు నలుగురు కనుక ఈ 16 అడుగులని 4 చేత భాగించాడు. ఫలితంగా సరాసరి ఎత్తు 4 అడుగులుగా వచ్చింది. నదిలోతు 3 అడుగులు కాబట్టి, తన కుటుంబం యొక్క సగటు ఎత్తు 4 అడుగులు కనుక, నది లోతుకంటే తమ కుటుంబపు సగటు ఎత్తు ఓ అడుగు ఎక్కువగానే ఉందని, క్షేమమే అని తలంచి, ఆ లెక్కల మాష్టారు తన భార్య బిడ్డలతో సహా నదిలోకి దిగి, అవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. తీరా ఒడ్డుకి చేరుకున్నాక చూస్తే తన ఇద్దరు పిల్లలు కనిపించలేదు. వారు నదిలో మునిగిపోయారు. మాష్టారుకి అర్థం కాలేదు. మరోసారి లెక్కగట్టాడు. ఈసారి కూడా ఫలితం 4 అడుగులే వచ్చింది. **లెక్కను కరెక్టుగా చేసినందుకు ఇతను జ్ఞానమున్నవాడు అవుతాడా?** లేక మునిగిపోకుండా ఉండాలంటే అందరి ఎత్తు 3 అడుగులు దాటి ఉండాలనే చిన్న విషయాన్ని ఆలోచించనందుకు **ఇతను అజ్ఞాని అవుతాడా?**

నిజంగా ఈ జ్ఞానిలో ఎంతో అజ్ఞానం ఉంది.

రెండవ ఉదాహరణ: ఏదైనా ఓ ఎలక్షన్‌కి సంబంధించి, మీడియా వారు ముందస్తుగా ఎగ్జిట్ పోల్ సర్వే చేసి, ఫలితాలు రాకముందే ఎవరెవరికి ఎన్ని సీట్లు వస్తాయో అంచనా వేసి ప్రచురిస్తారు. అయితే ఈ సర్వేలో అందరినీ కాకుండా, కొంతమంది ఓటర్లను మాత్రమే ఎన్నుకుని, శాస్త్రీయంగా వారికున్న ఓ పద్ధతి ద్వారా, వారిపై సర్వే జరుపుతారు. ఇది కూడా ఓ అంచనాయే. అంతేగాని నిజం కాదు. ఒకొక్కసారి వీరు చెప్పే ఫలితాలు పూర్తిగా తారుమారయ్యే అవకాశం కూడా ఉంది. ఎన్నోసార్లు అలాగే జరిగింది. ఇదంతా చేసింది జ్ఞానమున్న వారే. వారు చెప్పింది 'తప్పు' అయింది కాబట్టి వారిని అజ్ఞానులు అనుకోకూడదు. ఎందుకంటే వారు ఓ శాస్త్రీయ పద్ధతి ప్రకారమే లెక్కగట్టారు. అయితే, ఫలితాలు తాము చెప్పినట్లు రాకపోయినా సరే, తమ అంచనాలు గాని, తమ పద్ధతులుగాని చాలా ఖచ్చితమైనవని గుడ్డిగా వాదిస్తే గనుక వారు అసలుసిసలు అజ్ఞానులే అవుతారు. అలా కాకుండా తప్పు ఎక్కడుందో తెలుసుకోవడానికి ప్రయత్నించే వారు, పరిశోధించే వారే జ్ఞానులు. దీనిని బట్టి జ్ఞానులలో జ్ఞానం ఉన్నవారే కాదు, అజ్ఞానం ఉన్నవారు కూడా ఉంటారు.

**ఇక చివరి ఉదాహరణ:**

ఓ ఊరిలో చాలా స్కూళ్ళు ఉన్నాయి. అందులో ఓ స్కూల్లో విద్యార్థులందరూ క్రమశిక్షణతో, వినయవిధేయతలతో శ్రద్ధగా చదువుకుంటున్నారు. అది ఆదర్శ పాఠశాల. అయితే మిగతా స్కూళ్లలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. ఆయా స్కూళ్లలో విద్యార్థులు అసభ్యంగా, అల్లరిగా, క్రమశిక్షణారాహిత్యంతో ప్రవర్తిస్తున్నారు. ఓ జ్ఞాని అలాంటి ఓ స్కూలుకి వెళ్లాడు. పరిస్థితులు చూశాడు. ఆయనకు నచ్చలేదు. మరో స్కూలుకి వెళ్లాడు. అక్కడా అదే పరిస్థితి. మరో రెండు, మూడు స్కూళ్లని చూశాక, ఈ జ్ఞాని ఆ ఊరిలోని విద్యార్థులందరూ ఒకలాంటివారే అనే నిర్ణయానికి వచ్చాడు. అయితే ఆ ఊరిలోనే ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థుల గురించి అతనికి తెలిసింది. కాని ఆయనకు నమ్మకం కలగ లేదు. ఆ స్కూలు కూడా అటువంటిదేనని అతని నమ్మకం. ఎలాగైనా అది నిరూపించాలి. ఆ స్కూలులో కూడా ఓ చెడునడతగల విద్యార్థి ఉన్నాడు. అతడు ఈ జ్ఞానికి ఆదర్శ పాఠశాల గురించి తప్పుడు సమాచారమిచ్చాడు. జ్ఞానికి చాలా సంతోషం కలిగింది. తను కోరుకున్నది కూడా అదే. ఆ స్కూలు గురించి కూడా చెడ్డగా చాటాలి.

తను ఆ విద్యార్థి ద్వారా విన్నది నిజమా? కాదా? అనేది అతను తెలుసుకోవడానికి ప్రయత్నించలేదు. అల్లరి కుర్రాడి మాటనే వాస్తవంగా తీసుకుని తన నమ్మకమే నిజమని లేదా తను ఊహించినదే నిజమని చాటించాడు. కాబట్టి ఈ జ్ఞానికి ముందు 'అ' అనే అక్షరాన్ని తగిలించి 'అజ్ఞాని'గా పిలవొచ్చు.

అయితే ఇతను నిజమైన జ్ఞానిగా మారాలంటే ఏం చేయాలి? ఆదర్శ పాఠశాలలోని విద్యార్థుల ప్రవర్తన బాగుండటానికి ఆ స్కూలు యాజమాన్యం ఎటువంటి నియమావళిని ఏర్పరచింది, ఇంకా ఏయే కారణాల వలన ఆ విద్యార్థులు ఆదర్శప్రాయంగా ఉన్నారో తెలుసుకుని, వాటిని మిగతా స్కూళల్లో కూడా అమలు చేయడానికి ప్రయత్నిస్తే, అప్పుడు ఈ జ్ఞాని అసలు సిసలు జ్ఞానమున్నవాడుగా గుర్తింపబడతాడు.

---

**ఈ నెల నేను ఎన్నుకున్న నాస్తిక జ్ఞాని పేరు:** ఇ.ఏ. జబ్బార్

ఈయన వ్రాసిన వ్యాసం: **ఖురాన్ నన్ను హేతువాదిని చేసింది.**

ప్రచురించిన పత్రిక పేరు : **నాస్తిక యుగం**, సంపుటి 4, సంచిక 1,2. **ఎడిటర్**: గౌ॥ జయగోపాల్

పత్రిక చిరునామా: 10-15-3, పిఠాని వీధి, విశాఖపట్నం - 530 002

(మళయాల మూలాన్నుండి తెలుగులోకి సోదరి బి.లీల అనువదించారు. ఇ.ఎ. జబ్బార్ కేరళ యుక్తివాది సంఘంలో కార్యవర్గ సభ్యులు, 'యుక్తిరేఖ' అనే పత్రికలో వీరి రచనలు వస్తుంటాయి. ఈ వ్యాసాన్ని ఆ పత్రిక నుండే గ్రహించారట)

**ఈ (అ)జ్ఞాని ఖుర్'ఆన్‌ను అర్థం చేసుకునుంటే, మంచి విజ్ఞానాన్ని పొంది ఉండేవాడు. కాని నాస్తికుల మూర్ఖపు దారిలో నడుస్తూ వివేకాన్ని కోల్పోయాడు. నేను వ్రాసిన వివరణలను మరియు వ్యాసంపై నేను చేసిన విమర్శలను ఇ.ఏ. జబ్బార్ చదివితే, ఇన్షా అల్లాహ్, అతను భవిష్యత్తులో 'ఖుర్'ఆన్ నాకు వివేకాన్నిచ్చింది' అని వ్రాసే అవకాశం ఉంది.**

---

దివ్య ఖుర్'ఆన్‌లో అల్లాహ్ అవిశ్వాసుల నుద్దేశించి ఇలా అన్నారు:

**"మీరు నా వాక్యాలను శాస్త్రీయ పరిశీలన చేయకుండానే ఇట్టే తిరస్కరించారు .... "** (దివ్య ఖుర్'ఆన్ 27:84)

ఇ.ఏ. జబ్బార్, తాను ఖుర్'ఆన్ చదివానని, ఆ గ్రంథం తనని హేతువాదిని చేసిందని వ్రాశారు. పై వాక్యాన్ని చదివి ఉండడు. తను ఎవరో మత బోధకుడ్ని అడిగినప్పుడు, ఆయనిచ్చిన సమాధానాలను వాస్తవాలుగా స్వీకరించాడు గాని తను స్వంతంగా అధ్యయనం చేయలేకపోయాడు.

ముహమ్మద్(స) వారిచే ఇస్లాం ధర్మం పునరుద్ధరణ జరగక ముందు అరేబియా ఎలా ఉండేదో, ఆ తర్వాత ఓ శతాబ్ద కాలంలో అరేబియా సంస్కృతి, ఉన్నతి మిగతా దేశాలకు ఎలా తలమాణికంగా కాగలిగాయో? దాదాపు ప్రపంచంలోని నగభూభాగంపై ఈ ధర్మం ఎటువంటి ప్రభావం చూపగలిగిందో? తదితర అంశాలపై ఏ విధమైన దృష్టి పెట్టకుండా, అవాస్తవాలను నిజాలుగా చిత్రీకరిస్తున్న ఇటువంటి వ్యక్తులు నాస్తికులలో ఉండటంలో ఆశ్చర్యపోవలసిన అవసరం ఎంత మాత్రమూ లేదు. ఇది సర్వసాధారణ విషయమే.

వీరు కాలేజీలో ఓ డిగ్రీ సంపాదించుకుని, మేధావులుగా భ్రమిస్తారు. **'చదవక ముందు కాకరకాయ అని, చదివిన తరువాత కీకరకాయ అన్నట్లు'** ఉంటుంది వీరి ప్రవర్తన. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిన అమెరికాలో ప్రతీయేటా 20,000 మంది అమెరికన్లు (విద్యావంతులు, అత్యంత ప్రతిభ కలవారు) ఇస్లాం ధర్మాన్ని ఎందుకు స్వీకరిస్తున్నారు! అందులో 16,000 మంది స్త్రీలే.

**సరే ఇక వ్యాసం విషయానికొద్దాం.**

అతని వ్యాసం క్రింది పేరాతో మొదలైంది.

**"అల్లాహూ అక్బర్ ......**

**అషాదు అన్‌లా ఇలాహ ఇల్లల్లాహ్ ......."**

**"నా తల్లి గర్భంలోంచి భూమ్మీద పడగానే ఈ కేక నన్నెంతో కలవర పరచింది. ఆ కేకవిని అర్థం చేసుకోలేక నేను ఏడ్చాను. అపుడు తల్లి తన చనుబాలిచ్చి లాలించింది. ఆ తర్వాత, కొన్నేళ్లకి మసీదు, గోపురాల నుంచి వచ్చే ఆ కేకలకి అర్థం తెలుసుకున్నాను"**

చూశారా! ఇతను పుట్టగానే ఎందుకు ఏడ్చాడో పుట్టిన వెంటనే తెలుసుకోగలిగాడు. పుట్టుకతోనే జ్ఞాని అనే భావన ఉంది ఇతనిలో. ఈ పైత్యం బహుశా నాస్తిక వ్యాధి వలన కలిగిందో? లేక మరేదైనా దీనికి కారణమో? పాఠకులే తేల్చాలి.

ఈ వ్యాసంలో ఇచ్చిన ఖుర్'ఆన్ వాక్యాల అనువాదాలన్నీ తప్పులతో కూడి ఉన్నాయి. రచయిత తప్పుగా వ్రాసి ఉండవచ్చు. **మరి పత్రిక ఎడిటర్ గారు ఏమి చేస్తున్నారు?**

అవి తప్పా? ఒప్పా?

అని చెక్ చేసుకోవాలనే ఇంగితజ్ఞానం కూడా లేని ఓ వ్యక్తిని ఎడిటర్‌గా ఎన్నుకుని నాస్తికులు తమ మేధా సంపత్తిని బయటపెట్టారు. ఎడిటర్‌గారు తన క్వాలిఫికేషన్స్‌ని పత్రికలో ఇవ్వలేదు. ఈయన ఇంగ్లీష్ భాషను అర్థం

చేసుకోగలిగితే, ఈయన పుట్టక ముందునుండే అందుబాటులో ఉన్న ఇంగ్లీషు అనువాదపు ఖుర్'ఆన్‌ని చదివితే, తమ పత్రికలో ప్రచురించిన వ్యాసంలోని అనువాద లోపాలు అర్ధమయ్యేవి.

వ్రాసిన వ్యక్తి

(1) ముస్లిం కుటుంబంలో పుట్టాడు,
(2) దేవుడు లేడన్నాడు,
(3) ఖుర్'ఆన్ తప్పు అన్నాడు

- ఓహో, అమోఘం, ఇంతకంటే కావలిసిందేముంది అని చంకలు గుద్దుకుంటూ అచ్చువేసేసారు సదరు గౌరవనీయులైన ఎడిటర్‌గారు.

**'కల్పితాలను శాస్త్రదృష్టి తిరస్కరిస్తుంది'** అనే హెడ్డింగ్‌తో పత్రిక యొక్క 4వ పేజీలో ఖుర్'ఆన్ యొక్క 2వ అధ్యాయంలోని 22వ వాక్యాన్ని ఇలా తప్పుగా అనువదించి ఇచ్చారు :

**"భూమి చదరంగా ఉంది, ఆకాశం దానిపై కప్పుగా ఉంది"**

అసలు అనువాదమేమిటంటే,

**"మీ కొరకు భూమిని పాన్పుగానూ, ఆకాశాన్ని కప్పుగాను సృష్టించినవాడూ, పై నుండి వర్షాన్ని కురిపించి, తద్వారా అన్ని రకాల పంటలు పండే ఏర్పాటు చేసి మీకు ఉపాధి కల్పించిన వాడూ ఆయనే! ఇది మీకు తెలిసినప్పుడు ఇతరులను అల్లాహ్‌కు సమానులుగా నిలబెట్టకండి"**

(దివ్య ఖుర్'ఆన్ - అనువాదం : షేక్ హమీదుల్లా షరీఫ్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, హైదరాబాద్)

"[He] who made for you the earth a bed [spread out] and the sky a ceiling and sent down from the sky, rain and brought forth thereby fruits as provision for you. So do not attribute to Allah equals while you know [that there is nothing similar to Him].

(Sahee International, AbulQasim Publishing House, Riyadh)

జబ్బార్‌గారి వాదనేమిటంటే 'భూమి చదరంగా ఉంది' అని ఖుర్'ఆన్ చెబుతుంది. ఇది సైన్స్‌కి వ్యతిరేకం.

ఈ వాక్యం భూమి యొక్క ఆకారాన్ని తెలియజేసేది కాదు. భూమి, ఆకాశాలు మనకి ఏవిధంగా ఉపయోగపడేలా చేయడం జరిగిందో వాటిని సృష్టించిన అల్లాహ్ చెబుతూ, మీకు ఇంత మేలుచేసిన అల్లాహ్‌తో మరొకరిని సమానం చేయవద్దని స్పష్టంగా ఈ వాక్యంలో చెప్పడం జరిగింది.

పూర్వకాలంలో, భూమి బల్లపరుపుగా ఉండేదని ప్రజలు విశ్వసించేవారు. చాలా శతాబ్దాల వరకు, వ్యాపార నిమిత్తం చాలా దూరం వెళ్లాలంటే, భూమి యొక్క అంచునుండి క్రిందకు పడిపోతామేమోనని భయపడుతుండేవారు. మొదటిసారిగా సర్ ఫ్రాన్సిస్ డ్రేక్ 1577లో చేసిన నౌకాయానంద్వారా భూమి గోళాకారంలో ఉందని నిరూపించాడు.

ఒకదాని తర్వాత మరొకటిగా ఏర్పడే రాత్రి, పగళ్ళకు సంబంధించిన క్రింది ఖుర్'ఆన్ వాక్యాన్ని గమనించండి.

**"అల్లాహ్ రాత్రిని పగలులోకీ, పగలును రాత్రిలోకీ చొప్పించటాన్ని నీవు చూడటం లేదా?"** (దివ్య ఖుర్'ఆన్ 31:29)

ఇక్కడ చొప్పించటం అంటే రాత్రి నెమ్మదిగా, క్రమంగా పగలులోకి మారడం, అలాగే పగలు నెమ్మదిగా, క్రమంగా రాత్రిలోకి మారడం అన్నమాట. ఈ దృగ్విషయం భూమి గుండ్రంగా ఉంటేనే జరుగుతుంది. ఒకవేళ భూమి బల్లపరుపుగా గనుక ఉంటే, అకస్మాత్తుగా రాత్రి పగలులోకి, అలాగే పగలు రాత్రిలోకి మారుతుంది.

క్రింది వాక్యం కూడా పరోక్షంగా భూమి యొక్క గోళాకార రూపాన్నే సూచిస్తుంది.

**"ఆయన ఆకాశాలనూ, భూమినీ (in true proportions) సృష్టించాడు. ఆయనే పగటిని రేయితోనూ, రేయిని పగటితోనూ చుట్టివేస్తాడు"** (దివ్యఖుర్'ఆన్ 39:5)

పై వాక్యం యొక్క అరబీ మూలంలో 'కవ్వారా' అనే పదం ఉపయోగించబడింది. దీని అర్ధం 'ఒకదానిపైనొకటి ఆవరించడం' లేదా 'చుట్టడం' - తలపై తలపాగా చుట్టినట్లు. రాత్రిని పగలు ఆవరించడం గాని లేదా చుట్టడం గాని సాధ్యం అయ్యేది భూమి గోళాకారంలో ఉన్నప్పుడే.

భూమి బంతిలాగా ఖచ్చితంగా గుండ్రంగా ఉండదు. జియోస్ఫెరికల్ ఆకారం. ధృవాల దగ్గర బల్లపరుపుగా ఉంటుంది. క్రింది ఖుర్'ఆన్ వాక్యం భూమి యొక్క ఆకారాన్ని వర్ణిస్తుంది.

**"ఆ తర్వాత ఆయన నేలను పరిచాడు"** (దివ్య ఖుర్'ఆన్ 79:30)

పై వాక్యంలోని అరబీ మూలంలో వాడిన పదం 'దహాహా' కు మరో అర్ధం, 'ఆస్ట్రిచ్ గ్రుడ్డు'. ఆస్ట్రిచ్ అనే పక్షి గ్రుడ్డు భూమి యొక్క 'జియో స్ఫెరికల్' ఆకారాన్ని కలిగియుంటుంది. ఈ అర్ధాన్ని గనుక తీసుకుంటే, పై వాక్యం

**"ఆ తర్వాత ఆయన నేలను ఆస్ట్రిచ్ గ్రుడ్డులా చేశాడు"** అవుతుంది.

ఈ విధంగా ఖుర్'ఆన్ సందేశం అందే సమయానికి భూమి బల్లపరుపుగా ఉంటుందని బాగా వ్యాప్తిలో ఉన్నప్పటికిని, భూమి యొక్క ఆకారాన్ని వివరించడం జరిగింది. సైన్స్‌కు వ్యతిరేకం ఎంతమాత్రం కాదు.

**మరొక తప్పుడు అనువాదం :**

**"ఉదయం నుంచి సాయంత్రం దాక సూర్యుడు పయనిస్తూనే వుంటాడు. రాత్రివేళ విశ్రాంతి తీసుకుంటాడు"** (దివ్య ఖుర్'ఆన్ 36:38)

రాత్రివేళ విశ్రాంతి తీసుకుంటాడా? నిజమా? జబ్బార్!

**వాస్తవ అనువాదం :** (సందర్భం పూర్తి కావడానికి తరువాత వచ్చే మరో 2 వాక్యాలను ఇక్కడ అదనంగా ఇవ్వడం జరిగింది)

**"ఇక సూర్యుడు - అతడు తన నిజస్థానం దిశగా పయనిస్తున్నాడు. ఇది మహా శక్తిమంతుడూ, గొప్ప జ్ఞానీ అయిన దేవుడు నిర్దేశించిన నియమావళి.** ఇక చంద్రుడు, అతడి కొరకు మేము దశలను నిర్దేశించాము. వాటిని దాటుకుంటూ వెళ్ళి, చివరకు అతడు మళ్లీ

ఎండిన ఖర్జూరపు కొమ్మ మాదిరిగా మారిపోతాడు. చంద్రుణ్ణి పట్టుకోవటం సూర్యుడి తరం కాదు. అదే విధంగా రాత్రి, పగలును దాటి పోజాలదు. అవన్నీ వేర్వేరు కక్ష్యలలో తేలియాడుతూ ఉన్నాయి''
**(దివ్య ఖుర్'ఆన్ 36:38-40)**

"And the sun runs [on course] toward its stopping point. That is the determination of the Exalted in Might, the Knowing. And the moon - We have determined for it phases, until it returns [appearing] like the old date stalk. It is not allowable [i.e. possible] for the sun to reach the moon, nor does the night overtake the day, but each, in an orbit, is swimming. [The Qur'an 38:38-40]

(Sahee International, AbulQasim Publishing House, Riyadh)

పై వాక్యంలో సూర్యుడు, చంద్రుడు యొక్క కక్ష్యలు వేర్వేరు అని అంత స్పష్టంగా చెబుతుంటే, ఈ సందర్భానికి సంబంధించి ఖుర్'ఆన్‌లోని మరో వాక్యాన్ని ఎంత ఘోరంగా చెప్పారో గమనించండి.

**"సూర్య చంద్రులిద్దరూ ఒకే దారిలో ఒకరినొకరు తగలకుండా, పోటీ లేకుండా కదులుతుంటారు"** (దివ్య ఖుర్'ఆన్ 91:2)

**వీరిద్దరి దారులు (కక్ష్యలు) వేర్వేరు అని అంత స్పష్టంగా పైన ఇచ్చిన 36:38-40 వరకూ ఉన్న వాక్యాలలో చెబుతుండగా, ఒకే దారిలో అంటూ కల్పించవలసిన అవసరమేమిటి?**

అసలు అనువాదం :

**"సూర్యుని తరువాత వచ్చేప్పటి చంద్రుని సాక్షిగా ....."** (దివ్య ఖుర్'ఆన్ 91:2)

నాస్తిక (అ)జ్ఞాని యొక్క మరో తప్పుడు అనువాదం :

**"మానవ వీర్యం ప్రక్కటెముకల నుంచి స్రవిస్తుందని కూడా ఖుర్'ఆన్ చెప్తోంది"** (దివ్య ఖుర్'ఆన్ 86:7)

ఖుర్'ఆన్‌పై అవగాహన లేని వాళ్లని తప్పుదారి పట్టించే ఈ నాస్తికుల కున్న అజ్ఞానం, మీకు అర్థం కావాలంటే క్రింది నిజ అనువాదాన్ని చదవండి :

**"వెన్నెముకకు, ప్రక్కటెముకలకు మధ్యనుండి దూకుడుగా వెలువడే ఒక ద్రవ పదార్థంతో అతడు పుట్టించబడ్డాడు."**

(దివ్య ఖుర్'ఆన్ 86:7)

పై వాక్యానికి శాస్త్రీయ వివరణ :

పునరుత్పత్తి చేసే స్త్రీ, పురుష అంగాలు (అంటే వృషణాలు మరియు అండాశయం) పిండదశలలో, వెన్నెముక మరియు 11వ, 12వ ప్రక్కటెముకుల మధ్యన కిడ్నీ దగ్గర, అభివృద్ధి చెందడం మొదలౌతాయి. తరువాత అవి దిగుతాయి స్త్రీ అనిర్థిష్ట లింగమైన జనన గ్రంధి (అండాశయం), పెల్విస్ (పొత్తి కడుపుచుట్టూ ఉండే అస్థిపంజరం)లో ఆగుతుంది. అయితే పురుష అనిర్థిష్ట లింగమైన జననగ్రంధి (వృషణాలు) దిగడం బిడ్డపుట్టే వరకు కొనసాగుతాయి, ఎంతవరకూ అంటే గజ్జకు సంబంధించిన నాళం ద్వారా వృషణకోశాన్ని చేరుకునేవరకు. ఈ రీప్రొడెక్టివ్ (ప్రత్యుత్పత్తి) అంగం దిగిన తర్వాత, పెద్ద వాళ్లలో సహితం ఈ అంగాలు బ్లడ్ సప్లై, నరం సప్లైని ఉదర సంబంధమైన బృహద్ధమని నుండే తీసుకుంటాయి. ఈ ఉదరసంబంధమైన బృహద్ధమని వెన్నెముక మరియు ప్రక్కటెముకుల మధ్యన ఉంటుంది. లింఫటిక్ డ్రైనేజి (మేధస్సంబంధమైన ఓఢ్చడం) మరియు వీనస్ రిటర్న్ (సిరలులో గల) అదే ప్రదేశానికి వెలుతుంది.

ఈ నాస్తిక (అ)జ్ఞానులు అనువాదాల ముందు పెట్టిన హెడ్డింగ్ ఏమిటో తెలుసా? - ''కల్పితాలను శాస్త్ర దృష్టి తిరస్కరిస్తుంది'' అని.

## కల్పితాలు ఎవరివి?
## మనం ఎవరిని తిరస్కరించాలి?
## ఖుర్'ఆన్ గ్రంథాన్నా? నాస్తికులనా?

నేటి ఆధునిక సైన్స్‌కు అన్ని విధాలా సరిపోయేది మరియు అవతరించిన సజీవ భాషలోనే ఇప్పటికీ భూమిపై మిగిలిఉన్న ఏకైక గ్రంథం 'ఖుర్'ఆన్'. ఈ జ్ఞానాన్ని నాస్తికులకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉంది.

**5వ పేజీలోని ఆఖరి పేరాలో** రచయిత ఈ క్రింది విధంగా చెప్పాడు.

''ముహమ్మద్ కాలం నాటి సాంఘిక వ్యవస్థ బానిసత్వంతో వుంది. ఖురాన్ వెల్లడించిన నైతిక సూత్రాలు కూడా బానిసత్వంలోంచే వచ్చాయి. బానిసలైన ఆడపిల్లలతో సెక్స్ సంబంధాలుంచుకోవచ్చని ఖురాన్ (23:5,6) అనుమతిస్తోంది. కాని నా నీతి, నా మనస్సాక్షి మాత్రం 'అది దేవుని మాట' అని అంగీకరించలేదు. మనిషిని మనిషే దోచుకునేందుకు అంగీకరిస్తున్న దేవుణ్ణి నేను ద్వేషించాను. ఆకాశం కంటే పైన కూర్చొని ప్రపంచాన్ని పాలిస్తున్న అల్లా గొప్పతనాన్ని గూర్చి ఖురాన్‌లోని 'మక్కా అధ్యాయాలు' కీర్తిస్తున్నాయి. కానీ, మహమ్మద్ మదీనాలో సింహాసన మెక్కగానే, దేవుణ్ణి తన సేవకునిగా చేసికొని తన అనుచరులను దోచుకొనే విధంగా అనేక విషయాలను వెల్లడిస్తాడు ....'' **- ఇ.ఎ.జబ్బార్**

రచయిత ఎంత అజ్ఞానో మీకు అర్థం కావడానికి అసలు వాస్తవాన్ని అందిస్తున్నాను.

ఎవరైనా సరే వాస్తవ సంఘటనలను వివరించి, ఆ తర్వాత ఆ సంఘటనలపై తమ తెలివితేటలు ఉపయోగించి విశ్లేషణ చేయవచ్చు. కాని చరిత్రను తెలుసుకోకుండా (లేక తెలిసినా కూడా వాటిని వక్రీకరించి) తప్పుడు విషయాలను అందించి, తప్పుదోవ పట్టిస్తూ నాస్తికులు ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారు?

''ముహమ్మద్ (స) మదీనాలో సింహాసన మెక్కగానే, తను అనుచరులను దోచుకునే విధంగా ....'' అన్నారు.

ఆయన ఎక్కిన సింహాసనం ఎలాంటిదో, ఆయన జీవనం ఎలా ఉండేదో, మైసూర్ యూనివర్సిటీలో ఫిలాసఫి (తత్వశాస్త్రం)లో రిటైర్డ్ ప్రొఫెసర్ కె.యస్. రామకృష్ణారావు గారు చెప్పిన విషయాలను చదివితే అర్థం అవుతుంది.

''మక్కా విజయం తరువాత దాదాపు 10 లక్షల చదరపు మైళ్ల వైశాల్యం గల భూభాగం ఆయన పాదాక్రాంతమయింది. ఆ అరేబియా అధినేత తన సొంత చెప్పుల్ని తానే బాగు చేసుకున్నాడు. తన బట్టల్ని తానే కుట్టుకున్నాడు, మేకల పాలు పిండాడు, తన పొయ్యి తానే శుభ్రం చేసుకుని రాజేసుకున్నాడు, ఇంకా ఇతర అల్పమయిన ఇంటి పనులెన్నో

చేశాడు. ఆయన జీవితకాలంలోనే చివరన ఆయన నివసించిన మదీనా మహానగరమంతా ఐశ్వర్యంతో తులతూగుతూ ఉండింది. ఎక్కడ చూచినా వెండి బంగారాలు సమృద్ధిగా కానవచ్చేవి. సౌభాగ్యవంతమైన ఆ కాలంలోనూ ఆయన ఇంట పొయ్యి అనేక వారాలు చల్లగానే పడి ఉండేది. ఆయన ఖర్జూర పండ్లు తిని నీళ్ళు త్రాగి కాలం వెళ్ళదీసేవాడు. ఆయన కుటుంబంలో అనేక రాత్రులు ఎడతెగకుండా పస్తులతో పడుకునేవారు. ఆయన పగలంతా పరిశ్రమించి పడుకునేది, మెత్తటి పరుపుపై కాదు, ఖర్జూరపు చాపపై. రాత్రిలో అధికభాగం దైవారాధనలో గడిచేది. కడుపులో ఆకలి దహించుకుపోతున్నా, బట్టలలో ఇటుకలు చుట్టి కడుపుమీద కట్టి, చిరునవ్వుతో ఇతరులకి తన ఆకలి బాధ తెలియకుండా ప్రవర్తించి జీవించేవారు.

బాగా ఆకలిగొన్న ఒక క్షుధార్తుడు, ఈ నాయక శిఖామణి ఇంటికెళ్లి ఏదైనా తింటానికి పెట్టమని అడగ్గా, ఈ మాననీయుడు - "ఇంట్లో ఏమైనా ఉందా?" అని భార్యనడిగారు.

"మంచినీళ్ళు మటుకే ఉన్నాయి" అని జవాబొచ్చింది. ఒక దేశానికి సువిశాలమైన భూభాగానికి చక్రవర్తి అయిన వ్యక్తి ఉండవలసిన పరిస్థితా ఇది? వచ్చిన సంపదనంతా ఏం చేసేవారు? వచ్చింది, వచ్చినట్లు దోసెళ్ళతో పంచిపెట్టేవారు, ధర్మం చేసేవారు - చేతికి ఎముకలేని దీనదయాళువయిన ఈ మహావ్యక్తి. ఈ దీన జన బాంధవుడు జీవించిన ఇల్లు మట్టితో కట్టబడింది. మట్టిగోడలు - పై కప్పుపై ఖర్జూరపు ఆకులు - అతి సామాన్యమైన కుటీరం.

ఈ మహాదాత్తుని ప్రియపుత్రిక అయిన ఫాతిమా - తమ ఇంటికి కావలిసిన పిండి తానే విసిరేది. తమకు కావలిసిన నీళ్ళు తానే స్వయంగా తోడి తెచ్చుకునేది. ఒక దేశానికి నాయకుడయిన ఆ మహా చక్రవర్తి ప్రియపుత్రిక జీవించిన విధానం ఇది. ఈమె తన తండ్రి ఇంట్లోంచి తీసుకెళ్ళిన సామాను ఏమిటి?

చాప ఒకటి

తోలుదిండు ఒకటి

మట్టిపాత్రలు రెండు

పిండి విసిరే రాళ్ళు రెండు

జాడీ ఒకటి

ఈ పవిత్రమూర్తి (ముహమ్మద్ - స!) సర్వసంగ పరిత్యాగం చేయలేదు. గృహజీవితం గడుపుతూనే, అధికార పీఠం అలంకరించి, సంపన్న జీవితం గడపగల అవకాశం ఉండి కూడా, బీదరికాన్ని వరించి, అతి బీదగా ఆదర్శవంతంగా నడుచుకున్నారు.

ఆయన మరణించిన నాడు ఆయన ఆస్తి అంతా కొన్ని నాణేలు మాత్రమే. వాటిలో కొన్నింటిని అప్పుతీర్చడానికి, మరి కొన్నింటిని ఇంటికి వచ్చి అర్థించిన బీదవారికి ఇవ్వడం జరిగింది. ఆయన తుది శ్వాస వదిలే సమయానికి శరీరంపై ఉన్న బట్టలకు అసంఖ్యాకమైన అతుకులు?

(ఇస్లామ్ ప్రవక్త ముహమ్మద్ (స). (పేజి.19-20) రచన: ప్రొ. కె.యస్. రామకృష్ణారావు, తెలుగు అనువాదం ఎస్.ఎమ్. మలిక్. తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, హైదరాబాద్ వారికి కృతజ్ఞతలతో శాంతిబాట టీమ్. మరిన్ని విషయాలకై ఈ పుస్తకాన్ని చదవండి)

## మచ్చలేని ఈ స్వచ్ఛమైన నాయకుడు దోచుకున్నాడా?

జబ్బార్ భాయ్! నీవు నాస్తికుడివి అయిన తరువాత మూర్ఖుడుగా మారావో లేక మూర్ఖుడివి కాబట్టి నీలాంటి మూర్ఖపు సోదరులతో జతకట్టి వ్రాశావో తెలియదు గాని, క్రింది ప్రపంచ ప్రఖ్యాత విమర్శకుల, చరిత్రకారుల విశ్లేషణలను చదివి ఉంటే నీలోని మరియు నీ సోదర సమాన నాస్తికులలో కరడు గట్టిన మూర్ఖత్వం మాయమయ్యేది కదా!

"ఓ రాజ్యానికి అధిపతిగాను, ధర్మపీఠానికి అధిపతిగాను, ఆయన తనలోనే ఓ సీజరు, ఓ పోపు అని చెప్పవచ్చు. ఆయన పోపే కాని పోపులాంటి పటాటోపం లేదు. ఆయన సీజరేకాని సీజర్‌లాంటి వైభవం లేదు. స్థాయి సైన్యం లేదు. అంగ రక్షకుడు లేడు. రక్షక భటదళమూ లేదు. ఖజానా లేదు. ప్రపంచంలో ఎవరైనా నిజమైన దైవిక అధికారంతో పరిపాలించారని చెబితే అది ముహమ్మద్ మాత్రమే" .... **రెవరెండ్ బాస్వర్త్ స్మిత్**

"ఆయన్ని మానవాళి విముక్తి ప్రదాయకుడే అనాలి. ఆధునిక ప్రపంచానికి ఆయనలాంటి వ్యక్తి నిరంకుశ నాయకత్వం వహిస్తే, అతను ప్రపంచ సమస్యల్ని పరిష్కరించి నేడు కరువైన శాంతి సుఖాలను అందజేస్తాడని నా గట్టి నమ్మకం"

**.... బెర్నార్డ్ షా**

"అనాథత్వం అన్నది అసహాయతకు పరాకాష్ఠ అనవచ్చు. భువిలో ఆయన జీవితం ఓ అనాథగానే ప్రారంభమయింది. రాచరికం అన్నది భౌతికశక్తికి అధికారాలకు పరాకాష్ఠ అనవచ్చు. ఆయన జీవితం అందులోనే అంతమయింది. ఓ అనాథ బాలుని నుండి బహిష్కృత శరణార్థిగా, అక్కడి నుండి ఆధ్యాత్మికం గాను, భౌతికంగానూ సర్వసత్తాక ప్రభువుగా ఆయన రూపాంతరం చెందాడు. ఆయన ఓ జాతి మొత్తానికి దాని భవితవ్య నిర్ణేతగా మారాడు. ఈ పయనంలో దాని పరీక్షలూ, ప్రలోభాలు, అందులోని స్తబ్దతలు, మార్పులు. అందులో వెలుగులూ, చీకట్లూ, దాని ఎగుళ్ళు దిగుళ్ళు దాని భయోత్పాతం వైభవాలు అన్ని చవిచూశాడు. ఆయన ప్రపంచం పెట్టిన అగ్ని పరీక్షలో నెగ్గుకు వచ్చాడు. ఓ మచ్చకూడా లేకుండా బయటపడ్డాడు. మానవజీవితపు ప్రతిరంగంలోనూ ఆదర్శవంతంగా మిగిలాడు. .... **ప్రొఫెసర్. కె.యస్. రామ కృష్ణారావు**

"ముహమ్మద్ తెచ్చిన సంస్కరణలు స్త్రీ జాతి స్థానాన్ని పెంచాయన్నది విశ్వవ్యాప్తంగా అంగీకృత విషయం" .... **హెచ్. ఎ. ఆర్. గిబ్**

"23 ఏళ్ళ కఠినాతి కఠినమైన అసలు పరీక్షకు తగిన వ్యక్తిగా, అనుపమ యోధునిగా, ఆయన్ని నేను తిలకించాను" .... **థామస్ కార్లైల్**

"గొప్పదయిన లక్ష్యం, స్వల్పమయిన సాధనాలు, ఆశ్చర్యకరమయిన ఫలితాలు మానవ అసమాన ప్రతిభకు గీటురాళ్ళయితే ఆధునిక

ప్రపంచపు ఏ గొప్ప వ్యక్తినయినా ముహమ్మద్‌తో పోల్చడానికి ఎవరు సాహసించగలరు?

ప్రపంచంలో ప్రఖ్యాతులయిన వారు ఆయుధాలు సృష్టించారు. చట్టాలు చేశారు. రాజ్యాలు స్థాపించారు. వారు స్థాపించింది ఏమయినప్పటికీ అది భౌతిక శక్తికి సంబంధించినదే. అవి తరచుగా వాళ్ళ కళ్ళముందే నేల కూలాయి. ఈ వ్యక్తి ముహమ్మద్, సైన్యాల పునాదుల్ని కదలించడమే కాక, శాసనాలు, రాజ్యాలు, జాతులు, సామ్రాజ్యాలనే కాక లక్షలాది మనుషుల్ని చలింప జేశాడు. అన్నింటి కంటే ముఖ్యమైన బలిపీఠాలు, దేవతలు, మతాలు, భావాలు, నమ్మకాలు, ఆత్మలు - అన్నింటినీ స్థానభ్రంశం చేశాడు.

“..... తత్వవేత్త, వక్త, ప్రవక్త, శాసనకర్త, యోధుడు, భావాల విజేత, హేతుబద్ధమైన విశ్వాసాల సంస్థాపకుడు, విగ్రహాలు లేని ఆరాధనా బోధకుడు, ఇరవై ప్రాపంచిక సామ్రాజ్యాలు, ఒక ఆధ్యాత్మిక సామ్రాజ్య స్థాపకుడు - ఆయనే ముహమ్మద్. **మానవ ఔన్నత్యాన్ని కొలిచే సకల ప్రమాణాల రీత్యా ఆయనకంటే గొప్పవాడు ఎవడైనా ఉన్నాడా అని నేడు ప్రశ్నిస్తే జవాబు లేదు.**”గొప్పదయిన లక్ష్యం, స్వల్పమయిన **సాధనాలు, ఆశ్చర్యకరమయిన ఫలితాలు మానవ అసమాన ప్రతిభకు గీటురాళ్ళయితే ఆధునిక ప్రపంచపు ఏ గొప్ప వ్యక్తినయినా ముహమ్మద్‌తో పోల్చడానికి ఎవరు సాహసించగలరు?**

**- లెమార్‌టైన్**

ఇలా వ్రాస్తూ పోతూ ఉంటే, ముహమ్మద్ (స) గురించి చెప్పడానికి పేజీలు చాలవు.

ఇక బానిసత్వం గురించి, బానిస ఆడపిల్లల గురించి వ్రాశాడు. యుగయుగాలుగా వస్తున్న బానిస వ్యవస్థని కూకటి వ్రేళ్ళతో సహా ఇస్లాం ఎలా పెకలించిందో వచ్చే సంచికలో పూర్తి వివరాలతో మీ ముందుంచుతాను.
- డాక్టర్ నాగిరెడ్డి శ్రీనివాసరావు

నాస్తికులారా! మీ కళ్లు మరింతగా తెరచుకోవడానికి మరో నెల రోజులు ఎదురు చూడండి.

(మిగతా భాగం వచ్చే సంచికలో)


శాంతిబాట మాసపత్రికలో
ఖుర్‌ఆన్ గ్రంథానికి సంబంధించిన
అద్భుత విషయాలతో
మరికొన్ని అదనపు శీర్షికలు
త్వరలో ప్రారంభం

**శాంతిబాట మాసపత్రికను**

**ఇంగ్లీష్ భాషలో కూడా**
**అందిస్తే బావుంటుందనే**
**అభిప్రాయన్నికొందరు**
**శ్రేయోభిలాషులు వెలిబుచ్చారు.**
**ఈ విషయంలో మీ అభిప్రాయాన్ని**
**కూడా తెలియజేయమని కోరుతున్నాం**

**శాంతిబాట కాపీలకై**

**మీరు సంప్రదించాల్సిన వారి ఫోన్ నెంబర్స్:**

9491103017
9493102212

**లేదా ఈ-మెయిల్ చేయండి**

**velugubaata@gmail.com,**
**truevisionvizag@gmail.com**

**దివ్య ఖుర్‌ఆన్**

**అరబీ భాషలోనే ఎందుకు అవతరించింది?**

శతాబ్దాల తరబడి ఎందరో పరిశోధకులు ఈ భాషపై చేసిన పరిశోధనా ఫలితాలతో, మరెన్నో ఆసక్తికరమైన విషయాలతో సులభశైలిలో
రూపుదిద్దుకుంటున్న ఈ చిరుపుస్తకాన్ని
మా వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా
త్వరలో
తెలుగు పాఠకులకు ఇన్షాఅల్లాహ్
అందించాలనుకుంటున్నాం

# నాస్తికుని ప్రశ్న

ఓ వ్యక్తికి ఒక సమస్య వచ్చింది. పరిష్కారానికై ఓ జ్ఞాని దగ్గరికి వెళ్లాడు. ఆయన పరిష్కారాన్ని చెప్పాడు. అబ్బే ఫలితం లేదు. ఆ వ్యక్తి మరో జ్ఞాని దగ్గరకు వెళ్లాడు. ఇప్పుడు కూడా ఫలితం శూన్యమే. ఇలా తిరుగుతూనే ఉన్నాడు. జ్ఞానులందరూ ఆతని సమస్యని గుర్తించారు. తమ భావాలను తెలియజేశారు. కాని అతని సమస్య తీరలేదు. ఇలా తిరిగి తిరిగి విసుగెత్తిన వ్యక్తి, ఆ సమస్య గురించి మాట్లాడటం మానేశాడు. కాని పరిష్కారం కాకుండా సమస్య ఎలా సమసి పోతుంది. పైకి ఎంత చెప్పుకున్నా అంతర్మథనం జరుగుతూనే ఉంటుంది. వివేకమున్నవాడి అంతరాత్మ అతని మనస్సును పురుగులా తొలుస్తూనే ఉంటుంది. పైకి గాంభీర్యం ప్రదర్శిస్తాడు.

అసలు సమస్య ఏమిటనేది చెప్పకుండా ఈ ఉపోద్ఘాతమేమిటి? అంటూ మీరు మాత్రం మా మీద సీరియస్ కావద్దు. ఇక్కడ సమస్య ఏమిటంటే, 'దేవుడున్నాడా? ఒకవేళ ఉంటే, ఎలా వుంటాడు?'. అతనికి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన రాలేదు కాబట్టి, అన్వేషణను ఆపేసి దేవుడు లేడని చెబుతూ, 'నాస్తికుడు' అనే ఓ బిరుదును సంపాదించుకున్నాడు. ఆ బిరుదును చూసుకుని ఆతడు ఎంతో ముచ్చటపడుతుంటాడు.

ఈ అన్వేషకుడి యొక్క సమస్యను పరిష్కరించి, అత్యంత స్పష్టంగా దైవం గురించి తెలియజేయడానికి అవసరమైన నిజ దైవధర్మం దైవ విశ్వాసుల దగ్గరుంది. ఇది మానవమాత్రుల ద్వారా ఎటువంటి మార్పుకి గురికాలేదు మరియు ఇంకనూ సజీవ భాషలోనే ఉంది. ఇలాంటి నాస్తికుల సమస్యలను తీర్చవలసిన బాధ్యతను మరచిపోయి నిద్రలో ఉన్న ఆ దైవ విశ్వాసులు, ఈ మధ్యనే ఒక్కసారిగా తుళ్ళిపడి నిద్రనుండి మేల్కొన్నారు. నాస్తికుల సమస్యల పరిష్కారాన్ని మాత్రమే కాకుండా, సమాజంలోని సమస్త సమస్యలకు పరిష్కారాన్ని చూపడానికి వినయంతో ఖుర్ఆన్‌ని చేతబూని, సౌమ్యంగా నిజ దైవధర్మాన్ని తెలియజేయడానికై సిద్ధమయ్యారు.

ఓ నాస్తిక సోదరుడు వేసిన ఒక ప్రశ్న మరియు దానికి మా జవాబుతో ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాం.

## ప్రశ్న

**భూమి మీదికి లక్షల సంఖ్యలో ప్రవక్తలను పంపడం అవసరం అని అల్లాహ్ భావించినప్పుడు, మానవులందరికీ సరిపోయినంత ఆహారాన్ని ఇవ్వాలని అల్లాహ్‌కు ఎందుకు అనిపించలేదు? ఒకప్పుడు గాని, ఇప్పుడు గాని భూమిమీద ఎందుకీ ఆకలి చావులు?**

## జవాబు

నిజమే. అల్లాహ్ దాదాపు 1,24,000 మంది ప్రవక్తలను మానవసృష్టి ప్రారంభంనుండి చివరి ప్రవక్త ముహమ్మద్(స) వరకూ, మంచి మార్గాన్ని మానవులకు బోధించడానికి పంపడం జరిగింది. అలాగే మానవులకే కాదు, జంతువులకూ, సమస్త ప్రాణకోటికి ఎంత ఆహారమవసరమో కూడా సృష్టికర్త అయిన అల్లాహ్‌కు తెలుసు. అవసరానికంటే ఎక్కువే ఆయన ఇస్తున్నాడు. క్రింద ఇచ్చిన వివరాలను ఒకసారి చదవండి. ఈ విషయాలు అమెరికన్ ఛానల్ 'CNN' కోసం రేచల్ ఓలివర్ వ్రాసిన వ్యాసం నుండి గ్రహింపబడినవి.

అమెరికాలోని వ్యవసాయ విభాగం (US Dept. of Agriculture) ప్రకారం, అమెరికన్లు వృధా చేసే ఆహారంలో కనీసం 5 శాతాన్ని గనుక రికవర్ చేస్తే అది 40 లక్షల మందికి ఒక రోజుకు సరిపడా ఆహారమౌతుంది. అంటే 5 శాతం కాకుండా పూర్తిగా రికవర్ చేయగలిగితే ఆ ఆహారం 8 కోట్లమందికి ఒక రోజుకు సరిపడా ఆహారం లేదా 2 లక్షల మందికి ఓ సంవత్సరానికి పూర్తిగా సరిపడా ఆహారమవుతుంది.

ఇక ఐక్యరాజ్యసమితి యొక్క ప్రపంచ ఆహార ప్రోగ్రామ్‌ని బట్టి తెలిసేదేమిటంటే,

1. అమెరికాలో, అక్కడి ప్రజలకు సరిపోగా, మిగిలిన ఆహారంతో ఆఫ్రికాలోని ప్రతీ ఖాళీ కడుపును నింపవచ్చు.
2. ఫ్రాన్స్ ప్రజలు వదిలేసిన వాటితో ప్రజాస్వామ్య రిపబ్లిక్ అయిన 'కాంగో' దేశ ప్రజలను పోషించవచ్చు.
3. ఇక ఇటలీ విషయానికొస్తే, వీరు ఇథియోపియాలోని పోషకాహారం లేక బాధపడుతున్న వారిని పోషించవచ్చు.

లెక్కగా చెప్పాలంటే, ఈ మధ్య కాలానికి సంబంధించి, ప్రపంచ వ్యాప్తంగా చూస్తే అందరికంటే చాలా చెడ్డగా తప్పుచేసేది ఎవరంటే యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటిష్ వారు) మరియు జపాన్ దేశీయులు.

వీరు తమ ఆహార ఉత్పత్తిలో 30 నుండి 40 శాతం వరకూ ప్రతీ సంవత్సరం వృధా చేస్తున్నారు. అమెరికా వ్యవసాయ విభాగం అంచనాల ప్రకారం, దేశంలోని నాలుగవ వంతు ఆహారం అంటే దాదాపుగా 2 కోట్ల 59 లక్షల టన్నుల ఆహారం ప్రతీ సంవత్సరం చెత్తకుండీలలో పడుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోండి.

కాని అరిజోనా యూనివర్శిటీ గావించిన అధ్యయనంలో, అమెరికా లో వృధాగా పోయే ఆహారం 50 శాతం కంటే ఎక్కువగా ఉందని తేలింది. దేశంలోని సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు మరియు కన్వీనియన్స్ స్టోర్‌లను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటే, వీటి వలనే 2 లక్షల 70వేల టన్నుల ఆహారం వృధాగా విసిరివేయబడుతుందని తెలుస్తుంది. ఈ వృధాగా పారవేసిన

ఆహార విలువ 3000 కోట్ల డాలర్లు. మన కరెన్సీలో చెప్పాలంటే 1,20,000 కోట్ల రూపాయలు.

అమెరికాలోని EPA (Environmental Protection Agency) ప్రకారం, వృధాగా పారవేసిన ఆ ఆహారాన్ని తొలగించడానికి ప్రతీ సంవత్సరం 100 కోట్ల డాలర్లు (బిలియన్ డాలర్లు) ఖర్చవుతుందట.

ఇప్పుడు చెప్పండి. ఆహార కొరతకు కారణం మనిషా? అల్లాహ్‌యా? మనిషి గనుక జోక్యం చేసుకోకపోతే, అన్ని పశువులకు, పక్షులకు, సమస్త ప్రాణకోటికి ఆహార కొరత అనేదే ఉండదు. మనుష్యుల విషయానికొస్తే, ఒక చోట వృధాగా ఆహారాన్ని పారవేయడం, మరోచోట కరువు తాండవించడం జరుగుతుంది. దీనికి కారణం స్వార్థపరుడైన మనిషే. ఈ మనిషిని సన్మార్గంలో పెట్టడానికే ప్రవక్తలు అవసరమయ్యారు. అందుకే, అల్లాహ్ ప్రవక్తలను పంపారు. చూశారా! మొదటే తిండిని ఏర్పాటు చేశారు. తరువాత మానవులు ఆహారాన్ని వృధా చేయకుండా మానవత్వంతో మనిషిలా బ్రతకడానికి సరియైన మార్గం చూపడానికే మార్గదర్శులుగా ప్రవక్తలను పంపారు. సృష్టికర్త కరుణామయుడు కదా!

ఇస్లాం (శాంతి) ధర్మాన్ని మానవులందరూ ఆచరిస్తే, ప్రపంచ మంతటా సంతోషం, సుభిక్షమే.

**నాస్తికుని మరో ప్రశ్న మరియు దానికి శాంతిబాట జవాబు వచ్చే సంచికలో.**

---

## నాస్తికులు వారి పత్రికలలో ఇచ్చే కొటేషన్స్

## సైన్స్ - దేవుడు

"కార్యకారణ విశ్వమంతా ఎలా పనిచేస్తున్నవో అర్థం చేసుకున్న మనిషి వీటిపై ఏదో ఒక శక్తి జోక్యం చేసుకుంటుందన్న భావనను ఒక్క క్షణం కూడా అంగీకరింపలేదు. భయంతో కూడుకున్న మతం ఆ మనిషికి అవసరం లేదు.

- ప్రసిద్ధ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ (Ideas and Opinions గ్రంథం)
(నాస్తికయుగం, సంపుటి 4, సంచిక 1,2)

---

పైన తెలిపినట్లు 'భయంతో కూడుకున్న మతం' మనిషికి అవసరం లేదు. నిజమే. కాని మనిషి జీవితాన్ని సంతోషమయం చేసే మతం (జీవన విధానం) మనిషికి చాలా అవసరం. అందుకే, పైన నాస్తికులు ఏ శాస్త్రవేత్త చెప్పిన విషయాన్ని ఉటంకించారో, ఆ శాస్త్రవేత్త 'ఆల్బర్ట్ ఐన్‌స్టీన్' ఇలా చెప్పారు:

**"సైన్స్ లేని మతం కుంటిది. మతంలేని సైన్స్ గుడ్డిది"**

ప్రపంచంలో 'న్యూటన్' అనే ప్రఖ్యాత శాస్త్రవేత్త గురించి తెలియని విద్యావంతులుండరు. ఆయనేమన్నారో చదవండి :

"తన శాస్త్రీయ కృషి కోసం తనకున్న హృదయపూర్వక నిరంతర ప్రయత్నంలో అంతర్లీనంగా ఉన్న కారణాన్ని ఈ క్రింది విధంగా చెబుతూ వివరించారు :

**".... అతడు (దైవం) నిత్యుడు మరియు అనంతుడు, సర్వశక్తుడు మరియు సర్వజ్ఞాని. అంటే అతని కాలపరిమితి శాశ్వతం నుండి శాశ్వతం వరకూ చేరి ఉంటుంది. అతని ఉనికి అనంతం నుండి అనంతం వరకూ ఉంటుంది. అన్నింటిపై ఆయన ఆజమాయిషీ, ఉనికిలోఉన్న అన్నింటి గురించి లేక జరగశక్యమైన వాటి గురించి ఆయనకి తెలుసు. అతనియొక్క అత్యంత వివేకం మరియు వస్తువుల యొక్క అమోఘమైన కల్పనాశక్తుల ద్వారా మాత్రమే మనం తెలుసుకోగలం. (మనం) సేవకులుగా ఆయనను పవిత్రంగా భావిస్తాం మరియు పూజిస్తాం."**

**Newton,** one of the greatest scientists in history, he explained the reason underlying his zeal for scientific endeavour by saying: ".... He (God) is eternal and infinite, omnipotent and omniscient; that is, his duration reaches from eternity to eternity; his presence for infinity to infinity; he governs all things, and knows all things that are or can be done .... We know him only by his most wise and excellent contrivances of things .... [we] revere and adore him as his servants ...."

(Sir Isac Newton, Mathematical Principles of Natural Philosophy, Translated by Andrew Motte, Revised by Florian Cajore, Great Books of the Western World 34, Robert Maynard Hutchins, Editor-in-Chief, William Benton, Chicago, 1952:273-74.)

**న్యూటన్ దైవం గురించి చెప్పిన విషయాన్ని మరియు క్రింది ఖుర్'ఆన్ వాక్యాన్ని (ఆయతల్ కుర్సీ) పోల్చి చూడండి.**

"అల్లాహ్ - ఆయన తప్ప ఆరాధ్యదైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. ఆయన నిదురపోడు, ఆయనకు కునుకూ రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనదే. ఆయన సమ్ముఖంలో ఆయన అనుమతి లేకుండా సిఫారసు చెయ్యగలవాడెవ్వడు? ప్రజల ముందు ఉన్నదానినీ ఆయన ఎరుగును. వారికి గుప్తంగా ఉన్నదీ ఆయనకు తెలుసు. ఆయన స్వయంగా తెలియజెయ్యాలని అభిలషిస్తే తప్ప ఆయన జ్ఞానములోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోకి రాదు. ఆయన పీఠం ఆకాశాలనూ, భూమినీ పరివేష్ఠించి ఉంది. వాటి సంరక్షణ ఆయనకు ఎంతమాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికుడు, సర్వోత్తముడూను." (**దివ్య ఖుర్'ఆన్ 2:255**)

న్యూటన్ పుట్టడానికి 1000 సం॥లకు పూర్వమే అవతరించిన దివ్య ఖుర్'ఆన్ లోని ఓ వాక్యంలో దైవం గురించి ఏమని చెప్పబడిందో, అటువంటి అభిప్రాయాన్నే న్యూటన్ చెప్పడం జరిగింది.

దేవుని గురించి మాట్లాడే శాస్త్రవేత్తల అభిప్రాయాలలో, దేవుడు లేడని చెప్పే శాస్త్రవేత్తల అభిప్రాయాలను మాత్రమే ప్రచారం చేయడం ద్వారా, నాస్తికులు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. మానవ చరిత్రలో, దేవుడున్నాడా? లేడా? అని పరిశోధన చేసిన శాస్త్రవేత్త ఎవరైనా ఉన్నాడా?

ఏ శాస్త్రవేత్త అయినా సరే, ఏదో ఓ విషయంపైనే పరిశోధన చేస్తాడు. ప్రపంచంలో ఇంతవరకూ అభివృద్ధి చెందిన సైన్స్‌లోని అన్ని విభాగాలలోనూ జ్ఞానాన్ని పొందిన వ్యక్తి ఎవరూ లేరు. ఒకవేళ ఎవరైనా అలా తెలుసుకుందామని ప్రయత్నించినా, మరోవైపునుండి ఆయా శాస్త్రీయ విభాగాలలో కొత్త కొత్త విషయాలు కనిపెట్టబడుతూ ఉంటాయి. తమ జీవితకాలంలో కొన్ని విషయాలపై నయినా పూర్తి అవగాహన లేనివారికి, సకల సృష్టికి మూల కారకుడైన దైవం ఉన్నాడా? లేడా? అని ఎలా చెప్పగలరు? ప్రఖ్యాత శాస్త్రవేత్తలు కూడా తమ స్కూలు పరీక్షలలో కొన్ని సబ్జక్టులలో ఫెయిల్ అయినవాళ్లే.

నాస్తికులారా! ఇప్పటికైనా కళ్ళు తెరవండి. నిజమైన దైవధర్మం ఏమిటో అన్వేషించండి. ఈ విషయం తెలుసుకోవడానికి మీకు కొన్ని రోజుల సమయం చాలు. ధర్మం ప్రకారం బ్రతకకపోతే, మీలో నైతిక విలువలు నాశనమౌతాయి. రాతియుగం అనేది లేకపోయినా, చరిత్రకారులు వర్ణించే రాతియుగకాలం నాటి పరిస్థితులు, మీ వలన సమాజంలో ఏర్పడే ప్రమాదముంది. అమెరికాలో, యూరప్‌లో మగవాడు మరో మగవాడిని, ఆడది మరో ఆడదాన్ని పెళ్లి చేసుకోవడం లేదా శారీరక సంబంధాలు పెట్టుకోవడానికి, ఎయిడ్స్‌లాంటి వ్యాధులకు కారణమేమిటి? ఎప్పుడైనా మీరు కాస్తంతా ఆలోచించారా?

ధర్మమంటే ఏమిటో కాస్తయినా వారు తెలుసుకుంటే, కనీసం వారిలో కొంతమందైనా తమను తాము సంస్కరించుకోగలిగే వారు. మీలాంటి వారి మాటలను నమ్మి, కొంతమంది దేవుడు లేడని, ధర్మం లేదని ప్రకృతి ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు.

మీలాగే సృష్టికూడా తన ధర్మాన్ని వదిలేస్తే?

భూమి తన వేగాన్ని తగ్గించుకుంటే?

సూర్యుడు తన ఇష్టం వచ్చినట్లు ఒకోసారి ఎక్కువ వేడిని, మరోసారి తక్కువ వేడిని ఇస్తే?

నక్షత్రాలు తమకు సృష్టికర్త ఏర్పరచిన కక్ష్యలను వదిలేసి, నాస్తికులలాగ తమకు ఇష్టమొచ్చిన కక్ష్యలలో ప్రయాణిస్తే?

ఏమౌతుంది?

వ్రాయడానికి మేము, చదవడానికి మీరు, మేధావులుగా భ్రమించే నాస్తికులతో సహా ఎవరూ ఉండరు.

## (అ)నాగరిక సమాజం

### బ్రిటన్‌లో మగ మతాచార్యుల పెళ్లి

(సాక్షి దినపత్రిక, 16.06.2008)

“బ్రిటన్‌లో ఇటీవల జరిగిన ఇద్దరు పురుష మతాచార్యుల వివాహం అక్కడి క్రైస్తవ సమాజంలో కలకలం రేపింది. ఇంగ్లాండు చర్చి సంప్రదాయాన్ని ఉల్లంఘించి వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారని ఆంగ్లికన్ మత శాఖ ప్రతినిధి లౌహెండర్సన్ ఆరోపించారు. మే నెలలో వీరు సెయింట్ బార్తలోమి చర్చిలో ఉంగరాలు మార్చుకుని, పెళ్లి ప్రమాణాలు చేసినట్లు ‘ది సండే టెలిగ్రాఫ్’ పత్రిక తెలిపింది. స్వలింగ సంపర్కులు కలిసి జీవించడం బ్రిటన్‌లో నేరం కాకపోయినప్పటికీ .....”

### మిడ్ సమ్మర్ ఫెస్టివల్ - నగ్నంగా ఫోజులు

(సాక్షి దినపత్రిక, 22.06.2008)

బ్రిటన్‌లోని సౌత్‌వాల్ డబ్లిన్ బీచ్‌లో నగ్నంగా ఫోజులిచ్చిన వేలాది మంది వాలంటీర్లు. ఫొటోగ్రాఫ్‌ను కూడా ప్రచురించారు.

### టీనేజీ ‘అమ్మా’యిలు

(సాక్షి దినపత్రిక, 22.06.2008)

న్యూయార్క్ లీసెస్టర్‌లోని పాఠశాల లోని 16 సంవత్సరాలు నిండని విద్యార్థినులు ఓ ఒప్పందానికి వచ్చారట. “దాంతో వారికి పుస్తకాల సంచితోపాటు మరో కొత్త బరువు కూడా తోడయ్యింది. ఒప్పందం ప్రకారం వారిలో 16 మంది ఎంచక్కా గర్భవతులయ్యారు. సుఖ ప్రసవం, తల్లి పాలు, పిల్లల పెంపకం తదితర అంశాల గురించి తెలుసుకోవడానికి పోటీ పడుతున్నారు. గత అక్టోబర్‌లో వీరితో పాటు ఇంకొంత మంది విద్యార్థినులు పాఠశాలలోని ఆస్పత్రికి వెళ్లారు. తాము గర్భవతులమో, కామో పరీక్షించి చెప్పాలని కోరడంతో అక్కడి సిబ్బంది అవాక్కయ్యారు. తమకు గర్భం రాలేదని తెలుసుకున్న అమ్మాయిలు దిగాలుపడిపోయారు. గర్భం వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఇలా పలుమార్లు ఆస్పత్రి గడప తొక్కారు. కడుపు తెప్పించుకోవడానికి వీరు పడరాని పాట్లు పడ్డారని టైమ్.కామ్ తెలిపింది. వీరిలో ఓ అమ్మడు 24 ఏళ్ల ఓ వీధి యువకుడితో శృంగారంలో పాల్గొని గర్భవతి అయ్యింది. ఈ 16మంది అమ్మాయిలే కాకుండా 30 వేల జనాభా ఉన్న లీసెస్టర్ లో టీనేజీ గర్భవతుల సంఖ్య మూడు శాతం పెరిగింది. కుటుంబ కలహాల కారణంగా అమ్మాయిలకు సరైన మార్గ దర్శకత్వం అందకపోవడం వల్లే వారు గర్భవతులయ్యారని తెలుస్తోంది”

ఏ ధర్మాన్ని కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. అన్ని ధర్మాలను గౌరవిస్తున్నాం

# టెర్రరిజం

- క్రైస్తవ టెర్రరిజం ?
- సిఖ్ఖు టెర్రరిజం ?
- యూదు టెర్రరిజం ?
- కమ్యూనిస్ట్ టెర్రరిజం ?
- హిందూ టెర్రరిజం ?
- ఇస్లామిక్ టెర్రరిజం ?

తీవ్రవాదానికి, మత ధర్మానికి ఏ విధమైన సంబంధం లేదు. ✓

## టెర్రరిజం అనేది ముస్లిములకే స్వంతమన్నట్లు, మీడియా ఎందుకు ముస్లిములనే టార్గెట్‌గా పెట్టుకుంది?

తీవ్రవాదాన్ని 'ముస్లిము'లుగా మేము ఖండిస్తున్నాం. మానవులకు అపకారాన్ని తలపెట్టే ఏ పనినైనా మేం వ్యతిరేకిస్తాం. మానవులందరూ ఒకే జంట యొక్క వారసులని, ఖుర్'ఆన్ ద్వారా తెలుసుకుని ప్రపంచ ప్రజలందరినీ వారు హిందువులైనా, క్రైస్తవులైన లేక మరే ధర్మానికి చెందిన వారైనా సరే, వారిని మా సోదరులుగానే భావిస్తున్నాం. మా సోదరులపై జరిగే ఎటువంటి హింసనైనా నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం. కాని మీడియా వారి రెండు నాలుకల ధోరణిని వివరించాలనేది ఈ శీర్షిక యొక్క ప్రధానోద్దేశం కాబట్టి ఈ శీర్షికలో మీడియా భాషనే వాడుతున్నాం. మా భాష మాత్రం కాదు. వేరే ధర్మం వారి ఎవరికైనా బాధ కలిగితే, మీడియా వారి వలన ముస్లిములకు కూడా అంతే బాధ కలిగిందని అర్థం చేసుకుని, కొంత మంది ప్రోద్బలంతో మీ తోటి ముస్లిం సోదరులపై అనాగరికంగా వ్రాస్తున్న మీడియా వ్రాతలను ఖండించమని కోరుతున్నాం.

**19వ శతాబ్దంలో జరిగిన తీవ్రవాద దాడులలో ఒక్కటి కూడా ఏ ముస్లిమూ చేయలేదు. టెర్రరిస్టు దాడులు ఎవరు చేశారో వాస్తవాలని ఈ శీర్షిక ద్వారా మీ ముందుంచుతాం.**

ఓ హిందువు ఇంటిలో పుట్టినవాడు, హింసకు పాల్పడితే అతడు జరిపిన హింసాకాండకు హిందూ మత ధర్మానికి ఎటువంటి సంబంధం లేదు. అలాగే క్రైస్తవ కుటుంబంలో పుట్టినవాడైనా, మరే ధర్మంలో పుట్టిన వాడైనా తీవ్రవాదానికి పాల్పడితే, వారి ధర్మాలకు తీవ్రవాదులకు ఎటువంటి సంబంధం లేదు. బాగానే ఉంది. కాని అలాంటి ఓ తీవ్రవాది గనుక ముస్లిం కుటుంబంలో పుట్టిన వాడైతే, అతనిని మాత్రం 'ఇస్లామిస్ట్ తీవ్రవాది' అని పిలుస్తారు. ఇక్కడ మాత్రం తీవ్రవాదికి అతని కుటుంబం యొక్క మత ధర్మాన్ని ఎందుకు తగిలిస్తారు?

ఇస్లాం అంటే 'శాంతి' అని అర్థం. మరి తీవ్రవాదానికి, శాంతి వ్యతిరేక మైనప్పుడు 'శాంతి తీవ్రవాది' అని ఎలా పిలువగలుగుతున్నారు?

ఇస్లాం పునరుద్ధరింపబడి ఇప్పటికి 1400 సం॥లు దాటింది. ఓ 50 సం॥ల క్రితం 'ఇస్లామిస్ట్ తీవ్రవాదులు' అనే పదం మీడియాలో ఎక్కడైనా కనిపించిందా? అప్పుడు కూడా ఇస్లాం ధర్మం ఉంది కదా! ప్రపంచంలో ఏ గ్రంథంలోనైనా మార్పులొచ్చి ఉండవచ్చు. కాని 1400 సం॥లు దాటినా ఓ అక్షరం కూడా మారని గ్రంథం "దివ్య ఖుర్'ఆన్". ఈ గ్రంథాన్ని చదివిన ప్రఖ్యాత విమర్శకులు, చరిత్రకారులు మరి ఏ గ్రంథాన్ని ప్రశంసించనంతగా ప్రశంసించారు. అంతెందుకు, మహాత్మగాంధీ ఏమన్నారో ఈ పత్రికలోని 3వ పేజీ చూడండి.

ఇస్లాం ధర్మం మానవులంతా సోదరులేనని బోధిస్తుంది. తన పొరుగింటివాడు పస్తులతో ఉంటే, కడుపు నిండా భోజనం చేయవద్దని, పొరుగువానితో తినేది పంచుకోమని శాసిస్తుంది. ఏ వ్యక్తి అయినా, తన శతృవు తనపై దాడి చేస్తాడని అనుమానముంటే సరిగ్గా నిద్రపోలేడు. కాని ఇస్లాం ధర్మాన్ని పాటించే ఓ ముస్లింకి శతృవు గనుక ఉంటే, ఆ శతృవు మాత్రం ప్రశాంతంగా నిద్రపోగలడు. నిజమైన శాంతిని ఎలా పొందాలో ఆచరణాత్మకంగా స్పష్టం చేసిన ధర్మమే-ఇస్లాం.

ప్రస్తుత మీడియా అమెరికా, యూరప్ దేశాలకు తొత్తుగా ఎందుకు పనిచేస్తుంది? మీడియాకు విలువలు లేవా?

ఏ ఇద్దరి మధ్యనైనా కక్షలు ఉన్నప్పుడు వారు ఓ కులానికో లేదా ఓ జాతికో చెందినవారైతే, వారి మధ్య జరిగే హింసాత్మక సంఘటనలను 'వ్యక్తిగత కక్షలు'గానూ, వారిద్దరూ రెండు వేర్వేరు కులాలకు చెంది ఉంటే, అవి 'కులపోరాటాలు' గానూ, రెండు విభిన్న మతాలకు చెందిన వారైతే, 'మత ఘర్షణలు' గానూ ప్రచారం జరుగుతుంది. వీటన్నింటిలో ప్రధానమైనది ఆ ఇద్దరి మధ్య ఉండే కక్ష మాత్రమే. దానిని మరుగున పెట్టి, వేరే రంగులో ఆ సంఘటనను చూపించే మీడియా వారికి మానవత్వం లేదా? వీరికి దేశభక్తి ఉండదా? వీరు సమాజ శ్రేయస్సును కాంక్షించరా? సమాజం విచ్ఛిన్నం అయితే వీరికి సంతోషమా?

**పాశ్చాత్య దేశాల మీడియా ముస్లిముల కోసం ప్రత్యేక భాషనుపయోగిస్తుంది. ఆ మీడియా భాషనే మనదేశంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ మీడియా భాషను అందరికీ వర్తింపజేసి, చారిత్రక విషయాలను ఓ సారి పరికిద్దాం**

- వర్తకం పేరుతో భారతీయులని మోసం చేసి, ఇండియాను వశపరచుకున్నది బ్రిటిష్ వాళ్లు. వారి మోసాన్ని '**క్రైస్తవుల**' **మోసంగా** అభివర్ణించారా? ధైర్యంగా యుద్ధం చేసి భారతదేశాన్ని వశపరచుకోగల శక్తిలేని ఈ బ్రిటిష్ వారందరూ మోసగాళ్ళేనా?
- **జలియన్‌వాలాబాగ్**లో జరిగిన దారుణ మారణకాండకు బాధ్యులెవరంటే, బ్రిటిష్ వాళ్ళు' అని చెబుతారు గాని, **"క్రైస్తవులని"** చెప్పరు.

- ప్రపంచంలో అతి పెద్ద తీవ్రవాది, దాదాపు 60 లక్షల మంది యూదులను ఊచకోతకోసిన **అడాల్ఫ్ హిట్లర్** ఓ క్రైస్తవుడే. కాని ఇతనిని హిట్లర్‌గానే చెబుతారే గాని, **'క్రైస్తవ తీవ్రవాది'** అని ఎవరూ అనరు.
- అమెరికాలోని ట్విన్ టవర్స్ కూలడానికి కారణమని చెబుతూ 'ఒసామా బిన్ లాడెన్' అనే ఓ వ్యక్తి కోసం మొత్తం 'ఆఫ్ఘనిస్తాన్' దేశంపైనే బాంబులు వేయడం **తీవ్రవాదమవుతుందా? యుద్ధమవుతుందా?**

(అమెరికాలోని ట్విన్ టవర్స్‌ని ఓ ప్లాన్‌తో అమెరికా అధ్యక్షుడే కూల్పించాడని, అమెరికాలోని యూనివర్శిటీ ప్రొఫెసర్లు, సైంటిస్టులు తమ వాదనలను, విశ్లేషణలని వెబ్‌సైట్‌లలో ఉంచారు. ఈ వివరాలు కూడా రాబోయే సంచికలలో అందిస్తాం. ఇది ముస్లిములపై బురద జల్లాలని మరియు రాజకీయ లబ్ధి కోసం అమెరికా అధ్యక్షుడు చేసిన మోసమా? లేక **ఓ క్రైస్తవ తీవ్రవాది ఆడిన పైశాచిక ఆటా?**)

- వినాశకర ఆయుధాలున్నాయంటూ, ఇరాఖ్‌పై దాడిచేసి ఇప్పటికి **12 లక్షల 17వేల 892 మంది ఇరాఖీయుల చావుకి** కారణమైన అమెరికా అధ్యక్షుడు ఈ శతాబ్దపు తొలి తీవ్రవాది కాడా? అమెరికా పౌరులలోని ఎక్కువ శాతం బుష్ నెం.1 టెర్రరిస్ట్ అని చెబుతున్నారు. ఇతను క్రైస్తవుడు. ఈయనకు మద్దతిచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని ఇటీవల ఈ యుద్ధం తప్పేనంటూ, అమెరికాను తప్పుపడుతూ, తాము ఈ యుద్ధానికి గుడ్డిగా సహకరించకుండా వుండాల్సిందని తమ బలగాలను ఉపసంహరించుకున్నారు.

ప్రపంచంలోని ఎంతోమంది ఇరాఖ్ దగ్గర వినాశకర ఆయుధాలు లేవంటూ చెప్పినా, ఉన్నాయని చెబుతూ ప్రపంచాన్ని మోసం చేసిన జార్జ్ బుష్ - **మీడియా భాష ప్రకారం** ఓ క్రైస్తవ తీవ్రవాదే కదా! తీవ్రవాదులు వారే. తీవ్రవాదులకు ఆయుధాల ద్వారా, ఆర్థికంగానూ మద్దతిచ్చేది వారే. నిందమాత్రం ముస్లింలపై.

- ప్రపంచంలో సూసైడ్ బాంబులు మొదలెట్టింది ఎల్.టి.టి.ఇ. వీరిని తమిళ్ టైగర్స్ అని, తీవ్రవాదులని అంటారేగాని 'హిందూ' తీవ్రవాదులనరు. శ్రీలంకలోని ఎంతమంది అమాయకులను వీరు పొట్టన పెట్టుకున్నారో ప్రపంచానికి తెలియనిదా?
- 1945 సంII కి ముందు ప్రపంచ పటంపై ఇజ్రాయెల్ అనే దేశం లేదు. వీరికి ఆశ్రయమిచ్చిన వారు పాలస్తీనియన్లు. అన్నం పెట్టిన చేతిని నరికే కసాయి వారిలా, ఈ యూదులు పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించారు. తమ భూమి కోసం పోరాడే పాలస్తీనా ముస్లిములు మాత్రం ప్రపంచం దృష్టిలో 'ముస్లిం' తీవ్రవాదులు.
- **'భగత్‌సింగ్'** భారతీయులకు ప్రియమైనవాడు మరియు దేశభక్తుడు. కాని ఇతను **బ్రిటిష్ వారికి తీవ్రవాది.** బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమేందుకు ఈ వీరుడు చేసిన పోరాటాన్ని భారతీయులు సమర్థించరా?
- పాలస్తీనా విషయంలో 'యూదులు' (ఇజ్రాయెలీయులు) చేసిన పనిని, భారతదేశం విషయంలో క్రైస్తవులు (బ్రిటిష్ వాళ్ళు) చేశారు. తమ మోసాన్ని, ద్రోహాన్ని ఎదిరించిన వారిని 'తీవ్రవాదు'లంటారు.

---

**ఈ పై విషయాలు చదివిన వివిధ ధర్మాల వారికి కోపం రావచ్చు. మా మత ధర్మానికి తీవ్రవాదానికి సంబంధము లేదు అని నిర్ద్వందంగా చెప్పనూవచ్చు. అదే విషయాన్ని 'ముస్లిములు' కూడా మిగతా ధర్మాలకు స్నేహపూర్వకముగా తెలియజేస్తున్నారు. పాశ్చాత్యదేశాలు మరియు ఓ ప్రత్యేక వర్గం వారు ప్రచారం చేసే మాయమాటలను నమ్మకండి. రెండు నాలుకల ధోరణి అనుసరిస్తున్న మీడియాను నిలదీయమని కోరుతున్నాం. ఇప్పటికే హిందూ ధర్మానికి చెందిన కొందరు మీడియా ప్రముఖులు, చలనచిత్ర దర్శకులు ఇస్లాంపై జరుగుచున్న వ్యతిరేక ప్రచారాన్ని బాహాటంగానే ఖండిస్తున్నారు. తీవ్రవాదంతో ఇస్లాంని కలపవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించండి.**

---

**దివ్యఖుర్'ఆన్‌లో స్పష్టంగా ఇలా ఉంది:**

''.....హత్యకు బదులుగా గాని లేదా కల్లోలాన్ని వ్యాపింప జేసి నందుకుగాని కాక, మరే కారణం వల్లనైనా **ఒక మానవుణ్ణి చంపినవాడు సమస్త మానవులను చంపినట్లే. ఒక మానవుడి ప్రాణాన్ని కాపాడినవాడు మొత్తం మానవుల ప్రాణాలను కాపాడినట్లే** ....'' (దివ్య ఖుర్'ఆన్ 5:32)

''ఒకవేళ మీరు ప్రతీకారం చేస్తే కేవలం మీపై దౌర్జన్యం జరిగిన మేరకే ప్రతీకారం చెయ్యండి. కాని **మీరు సహనం చూపితే, అది నిశ్చయంగా సహనం చూపేవారికే మంచిది.''**
(దివ్య ఖుర్'ఆన్ 16:126)

## యుద్ధ రంగానికి మానవీయతను నేర్పింది ఇస్లాం ధర్మమే.

యుద్ధ నియమాలకి సంబంధించి ముహమ్మద్ (స) జారీ చేసిన ఆదేశాలు: ప్రాజ్ఞతకు చేరని బాలల్ని, స్త్రీలను, వృద్ధుల్ని చంపరాదని, ఖర్జూరపు చెట్లను, ఫలాలనిచ్చే చెట్లను నరకడమో, కాల్చడమో చెయ్యరాదని, ఆరాధనల్లో నిమగ్నులయి ఉన్న స్త్రీ పురుషుల ఏకాగ్రతను భంగపరచ రాదని, విశ్వాస భంగం చెయ్యకూడదని, చిత్రవధకు ఒడిగట్ట రాదని, వంచనకు పాల్పడకూడదని, మాయోపాయం కూడదని, ఇటువంటి నియమాలను ప్రవక్త (స) తన అనుచరులకి జారీ చేశారు. ఇస్లాం ధర్మం ప్రకారం, శరణువేడిన వాడిని వదిలివేయడమే కాకుండా రక్షణ కూడా కల్పించాలి. దైవ విశ్వాసుల (ముస్లింల)లోని ఇటువంటి లక్షణాలను గమనించడం వల్లనే, తరువాతి కాలంలో వీరి వశమైన దేశాలలోని ప్రజలు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడం జరిగింది. కత్తితో ఇస్లాం ధర్మం వ్యాపించలేదు. మానవత్వం తోనే వ్యాపించింది.

**తీవ్రవాదానికి నిర్వచనం :** ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ప్రకారం రాజకీయ లబ్ధికోసం గాని ప్రభుత్వం చేత బలంతో పనులు చేయించుకోవడానికి హింసాత్మక చర్యలనుపయోగించడాన్ని 'తీవ్రవాదం' అంటారు. ఈ పదం మొట్టమొదట 1790లో ఫ్రెంచ్ విప్లవం సందర్భంలో ఉపయోగించబడింది.

ఈ నిర్వచనం అంత సులభమైనది కాదు. ఉదాహరణకు మనదేశ విప్లవవీరుడు 'భగత్‌సింగ్', బ్రిటిష్‌వారి దృష్టిలో టెర్రరిస్ట్. కాని భారతీయుల మనస్సులలో ఆయనంటే ఎంతో అభిమానం. అతనిని దేశభక్తుడుగా భావిస్తాం. ఒకే మనిషి ఒక దేశానికి సంబంధించి 'దేశభక్తుడు', మరో దేశానికి అతను 'తీవ్రవాది'. దీనిని బట్టి ఒకరికి తీవ్రవాది అయినవాడు అందరికీ తీవ్రవాది కాడు అని స్పష్టమౌతుంది.

1793 మరియు 1794 సం॥లను తీవ్రవాద పాలిత సం॥లుగా పిలుస్తారు. ఆ కాలంలో మేక్సిమిలన్ రోబెస్‌ఫియర్ 5 లక్షల మందికి పైగా ప్రజలను అరెస్ట్ చేయించాడు. అందులో నలభైవేల మందిని ఉరి తీయించాడు. 2 లక్షల మందికి పైగా ప్రజలను వెళ్ళగొట్టాడు. 2 లక్షల మంది జైలులో తిండి లేక, టార్చర్ వలన మరణించారు.

అంతర్జాతీయ మీడియా-ప్రత్యేకంగా పాశ్చాత్య దేశీయుల మీడియా మాటిమాటికి ఇలా ప్రచారం చేస్తూనే ఉంది.

**"ముస్లిములందరూ తీవ్రవాదులు కాదు.**
**కాని టెర్రరిస్టులందరూ ముస్లిములే"**

నిజానికి టెర్రరిస్టులందరూ కూడా ముస్లిములు కారు.

వీరిలో **అత్యధిక శాతం ఓ వర్గానికి చెందినవారే.**

**ప్రపంచంలో సుమారు 150 కోట్ల మంది ముస్లిములు ఉన్నారు. వీరిలో 1 శాతం కంటే చాలా తక్కువ, కనీసం 0.1 శాతం మంది కూడా తీవ్రవాదులు కారు. ఒక వర్గంలో 99.9 శాతం కంటే ఎక్కువ మంది తీవ్రవాదులు కానప్పుడు, ఆ వర్గం వారి ధర్మాన్ని తీవ్రవాదానికి ఎలా తగిలించారు? ఇంతకంటే ఘోరమేమైనా ఉందా?**

**ఏయే తీవ్రవాద సంస్థ ఎన్నెన్ని దాడులు జరిపింది, ఎంతమందిని పొట్టన పెట్టుకుంది? వచ్చే సంచిక నుండి ఇన్షా అల్లాహ్ ప్రారంభిస్తాం.**

| 'పాలస్తీనా' ముస్లిములు తీవ్రవాదులా? | 'ఇజ్రాయెల్' యూదులు తీవ్రవాదులా? |
|---|---|

మన ప్రింట్ మీడియాలోగాని, అమెరికన్ **CNN** మరియు బ్రిటిష్ వారి **BBC** లలో చూపించనటువంటి ఫొటోలను చూడగోరేవారు ఈ క్రింది వెబ్‌సైట్‌లో చూడండి.

http://www.usislam.org/debate/Israeli%20Atrocities.htm

గుండె నిబ్బరం ఉన్నవారు మాత్రమే ఈ ఫొటోలను చూడండి. 'ఇజ్రాయెల్' దేశస్థులు ఎలాంటివారో అర్థమవుతుంది.

**తీవ్రవాదాన్ని ఎవరుచేసినా, ఏ రూపంలో చేసినా మేమంతా వ్యతిరేకిస్తున్నాం. పాలస్తీనీయులను తీవ్రవాదులుగానూ, వారిని అణచివేసి, వారిని దోచుకున్న వారిని శాంతి కాముకులుగా, సామాన్యులుగా ప్రచారం చేయడం ఎంతవరకూ సబబో మీడియా వారిని మరియు మీడియా మాటలను నమ్మినవారిని ఆలోచింప జేయాలన్నదే మా ఉద్దేశ్యం.**

**మేము వారిలో ఎవరినీ ప్రత్యేకంగా సమర్థించడం లేదు. పాఠకులే నిర్ణయించాలి.**

**ఇరాఖ్ యుద్ధం కోసం అమెరికా చేసిన ఖర్చు**

524,073,300,270 అమెరికన్ డాలర్లు

**మన ఇండియన్ కరెన్సీలో అయితే**

20 లక్షల 96 వేల 290 కోట్ల రూపాయలు

**ఇంతవరకూ చనిపోయిన ఇరాఖీయుల సంఖ్య :**

12 లక్షల 17వేల 892 మంది

http://national priorities.org

***అల్-ఖైదా*** **అనే తీవ్రవాద సంస్థ నిజంగా ఉందా? లేదా? వివరాలు త్వరలో**

## తీవ్రవాదికి నోబెల్ శాంతి బహుమతి

రెండవ ప్రపంచ యుద్ధానంతరం యూదులు 259 తీవ్రవాద దాడులు జరిపారు. 22 జూలై 1946 తేదీన మెనాకెమ్ బెగిన్ అనే తీవ్రవాద నాయకుడు కింగ్ డేవిడ్ హోటల్‌పై బాంబుదాడి జరిపాడు. 91మంది చనిపోయారు. ఆరోపణ మాత్రం ముస్లిములపై నెట్టబడింది.

ఈ పెద్ద దాడి తర్వాత, బెగిన్ బ్రిటిష్‌వారికి నెం.1 తీవ్రవాది. కొన్ని సంవత్సరాల తర్వాత ఇజ్రాయెల్‌కు ఈయన తొలి ప్రధాన మంత్రి కావడం మరియు నోబెల్ శాంతిబహుమతిని అందుకోవడం జరిగింది.

## శాంతి స్వరూపుడు

దైవం ఒక్కరేనని, సృష్టికర్తను తప్ప అన్యులను ప్రార్థించ వద్దనే విషయాన్ని బోధిస్తూ, అదే విషయాన్ని తెలియజేయడానికి దైవ ప్రవక్త ముహమ్మద్(స) 'తాయిఫ్' పట్టణానికి వెళ్ళారు. ఆ పట్టణ ప్రముఖులు ప్రవక్త(స)ను తిరస్కరించడమే కాక తమ పిల్లలను ఉసిగొల్పి, రాళ్ళు రువ్వేలా చేశారు. అలా రాళ్ళు రువ్వుతూ 3 మైళ్ళ వరకూ వెంబడించారు. శరీరమంతా రక్తసిక్తమైంది. బాధతో ఆకాశం వైపు చూస్తూ దైవాన్ని ప్రార్థించారు. కరుణామయుడు అయిన అల్లాహ్ ఆదేశంచే ఓ దేవదూత వచ్చారు. ప్రవక్త(స) అనుమతినిస్తే, రెండుకొండల నడుమనున్న తాయిఫ్ పట్టణాన్ని నుగ్గు చేసి తృటిలో నాశనం చేస్తానన్న దైవదూతతో ప్రపంచ శాంతిదూత ఐన ముహమ్మద్(స) ఇలా అన్నారు:

**"వద్దు వద్దు. ఆ పనిచేయకండి. ఈనాడు వీళ్ళు ఇస్లాం స్వీకరించకపోతే, రేపు వీరి సంతానమయినా స్వీకరించవచ్చని నాకు ఆశ ఉంది. వారి భావి సంతతి దైవవిశ్వాసులయిపోవచ్చు. అంచేత వీళ్ళను అంతమొందించడం నా కిష్టం లేదు".**

- డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు

**అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో**

# శాంతిబాట టీమ్

ఈ తొలి సంచిక ద్వారా మా 'శాంతిబాట' టీమ్‌గురించి పాఠకులకు తెలియజేయాల్సిన బాధ్యత మాపై ఉంది.

సామర్లకోటలో **'వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ'**ను గత సంవత్సరం జూలై నెలలో స్థాపించడం జరిగింది. అదే నెలలో మా కంటే కొద్ది రోజుల ముందుగా, ఒకే ఆశయంతో మా సోదరులు కొందరు వైజాగ్‌లో 'ట్రూవిజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ' స్థాపించడం జరిగింది.

రెండు సొసైటీల లోని యాక్టివ్‌గా పనిచేసే ఎగ్జిక్యూటివ్ సభ్యులందరం కలిసి 'శాంతిబాట టీమ్'గా ఏర్పడి విశ్వనాయకుడైన ముహమ్మద్(స) వారి ఆచరణను అందరికీ అర్థమయ్యే విధంగా ఈ మాసపత్రిక ద్వారా అందించాలనే సంకల్పంతో 'అల్లాహ్ పేరుతో' ముందడుగు వేశాం. ఈ ధార్మిక సేవలో మీ వంతు సహకారం అందివ్వమని మనవి చేసుకుంటున్నాం.

లోకజ్ఞానం మరియు ధార్మిక జ్ఞానం రెండూ అవసరమే. సైన్స్‌లో ఎంత పురోగతి సాధించినా సరే, ధార్మిక జ్ఞానం లేకపోతే, సాధించిన ఫలితాలు దుర్వినియోగం అవుతాయి. ధార్మిక జ్ఞానమున్న శాస్త్రవేత్త మరింతగా రాణించగలుగుతాడు. నైతిక విలువలు కూడా ఎడ్యుకేషన్‌లో ఓ భాగమే! అందుకోసమే పిల్లలకు Moral Science అనే ఓ సబ్జక్టును కూడా ఎలమెంటరీ స్కూళ్లలో బోధిస్తున్నారు.

ధార్మిక జ్ఞానం మరియు లోకజ్ఞానంతో కూడిన ఎడ్యుకేషన్‌ని ప్రోత్సహించాలనే సంకల్పంతోనే, మా రెండు ఎడ్యుకేషనల్ సొసైటీలు కలిసి పనిచేస్తున్నాయి.

ఖుర్'ఆన్ మరియు సున్నత్ ప్రకారమే ధార్మిక సేవను చేయ సంకల్పించాం. మాకు ఆదర్శం 'ముహమ్మద్(స)' మాత్రమే. ప్రఖ్యాత విద్వాంసులను గాని, ప్రఖ్యాత ప్రసంగీకులను గాని మేము ఆదర్శంగా చేసుకోలేదు. జమియత్‌ల మధ్య వివాదాలకు కారణమయ్యే విషయాలు ఈ పత్రికలో, ఇన్షాఅల్లాహ్ ఉండవు. మెడిసిన్, సైన్స్, ఇంజినీరింగ్, వాణిజ్య రంగాలలో ఉన్నత విద్య నభ్యసించి, డాక్టరేట్స్ పొందినవారు, మెడికల్ స్టూడెంట్స్, ఆలిమ్‌లు, ఉన్నత విద్యార్హతలు లేకపోయినా, అల్లాహ్‌పై ధృఢ విశ్వాసం కల్గిన మా ప్రియమైన సోదరుల, సోదరీమణుల సమిష్టి కృషి ఈ శాంతిబాట పత్రికలో ప్రతిబింబిస్తుంది.

అన్యమత ధర్మాలకు చెందిన సోదరులను కించపరచడం గాని, లేదా వారి గ్రంథాలను ఆధారంగా చేసుకుని ధార్మిక ప్రచారాన్ని ఇన్షాఅల్లాహ్ మేము చేయబోము. అంతేకాకుండా, అటువంటి విధానాలను మేము వ్యతిరేకిస్తున్నాము.

**ఏ మత ధర్మం వారిని నొప్పించని విధంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాము.**

అత్యుత్తమ దైవగ్రంథం, 'ఖుర్'ఆన్' మరియు ముహమ్మద్(స)వారి ఉత్తమ బోధనలకు వ్యతిరేకంగా ఉండే ఏదైనా విషయం, మా పొరపాటువల్ల ఈ పత్రికలో గనుక మీకు కనిపిస్తే, మా దృష్టికి తీసుకురావడాన్ని లేదా మా వ్యాసాలపై ఎటువంటి సద్విమర్శనైనా సగౌరవంగా స్వీకరిస్తాం.

ఇప్పటివరకూ ఉన్న ఏ మాసపత్రికకు 'శాంతిబాట' పోటీ కాదు. అంతర్జాతీయ ప్రమాణాలతో నడిచే సైన్స్ పత్రికలకు ధీటుగా, అల్లాహ్ కరుణతో 6 నెలలు చేసిన నిరంతర శ్రమకు ప్రతిరూపమే శాంతిబాట. అదనంగా మరికొన్ని శీర్షికలను ప్రారంభించాలని అనుకుంటున్నాము.

ఇన్షా అల్లాహ్, రెండవ సంచిక నుండి మరింత ఆకర్షణీయ డిజైన్లతో ముస్తాబవుతోంది.

**"చదవండి! చదివించండి! చందాదారులను చేర్పించి మీ వంతు సహకారాన్ని అందించండి"**

## బాలబాలికలకు ప్రత్యేకం

ప్రతీ స్త్రీ లేదా పురుషునికి తొలి బడి అమ్మ ఒడి. గొప్ప గొప్ప జ్ఞానులు, మేధావుల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంటుంది. తొలి గురువులు తల్లిదండ్రులే. ఆ తరువాతనే, పాఠశాలలో చేరిన దగ్గరనుండి, మిగిలిన గురువులు పరిచయమౌతారు. వీరందరినీ మీరు గౌరవించాలి. అయితే వీరందరికీ జ్ఞానాన్ని ఇచ్చిన సృష్టికర్తే విశ్వమంతటికీ గురువు - ఆయనే 'అల్లాహ్'. ఏ గురువు చెప్పినా అర్థం కాకపోయినా లేక మరేదైనా చెప్పుకోలేని సమస్య మీకొస్తే డైరెక్టుగా అల్లాహ్‌నే అడగండి. ఆయన వింటాడు. మీకు జవాబు కూడా వస్తుంది.

అయితే ఇక్కడ ఓ ముఖ్యవిషయాన్ని మీకు ఓ ఉదాహరణ ద్వారా చెబుతాను. సెల్‌ఫోన్‌లో మాట్లాడేటప్పుడు, మీ వైపు సిగ్నల్ సరిగ్గా లేకుంటే, అవతలి వ్యక్తి మాటలు మీ సెల్‌కు చేరవు కదా! అలాగే 'అల్లాహ్' ఇచ్చిన సమాధానం మీకు అర్థమవ్వాలంటే, మీ సిగ్నల్ బలంగా ఉండాలి. సెల్‌ఫోన్ సిగ్నల్ కాదు. అల్లాహ్‌పై మీ మనస్సులో ఉన్న విశ్వాసం చాలా బలంగా ఉండాలి. ఖుర్ఆన్‌ను, ముహమ్మద్(స) వారి బోధనలను (హదీసులను) అర్థం చేసుకుని, వాటి ప్రకారం మీరు ఆచరిస్తే, క్లాసులో మీరే టాప్ రేంకర్స్. విజయులు మీరే. అలా కాకపోతే నన్నడగండి!

### సృష్టికర్త

మీరు స్కూలుకి వెలుతున్నప్పుడు దారిలోగాని, జంక్షన్‌లో గాని, పాఠశాలలో గాని, శిలా విగ్రహాలు చూసే ఉంటారు. ఉదా: గాంధీ, అంబేద్కర్ విగ్రహాలు. వాటిని చూస్తే మీకేమనిపిస్తుంది. వాటంతట అవే పుట్టాయా? లేక ఎవరైనా తయారుచేశారా? అని సందేహమొస్తుంది కదా! ఎవరో శిల్పి లేదా కళాకారుడు వాటిని తయారు చేసాడని తరువాత తెలుసుకుంటారు.

అలాగే ఈ భూమిని, సూర్యున్ని, చంద్రున్ని, మనందరినీ, జంతువులను, పక్షులను, ప్రకృతి మొ॥న వాటితో కూడిన సమస్త విశ్వాన్ని కూడా ఎవరో తయారుచేసే ఉంటారు. విగ్రహాలలాగే వాటంతట అవి పుట్టలేదు.

ఇప్పుడు నీ వయస్సు 7 సం॥లు అనుకుందాం. నీ ఎత్తు 100 సెం.మీ అనుకుందాం. నీవు 2వ తరగతి చదువుతున్నావు. రెండు సంవత్సరాల క్రితం, నీకు 5 సం॥లు. అప్పుడు యు.కె.జి. చదువుతున్నావు. ఇప్పటికంటే అప్పుడు కాస్త పొట్టిగా ఉన్నావు. మరో 3 సం॥లు వెనక్కి వెళితే నీవు ఇంకా చిన్నగా ఉన్నావు. స్కూలులో ఇంకా జాయిన్ కాలేదు. మరో 2 సం॥లు వెనక్కి వెళితే, నీవు నేలపై ప్రాకుతున్నావు. అలాగే మరో సం॥ వెనక్కి వెళితే నీ తల్లి గర్భంలో ఉన్నావు. మరో 2 లేదా 3 సం॥లు వెనక్కి వెళ్లు. నీ మాతృమూర్తికి అప్పటికి ఇంకా పెళ్లి కాలేదు. మరి అప్పుడు నీ వెక్కడున్నావు? ఎక్కడా లేవా? ఆలోచించు!

ఎక్కడా లేని నీవు, నీ తల్లి గర్భంలోకి, అలాగే ఆమె ప్రసవించాక ఈ భూమి పైకీ నీవు ఎలా వచ్చావో, అదే విధంగా ఏమీ లేని శూన్యం నుండే ఈ విశ్వాన్నంతటిని అల్లాహ్ తయారుచేశాడు. ఆయనే సృష్టికర్త. (హారున్-యహ్యా సౌజన్యంతో)

**(మిగతా భాగం వచ్చే సంచికలో)**

**మీకు స్కూలులో ఇలా నేర్పి ఉంటారు**

1. Optics అంటే 'కాంతి విజ్ఞానశాస్త్రం'. 17వ శతాబ్దంలో కటకాలు (lenses), కాంతి (light) మరియు పట్టకాల(prisms) పై చేసిన అధ్యయనం ద్వారా **ఐజాక్ న్యూటన్** ఈ 'కాంతి విజ్ఞానశాస్త్రానికి' సంబంధించిన ఆధునిక సైన్స్‌కి పునాదివేశారు.

   *Isaac Newton's 17th century study of lenses, light and prisms forms the foundation of the modern science of optics .*

**కాని మీరు తెలుసుకోవల్సిన అసలు నిజం ఏమిటంటే ..**

1. కాని Optics అభివృద్ధికై న్యూటన్ చేసిన ప్రతీది, శతాబ్దాలకు ముందరే 11వ శతాబ్దంలోనే ముస్లిం శాస్త్రవేత్త **అల్-హైతమ్** ప్రయోగాత్మకంగా నిర్ధారించారు. అసంఖ్యాక నిపుణులు '**అల్-హైతమ్**'ని 'కాంతి విజ్ఞానశాస్త్ర వ్యవస్థాపకుడు'గా పేర్కొన్నారు. **అల్-హైతమ్** యొక్క ప్రభావం న్యూటన్‌పై ఉండవచ్చని చిన్న అనుమానం లేకపోలేదు. **అల్-హైతమ్** మధ్యయుగ కాలానికి సంబంధించి ఎక్కువుగా ఉదాహరించబడిన భౌతికశాస్త్రవేత్త. అత్యధిక సంఖ్యలో యూరప్ శాస్త్రవేత్తలు **అల్-హైతమ్** యొక్క పరిశోధనలను ఉపయోగించుకొనడం మరియు ఉదాహరించడం జరిగింది. ఈ సంఖ్య **న్యూటన్** మరియు **గెలీలియో**లను కలిపి ఉదాహరించిన సంఖ్య కంటే చాల ఎక్కువ.

   *In the 11th century al-Haytham determined virtually everything that Newton advanced regarding optics centuries prior and is regarded by numerous authorities as the "founder of optics."*

*There is little doubt that Newton was influenced by him. Al-Haytham was the most quoted physicist of the Middle Ages. His works were utilized and quoted by a greater number of European scholars during the 16th and 17th centuries than those of Newton and Galileo combined.*

2. జాన్ నేపియర్ 1614 ఎ.డి.లో లాగర్థమ్స్ మరియు లాగర్థమిక్ పట్టికలను కనుగొన్నాడు.

   *In 1614, John Napier invented logarithms and logarithmic tables.*

2. కాని శతాబ్దాల పూర్వమే, ముస్లిం గణితశాస్త్రజ్ఞులు లాగర్థమ్స్‌ని కనుగొనడం, వాటి పట్టికలను తయారుచేయడం జరిగింది. ఇటువంటి పట్టికలు చాలా ముందరే, అంటే 13వ శతాబ్దంలోనే బాగా వాడుకలో ఉండేవి.

   *Muslim mathematicians invented logarithms and produced logarithmic tables several centuries prior. Such tables were common in the Islamic world as early as the 13th century.*

---

## ఎల్.కె.జి., యు.కె.జి. మరియు 1వ తరగతి చదివే పిల్లల కోసం ఓ రైమ్ (Rhyme) : మై మదర్

హ్రజత్ అబూహురైరా (రజి) ఉల్లేఖించారు. "ఒక వ్యక్తి ప్రవక్త (స) సమక్షంలో హాజరయి అడిగాడు. 'దైవ ప్రవక్తా! నా అనురాగానికి ఎక్కువ అర్హులు ఎవరు?" ఆయన, 'నీ తల్లి' అని పలికారు. అతను మళ్లీ అడిగాడు 'ఆ తరువాత ఎవరు?' అని. 'నీ తల్లి', తర్వాత ఇంకెవరు? 'నీ తల్లి', 'ఆ తర్వాత' 'నీ తండ్రి' అని ఆయన (స) అన్నారు.

ఈ హదీసుకు సంబంధించిన గేయమే - మై మదర్. **Album:** I look, I see - **Song : MY MOTHER**

**Teacher :** The prophet (PBH) told us that we must obey Allah and his messenger at all times. But after that who else did he tell us to listen to and be close to?
**Children :** My mother
**Teacher :** Well done

Who should give my love to?
My respect and my honour to?
Who should you pay good mind to - after Allah,
And Rasullullah?
Comes your Mother,
Who next? Your Mother
Who next? Your Mother
And then your Father

Because who used to hold you
And clean you and clothe you?
Who used to feed you
And always be with you?
When you were sick, stay up all night,
Holding you tight?
That's right no other, my Mother

Who should you take good care of,
Giving all my love?
Who should I think the most of - after Allah
And Rasullullah?
Comes your Mother,
Who next? Your Mother
Who next? Your Mother
And then your Father
Because who used to hear you
Before you could talk?
Who used to hold you
Before you could walk?
And when you fell, who'd pick you up?
Clean your cut?
No one but, your Mother, my Mother

Who should you stay right close to?
Listen most to?
Never say no to – after Allah
And Rasullullah?
Comes your Mother,
Who next? Your Mother
Who next? Your Mother
And then your Father

Because who used to hug you
And buy you new clothes?
Comb your hair and blow your nose?
And when you cried who wiped your tears?
Knows your fears? Who really cares?
My Mother

Say Alhamdulillah,
Thank you Allah
Thank You Allah for my Mother

# ఖుర్ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదువ్రుదాం

**"(ప్రవక్తా!) మేము ఎంతో శుభవంతమైన ఈ గ్రంథాన్ని నీ పై అవతరింపజేశాము, ప్రజలు దాని వాక్యాలను గురించి ఆలోచించాలనీ, బుద్ధిమంతులూ, ఆలోచనాపరులూ దానినుండి గుణపాఠం నేర్చుకోవాలనీని'' (దివ్య ఖుర్ఆన్ 38:29)**

**ముహమ్మద్ (స) ఇలా చెప్పారు: "మీలో శ్రేష్ఠులు ఎవరంటే ఖుర్ఆన్‌ని నేర్చుకునేవారు మరియు నేర్పించేవారు" (బుఖారి)**

పైన చెప్పిన రెండు విషయాల సాధనకై ఓ చిరుపుస్తకాన్ని ఇంగ్లీషులో, ఉర్దూలో తయారుచేసి ఇంటర్నెట్‌లో ఉంచారు. ఖుర్ఆన్‌లో దాదాపుగా 77,800 పదాలున్నాయి. అందులో దాదాపు 83 శాతం అంటే 64,282 పదాలను తీసుకుంటే, అందులోని కొన్ని పదాలే మాటి మాటికి వస్తూ ఉంటాయి. కాబట్టి ఈ 83 శాతం పదాలను నేర్చుకోగలిగితే, మీరు చదువుతున్నప్పుడే దాని అర్థం కూడా మీ పఠనంతో పాటుగా అర్థమైపోతూ ఉంటుంది. ఉదాహరణకు ప్రతీ నెల 24 పదాలు చొ॥న 6 నెలలలో 144 పదాలను ఈ శీర్షిక ద్వారా ఇన్షాఅల్లాహ్ అందజేస్తాం. మీరు 6 నెలలలో ఈ 144 పదాలను నేర్చుకుంటే మీకు నిజానికి ఖుర్ఆన్‌లోని 32,263 పదాలను, అంటే ఖుర్ఆన్ గ్రంథంలోని దాదాపు 42 శాతం పదాలను నేర్చేసుకున్నట్లే.

అరబీ పదాలకు అర్థాలను ఇంగ్లీషులో కంపైల్ చేసిన సోదరుని పేరు డా॥ అబ్దుల్ అజీజ్ అబ్దుల్ రహీమ్. ఈ పదాలను www.emuslim.com అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేయడం జరిగింది. ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నవారు, ఈ సైట్‌నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఈ పదాలకు ఉచ్ఛారణ మరియు అర్థాలను తెలుగులో అందిస్తున్నాము.

ఇక్కడ ముఖ్యంగా మీరు గమనించవలసింది ఏమిటంటే, అరబీ పదాలకు సర్వసామాన్యంగా ఉండే అర్థాన్ని మాత్రమే ఇవ్వడం జరిగింది. వాస్తవానికి ఆ పదానికి ఇంకా ఎక్కువ అర్థాలు ఉండవచ్చు. సందర్భాన్ని బట్టి ఇతర అర్థాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కాని అటువంటి పదాల సంఖ్య తక్కువే. పదాలను అక్షరాల క్రమంలో (alphabetical order) ఇవ్వడం వలన అర్థాలు వెతకడం సులభమౌతుంది. ఈ చిరు పుస్తకం కోసం చాలా పుస్తకాలను రిఫర్ చేయడం జరిగిందని తెలియజేశారు.

అరబీ పదాలకు సరిపోయే ఖచ్చితమైన ఉచ్ఛారణను తెలుగులో ఇవ్వడం చాలా కష్టం. అందుకని ఈ పదాలను ఉచ్ఛరించడం కోసం మేమిచ్చిన ఉచ్ఛారణను కాకుండా, మీ దగ్గరలోని హాఫిజ్, మౌలానాలను లేదా అరబీ చదువగలిగిన వారిని సంప్రదించమని మనవి చేసుకుంటున్నాం.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| هٰذَا | (హాదా) | = **ఇది** (పు) | تِلْكَ | (తిల్క) | = **అవి** (br.pl.) | غَيْر | (గైర్) | = **ఇతరత్రా** |
| ذٰلِكَ | (దాలిక) | = **అది** (పు) | اَلَّتِي | (అల్లతీ) | = **ఏదైతే/ఎవరైతే** | دُونَ | (దూన) | = **ఇది కాకుండా** |
| هٰذِهٖ | (హాదిహి) | = **ఇది** (స్త్రీ) | لَا اِلٰهَ | (లా ఇలాహ) | = **ఆరాధ్యుడు లేడు** | اِلَّا | (ఇల్లా) | = **తప్ప, కాకపోతే** |
| تِلْكَ | (తిల్క) | = **అది** (స్త్రీ) | اِلَّا اللّٰه | (ఇల్లల్లాహ్) | = **అల్లాహ్ తప్ప** | نَعَمْ | (న'అమ్) | = **ఔను** |
| هٰؤُلَاءِ | (హావులాయి) | = **ఇవి/వీరు** (స్త్రీ/పు) | كَلَّا | (కల్లా) | = **సాధ్యం కాదు ఖచ్చితంగా కాదు** | | | |
| اُولٰئِكَ | (ఉలాయిక) | = **అవి/వారు** (స్త్రీ/పు) | لَنْ | (లన్) | = **ఎంతమాత్రం కాదు** (భ) | | | |
| اَلَّذِي | (అల్లదీ) | = **ఎవరైతే** (పు) | لَمْ | (లమ్) | = **కాదు** | | | |
| اَلَّتِي | (అల్లతీ) | = **ఎవరైతే** (స్త్రీ) | مَا | (మా) | = **కాదు, ఏమిటి, ఏదైతే** | | | |
| اَلَّذِينَ | (అల్లదీన) | = **ఎవరైతే** (బ) | لَيْسَ | (లైస) (లైసత్) | = **కాదు** (పు) = **కాదు** (స్త్రీ) | | | |
| هٰذِهٖ | (హాదిహి) | = **ఇవి** (br.pl.) | بَلَى | (బలా) | = **ఔను, ఎందుకు కాదు** | | | |

(పు) = పు:లింగం (స్త్రీ) = స్త్రీలింగం (భ) = భవిష్యత్ కాలం (బ) = బహువచనం

ఓ పాతిక సంవత్సరాల క్రితం వాస్తవ దైవధర్మాన్ని తెలుసుకోవడానికి 'భాష' అనే ఓ పెద్ద గోడ అడ్డుగా ఉండేది. "తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్" చేసిన కృషితో తెలుగులో ఇస్లామీయ సాహిత్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. వీరి ప్రేరణతో మరెన్నో సంస్థలు ఇస్లాం ధర్మానికి సంబంధించిన విషయాలన్నింటినీ తెలుగులో అందించాలనే తపనతో ఉన్నాయి. వీరందరికీ అల్లాహ్ సాయపడుగాక (ఆమీన్).

ఇస్లాం ధర్మాన్ని అర్థం చేసుకున్న ముస్లిం యువత, వివిధ మత ధర్మాల మధ్య తులనాత్మక అధ్యయనంపైనా మరియు డిబేట్లపై ప్రస్తుతం అత్యుత్సాహాన్ని చూపెడుతున్నారు. వివిధ మత ధర్మాల మధ్య తులనాత్మక అధ్యయనం ఎన్నో దశాబ్దాల క్రితమే జరిగింది. అహమద్ దీదత్ లాంటి వ్యక్తులు ఎన్నో డిబేట్లలో పాల్గొన్నారు. ఆయన డిబేట్ల వెనుక ఓ ప్రత్యేకమైన కారణముంది. ఆయనలో తన మత ధర్మాన్ని కించపరచిన వారికి సమాధానం చెప్పాలనే పట్టుదల బాగా పెరిగింది. ఇస్లాం ధర్మాన్ని బాగుగా అర్థం చేసుకుని, తులనాత్మక అధ్యయనాల ఆధారంగా డిబేట్లలో ప్రత్యర్థుల నోటమాట లేకుండా చేశారు. అహమద్ దీదాత్‌గారి విషయంలో ఆయన యొక్క నియ్యత్ (సంకల్పం) ఏమిటనేది అర్థం చేసుకోవాలి. ఆయన నియ్యత్ ప్రకారంగా అల్లాహ్ ఆయనను సఫలీకృతుణ్ణి చేసి ఉండవచ్చు. ప్రస్తుతం మన రాష్ట్రంలో జరుగుతున్న డిబేట్లు చూస్తుంటే రాజకీయ నాయకుల మధ్య జరిగే డిబేట్స్‌లా ఉన్నాయి. నిజంగా ఈ రోజు ఎవరైనా ఏ మత ధర్మాన్ని గురించి అయినా చాలా సులభంగా తెలుసుకోవచ్చు.

ఓ వ్యక్తికి మీరు మంచినీరు అందించినప్పుడు, అది చాలా స్వచ్ఛమైనదని చెప్పవలసిన అవసరం మీకు లేదు. ఆ నీటిని తను రోజూ త్రాగే నీటితో అతనే పోల్చుకుంటాడు. అప్పుడు అతనే ఆ విషయం గురించి మాట్లాడతాడు. స్వచ్ఛమైన ధర్మాన్ని తెలియ జేయడం వరకే మీ బాధ్యత. ఈ విషయంలో ముహమ్మద్(స) ఆచరించి చూపిన విధానమే శ్రేయస్కరం. ప్రవక్త (స) వారి సాంప్రదాయాన్ని అనుసరిస్తే చాలు. అంతకంటే మహిమ మరోటి లేదు. ఖుర్‌ఆన్ మరియు హదీసులను ఓసారి చదివేసి, నాకు ఇస్లాం అర్థమైపోయిందని భ్రమించేవారు చాలామందే ఉన్నారు. శతాబ్దాల తరబడి ఈ గ్రంథంపై పరిశోధన జరుగుతూనే ఉంది. కొత్త విషయాలు బయలుపడుతూనే ఉన్నాయి. ప్రతీరోజూ మీకు సౌలభ్యంగా ఉండేవిధంగా ఖుర్‌ఆన్ మరియు హదీసులను కొంతసేపైనా చదవండి.

ఇస్లాం ధర్మానికి ఘనమైన చరిత్ర ఉంది. పనికిరారనుకున్న వారిని సామ్రాజ్యధినేతలను చేసింది. సిద్ధాంతాలతోనే సరిపెట్టుకుంటున్న సైన్స్ లో ప్రయోగాలను చేర్చింది. మధ్యపానాన్ని సంపూర్ణంగా నిషేధించింది. వ్యభిచారం, జూదం, వడ్డీ, జ్యోతిష్యం మొ॥వి దూరంచేసి ఆరోగ్యవంత మైన సమాజాన్ని ఏర్పరచింది. ఈ గొప్ప దైవధర్మాన్ని బాగుగా అధ్యయనం చెయ్యండి. మీకు స్పష్టంగా ఏదయితే అర్థమయిందో దానినే ఇతరులకు చెప్పండి. ధర్మం గురించి చెప్పేటప్పుడు సౌమ్యంగా చెప్పండి. వినేవారికి అసౌకర్యాన్ని కలిగించవద్దు. మనందరి కంటే ఎంతో ఎక్కువ దైవ సహాయాన్ని, కరుణను అందుకున్న ముహమ్మద్(స) చాలా ఒదిగి ఉండేవారు. వినయంగా మాట్లాడేవారు. వారి అనుచరులైన మనమెంత ఒదిగి ఉండాలి. ముహమ్మద్(స) వారు ప్రవక్తగా వస్తారని తమ గ్రంథం ద్వారా తెలుసుకున్న యూదులు ఆయన రాక కోసం ఎన్నో వందల సంవత్సరాల పూర్వమే మదీనా చేరి ఎదురు చూశారు. అంతేకాకుండా, ఆయనకుండే ఉత్తమ లక్షణాలను ముందుగానే తెలుసుకోవడంతో ఆ లక్షణాలను అలవర్చుకోవడం మొదలుపెట్టారు. ముహమ్మద్(స) వారిని చూడకుండానే, ఆయన బోధనలు వినకుండానే అంత సౌమ్యంగా వినయ విధేయతలతో వారు జీవించారంటే, మరి ప్రవక్త(స) బోధనలను తెలుసుకున్న మనమెలా ప్రవర్తించాలి?

మత విద్వేషంతో కొన్ని వర్గాలు ఇస్లాం ధర్మంపై అపోహలు సృష్టిస్తున్నాయి. అపనిందలు వేశారు. తమ చేతుల్లో ఉన్న మీడియాతో 'ముస్లిము'ల గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మనమెంత అరచి గీపెట్టినా మనమాట ఎవరూ వినకపోవచ్చు. ఎందుకంటే, సగటు మనిషి సైకాలజీ ఎలా ఉంటుందంటే ఓ అబద్ధాన్ని 10మంది లేదా 10 సార్లు నిజమని చెబితే, దానిని నిజంగానే భావిస్తాడు. ప్రస్తుతం ముహమ్మద్(స)ని చెడుగా చిత్రీకరించడానికి ప్రింట్ మీడియానేకాక, ఇంటర్నెట్‌ను కూడా వాడు కుంటున్నారు. ముస్లిముల పేర్లతో వాటిని నడుపుతూ, ఇస్లాం గురించి తప్పుడు సమాచారాన్నిస్తారు. వెబ్‌సైట్ పేరులో ఇస్లాం అనే పదం ఉంది కదా అని మీరు ఆ వెబ్‌సైట్‌ని ఓపెన్ చేస్తారు. కాని అది మరో మతధర్మానికి సంబంధించిన వారిది. ప్రపంచంలో ఇంతవరకూ ఏ ప్రముఖ విమర్శకుడు గాని, చరిత్రకారుడుగాని ముహమ్మద్(స) గురించి తక్కువగా మాట్లాడలేదు సరికదా, ఆయనను మానవులలో అత్యుత్తమ వ్యక్తిగా ప్రశంసించారు.

ఈ మధ్య తూర్పుగోదావరి జిల్లాలో ఓ వ్యక్తి తను పూర్వం ఇస్లాం మతస్థుడనని, ఇప్పుడు మరో మతధర్మాన్ని స్వీకరించానని, తనని నమ్మించగలిగితే మరలా ఇస్లాం ధర్మాన్ని స్వీకరిస్తాననడం గురించి విన్నాం. ఇతను మరలా ఇస్లాం స్వీకరించినా, స్వీకరించకపోయినా ఇస్లాం ధర్మానికిగాని, ముస్లిములకుగాని ఎటువంటి నష్టం లేదు. అతను పేరు మార్చుకోకుండా ముస్లిం పేరునే ఉంచుకున్నాడంటే, ఆ పేరంటే ఆయనకి ఎంతో అభిమానముండి ఉండవచ్చు. జీతం కోసమో లేక ధనార్జన కోసమో వేరే మత ప్రచారం చేస్తూ ఉండవచ్చు. 'దావూద్ ఇబ్రహీమ్' అనే మాఫియా నాయకుడి గురించి అందరికీ తెలుసు. అలాంటి మాఫియా నాయకుడికి ముస్లిం పేరు ఉన్నంత మాత్రాన మీరు చింతించవలసిన అవసరం లేదు. తల్లిదండ్రులు పిల్లలకు మంచిపేర్లే పెడతారు. ఇంకనూ 'దావూద్ ఇబ్రహీం' లాంటి వాళ్లు ముస్లిములుగా మారితే సమాజానికి చాలా ఉపయోగముంది. అతని దుర్మార్గం ఆగిపోతుంది. కొంతమంది పరమత ప్రచారకులు, ముహమ్మద్(స) గురించి నీచంగా మాట్లాడితే కోపంతో ఘర్షణకు దిగకండి. వారి గ్రంథంలో ప్రవక్త లందరికీ కూడా, వీరికుండే నీచపు అలవాట్లని అంటగట్టి, మానవోత్తములైన దైవ ప్రవక్తలను అవమానించారు. కాని దివ్య ఖుర్‌ఆన్‌లో ప్రవక్తలందరి గురించి ఉన్నతంగా చెప్పడం జరిగింది. అలాగే ప్రవక్తల మధ్య హెచ్చు తగ్గులు ఎంచవద్దని ముహమ్మద్(స) హెచ్చరించారు. ఏ ప్రవక్త పేరైనా వినగానే 'అలైహిస్సలామ్' అని గౌరవంగా అనమన్నారు. వారు దైవ ప్రవక్తల గురించి వారి అలవాటు ప్రకారంగా నీచంగా మాట్లాడినా, మీరు మాత్రం దివ్య ఖుర్‌ఆన్, ముహమ్మద్(స) బోధనలననుసరించి గౌరవంగా, వినయంగా మాట్లాడండి. ముహమ్మద్(స) సాంప్రదాయాల ముందు 'నీచం' ఎక్కువసేపు నిలబడలేదు. జీతగాళ్ళతో డిబేట్లు అనవసరం. అయినా మీ దగ్గర మాత్రమే కదా స్వచ్ఛమైన దైవ గ్రంథం ఉంది. అవతరించిన దగ్గరనుండి ఇప్పటి వరకూ ఏ విధంగానూ మారలేదు. ఈ పవిత్ర గ్రంథాన్ని మీరు ప్రపంచంలో ఏ మారు మూలకు తీసుకెళ్లినా, సున్నీ అయినా షియా అయినా, ఎవరైనా సరే ఇది మా గ్రంథం అంటూ అంగీకరిస్తారు. కాని మీతో అలా డిబేట్ చేయడానికి ఒకే ఒక ప్రామాణిక గ్రంథం ఎవరి దగ్గరుంది? మనుషులు వ్రాసిన పుస్తకాన్ని అనుసరించే వారితో, దివ్య గ్రంథాన్ని కలిగిన మీరు డిబేట్ చేయవలసిన అవసరం లేదు. ఒకవేళ నిజమైన ధర్మం గురించి వారు తెలుసుకోవాలనుకుంటే మాత్రం వారికి శాంతి సందేశాన్ని అందించండి.

*Edited, Printed & Published by Md. Athaharullah on behalf of Velugu Baata Educational Society, 2-8-31, Kota Bazar, Samalkot -533440, East Godavari Dist., A.P., Printed at Akash Industries, Samalkot. RNI Title Code APTEL11019, Phone : 9347046090, E-mail: velugubaata@gmail.com*

# మా పత్రిక ఆశయం

ఇస్లాం ధర్మంపై ఏర్పడిన అపోహలను తొలగించడం మా ప్రధాన ధ్యేయమైనప్పటికిని, ఇస్లాం యొక్క మరియు ఆ ధర్మాన్ని అనుసరించిన వారి యొక్క ఘనచరిత్రను ముస్లిములకే కాక అన్ని ధర్మాలవారికి తెలుగు భాషలో అందించాలనేది మా కోరిక.

ఎటువంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛమైన దైవధర్మం గురించి తెలియజేయడం, ప్రస్తుతం సమాజంలో నెలకొన్న సమస్త సమస్యల పరిష్కారానికి దైవం సూచించిన వాటిని అందజేయాలని తక్కువ కాపీలతో ఈ మాసపత్రికను మొదలుపెట్టాం.

ఇన్షా అల్లాహ్! అల్లాహ్ కరుణచే ఆర్థికంగా బలపడితే కాపీల సంఖ్య పెంచి, మాసపత్రిక రేటును తగ్గించాలని అనుకుంటున్నాం. పేపర్ సబ్సిడీపై తీసుకున్నది కాదు. నవ ముస్లిములకు మరియు దాయీలకు ఉపయోగకరంగా ఉండేలా డిజైన్ చేయడం జరిగింది.

ఇంట్లో బ్రహ్మాండమైన ఖజానా ఉంచుకుని, రోడ్లపై భిక్షమెత్తుతున్న విధంగా ఉంది చాలామంది 'ముస్లిములుగా పిలువబడే' వారి పరిస్థితి. "ఖుర్ఆన్ మరియు హదీసు" ఖజానా మనిషిని ఎంత అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లగలదో మా పత్రిక ద్వారా ఇన్షా అల్లాహ్ తెలియజేస్తాం. ఇతర ధర్మాలపై విద్వేషాన్ని కక్కే ఆలోచన మాకు ఎంతమాత్రం లేదు. కాని ఏ ధర్మం వారైనా బురద చల్లే సందర్భంలో తప్పనిసరిగా ఖండించి, అందుకు తగిన వివరణ ఇస్తాం.

ఎక్కువ సమాచారం ఇంటర్నెట్ నుండి సేకరించాం. ముస్లిం పరిశోధకులు చాలా మంది తమ వర్క్‌లకి కాపీరైటు నుంచకుండా అందరికీ ప్రచురించుకునే అనుమతి నిచ్చారు. కాపీరైట్ హక్కులున్న పబ్లికేషన్స్ వారితో ఈ తొలికాపీ ద్వారా ప్రత్యేకంగా వారి అనుమతిని కోరతాం. మా ఉద్దేశ్యం (i)స్వచ్ఛందంగా ధర్మ ప్రచారం చేయడం (ii) మత సామరస్యాన్ని నెలకొల్పడం మరియు (iii)ముస్లిం విద్యార్థులలో చదువు యొక్క ప్రాముఖ్యతను, ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా తెలియజేయడం.

సహాయకుడు, ఉపాధి కల్పించువాడు అల్లాహ్‌యే. ఈ పత్రికకు అల్లాహ్ సహాయాన్నే వేడుకున్నాం. అల్లాహ్ పేరుమీదుగా మాకు తోడ్పాటు నందించాలని అనుకునే వారికి మా హృదయపూర్వక ఆహ్వానం.

- శాంతిబాట టీమ్

SAANTHIBAATA MONTHLY AUGUST 2009
Samalkot-533440 (East Godavari Dist.)
RNI Title code APTEL11019, Dt. 31.03.09

# కాంతి కిరణాలు

ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖించారు: "తాను కడుపునిండా భుజించి, తన ప్రక్కన ఉండే పొరుగువాడు పస్తులుండటాన్ని సహించే వ్యక్తి విశ్వాసి కాజాలడు" అని మహాప్రవక్త(స) బోధించగా నేను విన్నాను. (బుఖారి -ముఫ్రతుల్ అదబ్, బైహఖి)

ఒకసారి మహాప్రవక్త(స) ఇలా సెలవిచ్చారు: "అతను విశ్వాసి కాడు, దైవసాక్షిగా అతను విశ్వాసి కాడు". "ఎవరు? దైవప్రవక్తా!" అని అడిగారు అక్కడున్నవారు. ఎవరి పొరుగువారికయితే వారు పెట్టే కష్టాల వల్ల అశాంతి కలుగుతుందో వారు" అని ప్రవచించారు ప్రవక్త మహనీయులు (బుఖారి, ముస్లిమ్)

తన చేతి సంపాదనతో చేసిన భోజనం కంటే మంచి భోజనం మనిషి ఎప్పుడూ చేయలేదు. దైవప్రవక్త దావూద్(అ) స్వహస్తాలతో పనిచేసి, సంపాదించి భుజించేవారు" అని బోధించారు మహనీయ ముహమ్మద్ (స) (బుఖారి)

"శ్రామికుని చెమటలు ఆరకమునుపే అతని కూలీ చెల్లించి వేయండి" అని దైవసందేశహరుడు(స) ఆదేశించారు. (ఇబ్నెమాజా)

రాఫె బిన్ ఖదీజ్ ఉల్లేఖించారు: దైవప్రవక్త(స)ను ఎవరో అడిగారు: "దైవప్రవక్తా! సంపాదనలలో ఉత్తమమయినది ఏది?" చేతి పనుల ద్వారా సంపాదించడం, అబద్ధం, వంచనల్లేకుండా చేసే వ్యాపారం" అని సమాధాన మిచ్చారాయన (అహ్మద్ బిన్ హంబల్)

అబ్దుల్లా బిన్ అమ్ర్(ర) ఉల్లేఖించారు: "లంచం ఇచ్చే వానిపైన లంచం పుచ్చుకునే వానిపైన అల్లాహ్ అభిశాపం గలుగుగాక!" అని దైవప్రవక్త శపించారు. (బుఖారి)

"ఒక మోమిన్(విశ్వాసి) మోమినా(విశ్వాసురాలు) అయిన తన భార్యను అసహ్యించు కోకూడదు. ఆమెలోని ఏదయినా ఒక గుణం తనకు నచ్చకపోయినా ఎన్నో ఇతర గుణాలు తనకు పసందు కావచ్చు" అని దైవ సందేశహరులు(స) ప్రబోధించారు. (ముస్లిం)

"ప్రజలు ఒక కాలాన్ని ఎదుర్కోబోతున్నారు. ఆ కాలంలో మనిషి తాను ఆర్జించే సంపద ధర్మసమ్మతమైనదా (హలాల్) లేక అధర్మమయినదా (హరామా)? అనే విషయాన్ని పట్టించుకోడు" అని దైవప్రవక్త(స) సెలవిచ్చారు. (బుఖారి)

మహాప్రవక్త(స) ఇలా ప్రవచించారు: "ధనికుణ్ణి ఆహ్వానించి నిరుపేదల్ని కాదన్న వలీమా విందు అతి హేయమైన విందు. అయితే ఎవరైతే వలీమా (వరుడు ఇచ్చే విందు) ఆహ్వానాన్ని తిరస్కరిస్తారో వారు అల్లాహ్‌ను ఆయన సందేశహరుణ్ణి ధిక్కరించినట్లు" (బుఖారి, ముస్లిం)